ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 39 పేజీలు: 12 వెల: 8.00

## లోక్‌సభ ఎన్నికలకు బిఎస్పీ ఒంటరి పోటీ

## హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

5లో

# అరుణాచల్ సరిహద్దులో భారీ టన్నెల్ ప్రారంభించిన మోడీ



**ఈటానగర్, మార్చి 9:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారీగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈశాన్య రాష్ట్రాల్లో మొత్తం రూ.55,600 వేల కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఇక అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్ నుంచి సేలా టన్నెల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని గత కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని, తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాల్లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. భారత్, చైనా సరిహద్దుల్లోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్‌ను శనివారం ప్రధాని మోడీ జాతికి అంకితం చేశారు. ఈటానగర్‌లో నిర్వహించిన వికసిత్ భారత్, వికసిత్ నార్త్ ఈస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని టన్నెల్‌ను ప్రారంభించారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఈ సేలా టన్నెల్ రికార్డుల్లో నిలిచింది. అంతేకాకుండా చైనా సరిహద్దుల్లోకి సైన్యాన్ని మెరుపు వేగంతో తరలించేందుకు ఈ సేలా టన్నెల్ ఉపయోగపడుతుంది. ఈ టన్నెల్ అందుబాటులోకి రావడంతో తవాంగ్ దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. టన్నెల్‌ను సముద్రమట్టానికి 13 వేల అడుగుల ఎత్తులో కొండల మధ్య నిర్మించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా, చారిదౌర్, తవాంగ్ రహదారిలో ప్రయాణం ఆగిపోకుండా ఉండేందుకు ఈ టన్నెల్ నిర్మించారు. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్ 1 సింగిల్ ట్యూబ్‌తో 1003 మీటర్ల పొడవు ఉంటుంది. ఇక టన్నెల్ 2 రెండు సొరంగమార్గాలతో 1595 మీటర్ల పొడవు ఉంది. పర్వతా మధ్య సేలా అండర్‌పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణాన్ని చేపట్టారు. టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు రాకపోకలకు అంతరాయం ఉండని అధికారులు వెల్లడించారు.

# టిడిపి-బిజెపి పొత్తుకు సై

## తెలుగుదేశం మాకు పాత మిత్రపక్షమే: బిజెపి

## రాష్ట్రాన్ని రక్షించాలనే బిజెపితో పొత్తు: టిడిపి

## ఢిల్లీనుంచి నేరుగా పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

## టిడిపి- జనసేన- బిజెపి మధ్య సీట్ల సర్దుబాటు ఖరారు!







**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు మరో సంచలన ఘట్టానికి తెరతీశాయి. ముఖ్యంగా జాతీయ పార్టీ బిజెపి, టిడిపి-జనసేన పొత్తుతో నూతన పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీ తెలుగుదేశంతో పొత్తుపై మూడు రోజుల సుదీర్ఘ భేటీల అనంతరం శనివారం సాయంత్రం బిజెపి కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా లేఖరూపంలో అధికారిక ప్రకటనచేశారు. ఎన్డీఎలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి అధిష్ఠానం తన అభిప్రాయాన్ని వెల్లడించింది.

ప్రధాని మోడీ నేతృత్వంలో ఇక ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి-టిడిపి-జనసేన పార్టీలు ఉమ్మడిగా దేశాభివృద్ధికి కట్టుబడి ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎపి అభివృద్ధికి ఎన్డీఎ తగిన విధంగా కృషిచేస్తుందని జాతీయ అధ్యక్షుడు నడ్డా విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మూడు రోజులుగా హస్తిన వేదికగా బిజెపి దిగ్గజ నేతలతో టిడిపి జాతీయ అధ్యక్షుడు >>2

## బిజెపి, జనసేనకు 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ!

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకుగానూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన బిజెపి-టిడిపి-జనసేన పొత్తుకు సంబంధించి అగ్రనేతల తాజా భేటీ తర్వాత టిడిపి అధినేత చంద్రబాబు శనివారం సాయంత్రంమాట్లాడారు. బిజెపి, టిడిపి, జనసేన కలిసిరావటం దేశానికి, రాష్ట్రానికి అభివృద్ధిపరంగా కలసివచ్చే తరుణమని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో అభివృద్ధి సాగుతుందన్నారు. శనివారం ఉదయం బిజెపి అగ్రనేత అమిత్‌షా నివాసంలో 50 నిముషాల పాటుసాగిన >>2

## ఉమ్మడి బహిరంగ సభకు రానున్న ప్రధాని మోడీ

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు సంబంధించిన ప్రచారంలో భాగంగా ఈనెల 17న పల్నాడుజిల్లా చిలకలూరిపేటలో నిర్వహించనున్న బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి కూటమి బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొంటారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం సాయంత్రం వెల్లడించారు. అయితే ప్రధాని షెడ్యూల్‌లో ఒకవేళ మార్పులు గనుక ఉంటే బహిరంగ సభను ఈనెల 18న నిర్వహించేందుకు అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేయాలని పార్టీశ్రేణులకు బాబు >>2

# పర్యాటకానికి రాష్ట్రం చిరునామా

## 12 నుంచి 14 ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళికతో చర్యలు

## విజయవాడ, విశాఖలో మరిన్ని ఏర్పాట్లు

## భవాని ద్వీపం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## టూరిజం కోసం ప్రత్యేక ప్యాకేజి: సిఎం జగన్



**విజయవాడ. మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక ప్యాకేజీని అమలు లోకి తీసుకుని వచ్చింది. నది, సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్య లంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది. టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ, అంతర్జాతీయ అతిథేయ సంస్థలను ఆహ్వానిస్తోంది. ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకుపైగా పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం. లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజ సిద్ధ ప్రకృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి >>2

# రాజంపేట ఎంపి సీటుకు కిరణ్?

## బిజెపి, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి



**కడప ప్రభాతవార్తబ్యూరో మార్చి 9:** ఎట్టకేలకు టిడిపి, జనసేన కూటమితో బిజెపి పొత్తు కుదరడంతో రాజంపేట పార్లమెంటు నుండి ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని బిజెపి బరిలో దింపనుంది. గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో సమైక్యాంధ్ర పేరుతో ఈయన పార్టీ స్థాపించి ఎన్నికలకు వెళ్లినప్పటికీ కిరణ్ మాత్రం పోటీ చేయలేదు. అనంతరం కొంతకాలం క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత యేడాది ఏప్రిల్ 7న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. తెలుగు రాష్ట్రాల్లో కిరణ్‌కుమార్‌రెడ్డి సేవలు ఉపయోగించు కోవాలని బిజెపి పెద్దలు గత కొద్దిరోజులుగా ప్రయత్నిస్తున్నారు. ఏ రకంగా ఆయన సేవలు ఉపయోగించు కోవాలని ఆలోచిస్తున్న తరుణంలో టిడిపి, జనసేన పొత్తుకుదరడంతో రాజంపేట పార్లమెంటు స్థానం నుంచి కిరణ్‌ను పోటీ చేయించేందుకు నిర్ణయించుకున్నారు. కిరణ్‌పై కమలనాథులు ఇక్కడ సర్వేకూడా చేయించుకున్నట్లు సమాచారం. ఈ పార్లమెంటు పరిధిలో ముస్లిం మైనార్టీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా రాయచోటి, మదనపల్లి, పీలేరు నియోజకర్గాల్లో ముస్లిం ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. అయినప్పటికీ ఈ పార్లమెంటు నుండి కిరణ్‌కుమార్‌రెడ్డిని పోటీ చేయించడం బిజెపి తీసుకున్న సాహసోపేత నిర్ణయం. కిరణ్‌కుమార్‌రెడ్డి 1989లో మొదటిసారి వాయల్పాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 1999, 2004, 2009 ఎన్నికల్లో విజయం సాధించారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో వాయల్పాడు అసెంబ్లీ రద్దు కావడంతో పీలేరు నుండి పోటీ చేసి విజయం సాధించారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కిరణ్ 2007లో చీఫ్‌విప్‌గా, 2009 నుండి 2010 వరకు శాసనసభ స్పీకర్‌గా పని చేశారు. 2010 నవంబరులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 2013 వరకు కొనసాగారు. అనంతరం కాంగ్రెస్‌ను వీడి బిజెపి గూటికి చేరారు. 2014లో టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ప్రస్తుత రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి రాజంపేట నుంచి పోటీ చేశారు. మళ్లీ ఇపుడు రాజంపేట పార్లమెంటు స్థానాన్ని బిజెపికి కేటాయించడంతో టిడిపి క్యాడర్ ఖంగుతిన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ తరఫున సుగవాసి బాలసుబ్రమణ్యం ఎంపీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో ఆయన ప్రచారంలో ఉన్నారు. పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని టిడిపి వదులుకోవాల్సి వచ్చింది. ఇదే పార్లమెంటు పరిధిలోని పీలేరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా కిరణ్‌కుమార్‌రెడ్డి సోదరుడు కిశోర్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఈ క్రమంలో అన్నదమ్ములిద్దరూ వేర్వేరు పార్టీల తరఫున పోటీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.



# కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా

## సిఇసిలో ఇక రాజీవ్ కుమార్ ఒక్కరే

**న్యూఢిల్లీ, మార్చి 9:** కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ శనివారం తన పదవికి రాజీనామా చేసారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. మరో మూడేళ్ల పదవీ కాలం ఉండగానే ఆయన రాజీనామాచేసారు. ఆయన రాజీనామాకు గల కారణాలు తెలియరాలేదు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన అరుణ్ గోయల 2022 నవంబరులో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా నియమితులయ్యారు. 1985 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి. ఆయన పదవీ కాలం 2027వరకూ ఉన్నప్పటికీ ఆయన రాజీనామాచేసారు. అయితే ఆయన్ను కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా నియమించడంపై విమర్శలు వచ్చాయి.



శనివారం అసోంలోని కజిరంగ పార్కులో ఏనుగుపై సవారీ చేస్తున్న ప్రధాని మోడీ

# కజిరంగా పార్కులో అంబారీపై మోడీ

**దిస్పూర్, మార్చి 9:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇవాళ అసోంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత కజిరంగా జాతీయ పార్కును సందర్శించారు. అక్కడ ఏనుగులతో కలిసి కాసేపు గడిపారు. అనంతరం ఏనుగుపై సఫారీ కూడా చేశారు. మావటివాడు, పార్క్ డైరెక్టర్‌తో కలిసి ఏనుగుపై ఎక్కి కాసేపు పార్కులో కలియతిరిగారు. ఆ తర్వాత ఏనుగులకు చెరుకు గడలు తినిపించారు. అక్కడే ఉన్న వనదుర్గ గార్డులతో ముచ్చటించారు. పార్కులో పరిస్థితుల్ని తెలుసుకున్నారు. అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్‌ను ప్రధాని నరేంద్రమోడీ ఇవాళ తొలిసారి సందర్శించారు. పార్క్‌లో ఆయన ఏనుగు, జీప్ సఫారీలో ప్రయాణించారు. అస్సాం ముఖ్యమంత్రి కార్యాలయం అందించిన వివరాల ప్రకారం 1957 తర్వాత యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌ను సందర్శించిన మొదటి ప్రధాని ఆయనే. మోడీ మొదట ఏనుగు సఫారీ చేశారు. ఆ తర్వాత నేషనల్ పార్క్ సెంట్రల్ కోహోరా పరిధిలో ఉన్న మిహిముఖ ప్రాంతంలో జీప్ సఫారీ చేశారు. కజిరంగా నేషనల్ పార్క్‌ను సందర్శించి, దాని ప్రకృతి దృశ్యాల అసమానమైన అందాలను, అస్సాం ప్రజల వెచ్చదనాన్ని అనుభవించాలని నేను మీ అందరినీ కోరుతున్నాను అని ప్రధానమంత్రి మోడీ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇది ప్రతి సందర్శన ఆత్మను సుసంపన్నం చేసే ప్రదేశం. అస్సాం హృదయంతో మిమ్మల్ని లోతుగా కలుపుతుంది అని తెలిపారు.

# అరకు లోయలో ఘోర ప్రమాదం

## మూడు ద్విచక్రవాహనాలు ఢీకొన్న దుర్ఘటనలో

## ఐదుగురు మృతి, జాతరకు వెళ్లివస్తుండగా ఘటన

**అరకులోయ, మార్చి 9, ప్రభాతవార్త:** అరకులోయ మండలంలో శుక్రవారంరాత్రి ఘెర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మహాశివరాత్రి సందర్భంగా జాతరకు వెళ్లి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఢీకొన్నాయి. ఈ ప్రమాద సంఘటనలో ఐదుగురు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. అరకులోయ మండలంలోని మాదల పంచాయతీ నందివలస గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జాతర జరిగింది. ఈ జాతరకు వెళ్లి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు మాదల పంచాయతీ పరిదిలోని దుమ్మగు డ్రివద్ద అదుపుతప్పి ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో చినలబుడు గ్రామానికి చెందిన బురిడి హరి (17), గొల్లోరి అమలా కాంత్ (13), లోతేరు గ్రామానికి చెందిన త్రినాథ్ (32), భార్గవ్ (6) మృతి చెందారు. అలాగే ఈ ఘెర సంఘటనలో తీవ్రంగా గాయపడిన జి సింహాద్రి (35) విశాఖ కెజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందినవారి కుటుంబాలను, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను శనివారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, టిడిపి అరకు అసెంబ్లీ అభ్యర్థి సివేరి దొన్నుదొర, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, టిడిపి అరకు అసెంబ్లీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తదితరులు పరామర్శించారు.



## 15న విశాఖకు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

### ఉక్కు పరిరక్షణ బహిరంగ సభకు హాజరు

**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశాఖ పర్యటన ఈనెల 15వ తేదీకి మారిందని కాంగ్రెస్ వార్‌రూమ్ సభ్యులు వేగి వెంకట్ తెలిపారు. ఆరోజు ఎపిసిసి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాజరిగే బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొం >>2

# భావి తరాలకు తెలుగు సంపద

## కాకినాడలో జరిగిన అఖిలభారత తెలుగు సాహితీ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




శనివారం కాకినాడలో జరిగిన తెలుగు సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఒంగూరి చిట్టెంరాజు, యార్లగడ్డ తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 9, ప్రభాతవార్త :** తెలుగు భాష సాహిత్య సంపదను భావితరాలకు అందించాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వార్షికోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో శనివారం దంటు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన అఖిల భారత తెలుగు సాహితి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి ఎర్రన, శ్రీనాథుడు, పోతన, అన్నమయ్య వంటి మహానుభావులు, మహాకవులు తమ కావ్యాలలో తెలుగు సాహిత్యాన్ని, గొప్పతనాన్ని నిక్షిప్తం చేశారని తెలిపారు. అనంతరం వంగూరి ఫౌండేషన్ వారు ప్రచురించిన ప్రచురణలను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భావ వ్యక్తీకరణకు భాష దోహదం చేస్తుందని, ప్రస్తుత ప్రభుత్వాలు భాషను ప్రోత్సహించకపోవడం విచార కరమన్నారు. భాష వ్యాప్తికి దినపత్రికలు సినిమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, వంగూరి చిట్టెన్ రాజు, రాధిక ముంగిపూడి, ప్రముఖ సినిగేయ రచయిత భువనచంద్ర, చిరంజీవిని కుమారి, ఎర్రాప్రగడ రామకృష్ణ, కాకినాడ జిల్లా బిజెపి మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



శనివారం అసోంలోని కాఫీ తోటలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# కాకినాడ ఎంపి స్థానంపై పవన్ ఫోకస్

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేగా పోటీచేస్తారని అందరూ భావించిన సంగతి తెలిసిందే. టిడిపి-జనసేన కూటమి అభ్యర్థుల తొలి జాబితాలో పవన్ పేరు లేకపోవటంతో రెండో జాబితాలో పక్కాగా ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి అయితే.. తాజాగా చంద్రబాబు, పవన్ ఢిల్లీ పర్యటన శనివారం సాయంత్రం ముగిసింది. అయితే ఈ ఢిల్లీ పర్యటన పవన్‌కు ఒకింత ఊహించని షాక్ ఇచ్చిందని అంటున్నారు. ఢిల్లీ లోని బిజెపి పెద్దల సూచన ప్రకారం రానున్న ఎన్నికల్లో పవన్ ఎమ్మెల్యే అభ్యర్థిగానే కాకుండా ఎంపి అభ్యర్థిగా పోటీచేయనున్నారని తెలిసింది.. కాకినాడ ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తామని ఆపార్టీ పెద్దలు అంటున్నారు. ఒకవేళ పవన్ ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వరకు ప్రభావితం ఉంటుందని తెలిసింది. కాకినాడ కీలకనియోజకవర్గం కావటంతో ఈ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో అధికశాతం కాపు సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో కాకినాడ నుంచే పోటీచేయాని నిర్ణయించినట్లు తెలిసింది.. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 7అసెంబ్లీ స్థానాలు తుని, పిఠాపురం, పత్తిపాడు, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, జగ్గంపేట, పెద్దాపురం ఉన్నాయి. ఇదిలా ఉండగా, పవన్ ఎంపీగా పోటీచేసి గెలుపొందితే ఎన్డీయే భాగస్వామిగా కేంద్రమంత్రి అయ్యే అవకాశాలు కూడ ఉన్నాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

# ఎన్డీయేలో తిరిగి చేరుతున్నందుకు సంతోషిస్తున్నా..

## అభివృద్ధిలో నూతన శకానికి నాంది పలుకుతాం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, తెలుగు ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని టిడిపి అధ్యక్షుడుచంద్రబాబు ట్వీట్‌చేశారు.. ఎపికి మంచి చేసేందుకే టిడిపి, జనసేన, బిజెపి మధ్య పొత్తు అనిపేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు తమకు సేవ చేసేందుకు కలిసిన మూడుపార్టీల పొత్తును ఆశీర్వదిస్తారని, రాష్ట్ర బంగారు భవిష్యత్‌కు మేం కలిసి బాటలువేస్తామని తెలిపారు. ఎన్డీఎలో తిరిగి చేరుతున్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, జెపి నడ్డాలతో నేను, పవన్‌కళ్యాణ్ కలిసి పనిచేసి అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలుతుతామని తెలిపారు.

# రాష్ట్రం చిరునామా

>> ఇంగా అక్కడ రిసార్టులు,ఇతర ఆకర్షణీయక అంశాలను ఏర్పాటు చేస్తోంది. ఓబరాయ్ వంటి హోటల్, రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించింది.

ఇటీవల విశాఖలో జరిగిన జిఐసిలో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఎంవోయిలను చేసుకున్నాయి.తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.1700కోట్లుపైగా పెట్టుబడులను కేటాయించింది.ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.ఈ విషయంలో అధికారులు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కలి ్పంచాలన్నారు.రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటక రంగానికి ఏపీ చిరునామాగా మారాలని సిఎం జగన్ అధికారులకు సూచించారు. ఆతిథ్యరంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపంచస్థాయిమలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి అతిథ్యం,అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియ చేయాల్సి న అవసరం ఉందన్నారు. ఇందుకు హాస్పిటాలిటీలో శిక్షణ అవసరం ఉందన్నారు.ఆయా దేశాలు, రాష్ట్రాలనుంచి వచ్చిన వారి అభిరుచులను, మానసిక ఆసక్తిని గమనించి తదనుగుణంగా వారిని ఆహ్వానించాల్సి వుంటుందన్నారు. ఇందుకోసం హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్థులకు ఉండాలన్నారు. కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాల కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.

మన పుణ్యక్షేత్రాలు తిరుపతి, శ్రీశైలం, విజయవాడలకు సంబంధించిన అవగాహన కల్పించాల్సి వుందన్నారు. విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని,ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుంచి ప్రత్యేక టూరిజం సర్వీ సులను ఏర్పాటు చేయడం కీలకంశంగా తీసుకోవా లని సిఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం. విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహంఏర్పాటు,దానితోపాటు స్మృతివనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. మనం పరా ్యటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. విజయవాడ,విశాఖనగరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దాల్సి వుందన్నారు.విజయవాడ భవాని ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపాయాలు, అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు.

మనం అనుకున్నట్లుగా రాజస్తాన్‌కు పోటీనిచ్చేరీతిలో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షణీయంగా తీర్చిదిద్దా లన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకితీసుకుని రావాలన్నారు. బోటింగ్ సదుపాయాలున్న ప్రాంతాల్లో ఇప్పటికే మనం అనేక కట్టుదిట్టమైన ఏర్పాటు చేపట్టామన్నారు. విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరించాల్సి వుందన్నారు. మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను అభివృద్ధి చేస్తునే ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు సంబం ధించి మనం ఇంకామెరుగైన రీతిలో వ్యవహరించాలంటూ సిఎం అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# 11న సిఎం జగన్ కడప జిల్లా పర్యటన

**కడప ప్రభాతవార్తబ్యూరో మార్చి 9:** ఈనెల 11వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కడప జిల్లా పర్యటనకు రానున్నారు. సోమవారం ఉదయం 9గంటలకు తాడేపల్లి నివాసంనుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. ముందుగా డాక్టర్ వైఎస్ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రారంభించారు. తర్వాత బనాన ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ ప్రారంభించారు. అక్కడి నుంచి బయలుదేరి డాక్టర్ వైఎస్ఆర్ మినీ సెక్రటేరియేట్ కాంప్లెక్స్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అక్కడే సెంట్రల్ బౌల్‌వార్డు ప్రారంభించిన తర్వాత వైయస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌ను చేరుకుని ప్రారంభిస్తారు. అక్కడి నుంచి గాంధీ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభించిన అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌వద్దకు చేరుకుని ప్రారంభిస్తారు. తర్వాత ఆదిత్యా బిర్లా యూనిట్‌కు చేరుకుని ఫేజ్-1 ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అక్కడి నుంచి బయలుదేరి నంయూ గ్లాస్ వద్దకు చేరుకుని, అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఇడుపులపాయ చేరుకుంటారు. వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం వైయస్ఆర్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.



అరుణాచల్ ప్రదేశ్‌లోని తేజ్‌పూర్ నుండి తవాంగ్ వరకు నిర్మించిన 'సాలా టన్నెల్'ను శనివారం ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన చిత్రం

# 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ!

>> ఈ సమావేశంలో సీట్ల సర్దుబాటుపైస్పష్టత వచ్చింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అయితే లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా బిజెపి ఎక్కువ సీట్లు అడగటంతో చర్చలు ఒకింత సుదీర్ఘంగా సాగాయి. తుదకు బిజెపి, జనసేన కలిసి 8 లోక్‌సభ, 30 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. మిగిలిన 17లోక్‌సభ, 145 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి పోటీచేస్తుందని అధికారికంగా ప్రకటిస్తామన్నారు. అయితే బిజెపి స్వయంగా 6 లోక్‌సభ, 6 అసెంబ్లీస్థానాల్లో పోటీచేసే అవకాశం ఉందని తెలిపారు.

**బిజెపి, జనసేన పోటీచేసే లోక్‌సభ స్థానాలు:**

అరకు, రాజమండ్రి, నర్సాపురం, తిరుపతి, హిందూపూర్, రాజంపేట లోక్‌సభస్థానాలకు బిజెపి; అనకాపల్లి, కాకినాడ, మచిలీపట్నం మూడింటిలో రెండుచోట్ల జనసేన.

# రేవంత్ రెడ్డి

>> టారు. తెలంగాణా అధికారం చేపట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి విశాఖపట్నంకు రావడం ఇదే తొలిసారి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విశాఖ ఉక్కు పరిరక్షణకోసం కార్మిక సంఘాలు దాదాపు రెండేళ్ల నుంచి చేస్తున్న ఉద్యమం పలచబడిపోతున్న సమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని విశాఖ ప్రజలు, ఉక్కు కార్మికులు హర్షిస్తున్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాకండా కాపాడే విషయంలో వైఎస్సార్సీ, టిడిపి, జనసేనపార్టీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయలేక పోయాయి. ఈ మూడు పార్టీలు బిజెపితో సఖ్యతగా ఉండడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ కష్టసమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని కొండంత అండగా ఉత్తరాంధ్ర ప్రజలు, ఉక్కు కార్మికులు,కార్మిక సంఘాల నాయకులు భావిస్తున్నారు.

# ప్రధాని మోడీ

>> సూచించారు..

**పొత్తుపై ఎలాంటి గందరగోళం లేదు:**

భాజపా,జనసేన పార్టీలతోకలిసి పొత్తుతో ఎన్నికలకు వెళ్తున్నామని టిడిపి అధినేత చంద్రబాబు మరోసారి పార్టీశ్రేణులకు స్పష్టం చేశారు. శనివారం ఆయన నేరుగా ఢిల్లీ నుంచి పార్టీశ్రేణులతో టెలికాన్ఫరెన్స్ లోపలు విషయాలను ప్రస్తావించారు. సీట్ల సర్దుబాటుపై చర్చలు సఫలం అయ్యాయని, ఈవిషయంపై స్పష్టత వచ్చిదని అన్నారు. అయితే పోటీ చేసే స్థానాలపై మరోసారి సమావేశం తర్వాత నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. అయితే మా మధ్యఎలాంటి గందరగోళం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రజల ఆకాంక్షలు రూపుదాల్చేలా ఎన్డీఎ కూటమి: పవన్

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు జనసేన, ఎన్డీఏ కూటమి భాగస్వామ్యం అయ్యాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపితో కలిసిముందడుగు వేయనున్నామని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మనదేశం పురోగమనంలోఉందని, గత దశాబ్దా కాలంగా మోడీ అవిశ్రాంతంగా చేస్తున్న అవిరళ కృషి ఇందుకు మూల కారమణమన్నారు. భారతీయ జనతా పార్టీతో కలిసి పనిచేయటం ద్వారా ఎపి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, శాసనసబ, లోక్‌సభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ముందుకు బిజెపి, టిడిపి,జనసేన కూమి వస్తుందన్నారు. ఈకూటమి రాష్ట్ర ప్రజల ఆశలను నెరవేరుస్తుందని అన్నారు.

# టిడిపి-బిజెపి పొత్తుకు సై

>>చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వరుస భేటీలతో చర్చలు సాగించిన విషయం విదితమే.. కాగా ఈ సుదీర్ఘ చర్చల అనంతరం బిజెపి 'ఉమ్మడి' పొత్తుకు శనివారం సాయంత్రం గ్రీన్ సిగ్నల్ రావటంతో త్వరలో జరగనున్న ఎపి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి-టిడిపి-జనసేన కూటమి కలిసికట్టుగా ప్రజల్లోకి వెళ్లనుంది.

**బిజెపి చేసిన ప్రకటన సారాంశమిది:**

1996లో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏతో కలిసి పనిచేసిందని, సుదీర్ఘకాలం ఆ పార్టీతో కలిసి ముందుకెళ్లామని, అయితే 2014లోటిడిపి-బిజెపి కలిసి అప్పటి ఎన్నికల్లో పోటీచేయటం జరిగిందని, టిడిపి పాతమిత్రపక్షమే అనిపేర్కొంటూ ఒకటి రెండు రోజుల్లో సీట్ల కేటాయింపు, పంపకంపై క్లారిటీ ఇస్తాం. అంటూ రాష్ట్రంలో తాజా పొత్తుల సమావేశాల అనంతరం శనివారం రాత్రి బిజెపి విడుదల చేసిన అధికార ప్రకటనలో పేర్కొంది.. అంతేకాకుండా చంద్రబాబు, పవన్‌ల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామంటూ జెపి నడ్డా ట్విట్టర్ వేదికగా పోస్ట్‌చేశారు. డైనమిక్, దూరదృష్టి కలిగిన ప్రధాని మోడీ నేతృత్వంలో దేశప్రగతికి, ఎపి తెలుగు ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం టిడిపి-జనసేన- బిజెపి కలిసి పనిచేస్తామని నడ్డా పేర్కొన్నారు.కాగా శనివారం సాయత్రం బిజెపి అధిష్ఠానం నుంచి పొత్తుపై అనుకూలంగా స్పందిస్తూ ప్రకటన జారీ చేయటం పట్ల రాష్ట్రంలోని టిడిపి-జనసేన పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. మళ్లీ 2014 నాటి సీన్ రిపీట్ అవుతూ తమ ఉమ్మడి కూటమి విజయం ఖాయమంటూ ధీమా వ్యక్తంచేస్తున్నారు.

**ఇక రాష్ట్రంలో 'త్రిముఖ' సుహృద్భావ స్నేహం:**

సుదీర్ఘంగా మూడు రోజులపాటు జరిగిన భేటీల పరంపర అటు బిజెపి, ఇటు టిడిపి-జనసేన కూటమి పార్టీల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత పెంచాయనే వ్యాఖ్యలు వినవస్తున్నాయి. దేశ రాజధానిలో బిజెపి అగ్రనేతలు అమిత్‌షా, జెపి నడ్డాలతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సంయుక్త కీలక చర్చలు పూర్తిగా సఫలీకృతమయ్యాయనిచెప్పవచ్చు.

ఇదిలా ఉంటే తాజాగా ఢిల్లీ పర్యటన చర్చలు ముగిసిన అనంతరం శనివారం సాయంత్రం టిడిపి అధినేత చంద్రబాబు కీలక ప్రకటన చేయటం పార్టీ శ్రేణుల్లో కొత్తఉత్సాహం నెలకొల్పింది.. భేటీల అనంతరం చంద్రబాబు ఢిల్లీ నుంచి నేరుగా రాష్ట్రంలో టిడిపి ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఢిల్లీలోమూడు రోజుల పర్యటనలు, కేంద్ర పెద్దలతో సాగిన భేటీల్లో ఏంజరిగింది? బిపికి ఎన్ని సీట్లు కేటా యిస్తున్నామనే విషయాలపై అధినేత తమ పార్టీ ముఖ్యనేతలతో సుదీర్ఘంగా చర్చించారు. అందులో ముఖ్యాంశాలను పరిశీలిస్తే 'మనం ఎన్డీఎలోకి చేరబోతున్నాం.. సీట్ల సర్దు బాటుకూడా కుదిరిందంటూ చంద్రబాబు తమపార్టీనేతలతోపేర్కొన్నారు. పొత్తులపై కూడఅతి త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని తెలిపారు. తాజా సమీకరణల దృష్ట్యా రాష్ట్రంలో బిజపికి 6 అసెంబ్లీ సీట్లు, 5 లోక్‌సభ సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చంద్రబాబు ఆయన పార్టీ నేతలతో చెప్పారు. అంతేకాకుండా భాజపా,జనసేనతోకలిసి రానున్న ఎన్నికలకు వెళ్లబోతున్నామని పేర్కొన్నారు.

**రాష్ట్రాన్ని ఐదేళ్లలో దివాళా తీసిన జగన్:**

గడచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ దివాళా తీయించారని, ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్రం నుంచి సహాయ సహకారాలు ఎంతో అవసరమని పార్టీశ్రేణులకు వివరించారు..అసమర్థ వైఎస్సార్సీ పాలనతో రాష్ట్రం ఆర్థిక విధ్వంసంలో చిక్కుకుందని దీన్ని నుంచి రాష్ట్రం బయటపడాలంటే కేంద్రంతో కలిసి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్.. భావితరాల ప్రజల కోసం, అదేవిధంగా విభజన హామీలు నెరవేరటం, అరాచక పాలనను అంతమొందించటం కోసమే బిజెపితో పొత్తు పెట్టుకుంటున్నామనిచంద్రబాబు పార్టీ శ్రేణులకు వివరించారు. శనివారం సాయంత్రానికే ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నానని, సోమవారం నాడు మిగిలిన అభ్యర్థుల రెండో జాబితా ప్రకటన ఉండొచ్చు..అని చంద్రబాబు టెలిక్ఫారెన్స్‌లో వెల్లడించారు. అయితే 'పొత్తులు, సీట్ల సర్దుబాటు, ఆయా కారణాలతో పార్టీలో టిక్కెట్లురానివారు,. అసంతృప్తితో ఉన్నవారిని వెంటనే పార్టీ సీనియర్లు పిలిపించుకుని వారితో మాట్లాడండి అంటూ పార్టీ సీనియర్ నేతలకు చంద్రబాబు కీలకమైన సూచనలు చేశారు. అయితే ఇప్పటికే ఒక అడుగు ముందుగా శనివారం ఉదయం నుంచే చంద్రబాబు నేరుగా ఢిల్లీ నుంచి పలువురు నేతలతో ఫోన్‌లో మాట్లాడి వారిని బుజ్జగించిన విషయం విదితమే.

**చర్చలు ఫలప్రదం: టిడిపి, జనసేన అగ్రనేతల తిరుగు ప్రయాణం**

ఢిల్లీలో మూడు రోజులపాటు బిజెపి కీలక నేతలతో 'పొత్తుల' భేటీని సఫలీకృతం చేసుకున్న టిడిపి, జనసేన అధ్యక్షులు చంద్రబాబు, పవన్ కల్యాణ్ శనివారం సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఇక్కడకు చేరుకున్న తర్వాతి రోజున ఈ ఇరువురునేతలు రాష్ట్ర అభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్‌కు, వైఎస్సార్సీని గద్దెదించేందుకు.. తమ కూటమికి ఎందుకు ఓటు వేయాలో రాష్ట్ర ప్రజానీకానికి వివరించనున్నారు. ఈమేరకు మూడుపార్టీల ముఖ్యనేతలు ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

## వారం - వర్జ్యం

తేది: 10-03-2024,ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
అమావాస్య మ 2:30 ,
పూర్వాభాద్ర రా 1:54
వ,ఉ 10:31 -11:55,
దు:సా 04:45 - 05:33,
శుభసమయం- లేదు,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**వృషభ:**ప్రయాణాలు లాభిస్తాయి.ఆరోగ్య సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. శుభవార్త వింటారు.

**కర్కాటకం:** బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**సింహం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. నూతన బాధ్యతలు పెరుగుతాయి.

**కన్య:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయం కలుగును.శిరో వేదన కలుగుతుంది.

**తుల :** నూతన వ్యాపారం ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తారు.

**వృశ్చికం:**బంధువులను కలిసి కష్టసుఖాలనుపంచుకుంటారు.నేత్ర వ్యాధులు బాధిస్తాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. పనులలో ప్రయత్న లోపం ఏర్పడుతుంది.

**మకరం :**పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.కార్యజయం కలుగుతుంది.

**కుంభం:**సోదరుల నుంచి ధనలాభం పొందుతారు.పొగడ్తలకు పొంగిపోవద్దు.

**మీనం :**బంధువులతో ఏర్పడిన వివాదాలుపరిష్కరించుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:09/03/24

| DAY - SINGAM SERIES Dr No:229 | DAY - KUIL SERIES Dr No:229 |
|---|---|
| 1st Prize Rs.100000/- 718927 | 1st Prize Rs.100000/- 643452 |
| 2nd Prize Rs.7000/- 68971 | 2nd Prize Rs.7000/- 71896 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22089 22945 32383 40842 60773 | 10018 11066 13229 20241 42581 |
| 70942 75263 76758 85221 87834 | 53640 73588 87832 90981 92034 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0153 1526 1892 3513 3674 4346 6483 | 0622 1171 1288 1361 2079 3137 4052 |
| 7478 8792 9577 | 4603 6573 6602 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2587 4259 4296 4748 4992 5885 6343 | 0662 1584 3072 3291 3598 4246 5789 |
| 6560 8845 9353 | 7419 9650 9785 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0167 1692 2892 4689 5799 7571 9081 | 0020 1538 3618 5398 6714 8033 9075 |
| 0237 1757 2918 4810 5978 7672 9148 | 0145 1551 3633 5624 7057 8069 9114 |
| 0291 1807 2940 4904 6210 7810 9202 | 0267 1578 3725 5710 7140 8090 9566 |
| 0294 1902 2942 4917 6262 8180 9387 | 0297 1585 3797 5809 7196 8134 9676 |
| 0417 1962 3100 4919 6424 8183 9422 | 0338 1652 3915 6101 7219 8144 9687 |
| 0513 2102 3144 4935 6463 8383 9512 | 0484 1708 4028 6160 7301 8199 9769 |
| 0564 2196 3236 5006 6725 8446 9624 | 0614 2164 4109 6193 7350 8217 9866 |
| 0595 2214 3675 5019 6907 8454 9642 | 0630 2471 4339 6198 7421 8415 9906 |
| 0682 2419 3745 5048 6929 8583 9783 | 0850 2548 4422 6228 7478 8491 9915 |
| 0999 2455 3862 5064 7118 8780 9896 | 0907 2914 4646 6323 7518 8562 9985 |
| 1057 2470 3964 5118 7162 8831 | 1020 2977 4654 6398 7522 8603 |
| 1256 2487 4113 5220 7231 8833 | 1093 3003 4754 6420 7530 8783 |
| 1264 2538 4560 5320 7366 8877 | 1369 3358 4814 6494 7536 8854 |
| 1472 2664 4574 5439 7429 8885 | 1416 3474 5022 6645 7742 8877 |
| 1480 2791 4600 5793 7448 9066 | 1419 3487 5036 6695 7872 9062 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:09/03/24

| DAY - ROSA SERIES Dr No:229 | DAY - DEAR SERIES Dr No:229 |
|---|---|
| 1st Prize Rs.100000/- 973310 | 1st Prize Rs.100000/- 334864 |
| 2nd Prize Rs.7000/- 79289 | 2nd Prize Rs.7000/- 87282 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21922 34175 37646 41663 43855 | 15366 25998 28084 32467 41715 |
| 75349 81316 82840 87830 93451 | 48126 49227 54193 57698 75654 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1454 2203 2676 3022 3693 4127 4496 | 1322 1651 2428 2725 2852 4589 4871 |
| 5057 5844 7580 | 6687 8693 9603 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2543 3417 3865 4582 4936 5027 6348 | 1055 1317 2904 4657 5163 5985 6507 |
| 7172 8795 8905 | 7462 8850 9939 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 0948 2451 3694 5842 7449 9207 | 0075 1222 2603 4377 6603 8130 9261 |
| 0019 1158 2481 3964 5857 7466 9336 | 0128 1268 2647 4418 6640 8138 9274 |
| 0060 1165 2487 4149 5992 7477 9373 | 0248 1341 2687 4463 6745 8182 9303 |
| 0291 1209 2501 4400 6134 7512 9384 | 0485 1575 2746 4539 6766 8325 9369 |
| 0325 1215 2616 4659 6137 7549 9506 | 0487 1617 2781 4711 6793 8385 9397 |
| 0380 1387 3131 4690 6509 7885 9551 | 0508 1657 2812 4742 7113 8414 9482 |
| 0382 1418 3175 4842 6587 8020 9594 | 0642 1691 3005 4744 7616 8518 9745 |
| 0483 1532 3239 4941 6807 8050 9638 | 0661 1786 3290 4812 7722 8623 9924 |
| 0509 1683 3348 5000 7077 8063 9653 | 0699 1864 3479 4851 7727 8703 9926 |
| 0554 1837 3395 5185 7094 8327 9715 | 0737 1917 3492 5206 7905 8816 9960 |
| 0586 1870 3444 5270 7117 8756 | 0825 1949 3585 5253 7927 8845 |
| 0637 1921 3446 5295 7214 8915 | 0856 2239 3843 5296 7929 9179 |
| 0652 2032 3628 5595 7234 8962 | 1027 2333 3910 5578 7954 9183 |
| 0818 2181 3646 5660 7238 8981 | 1079 2493 3939 5780 7957 9186 |
| 0835 2295 3656 5739 7370 9052 | 1092 2502 4344 6506 8030 9201 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:09/03/24

| DAY - THANGAM SERIES Dr No:229 | DAY - VAIRAM SERIES Dr No:88 |
|---|---|
| 1st Prize Rs.100000/- 362367 | 1st Prize Rs.50000/- 527200 |
| 2nd Prize Rs.7000/- 39387 | 2nd Prize Rs.7000/- 43760 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14085 19950 23644 28203 32984 | 11540 21813 42310 43430 64101 |
| 41357 42526 81209 98646 99577 | 75947 87299 89095 93716 95505 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1788 1977 2146 3052 4054 4210 5440 | 1397 2026 4029 4061 4966 6126 6787 |
| 5817 5957 6828 | 6843 7821 7840 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0054 0331 5438 6978 7310 7805 7914 | 1243 1814 2059 2586 2698 2914 3224 |
| 8527 9375 9584 | 4782 6090 7377 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0135 2051 3879 5016 6081 7562 9057 | 0255 1664 3723 5293 6659 7943 9183 |
| 0390 2081 4065 5142 6198 7688 9213 | 0292 1745 4016 5425 6873 7962 9274 |
| 0884 2170 4110 5265 6205 7892 9295 | 0357 1924 4077 5467 6983 8115 9416 |
| 1007 2190 4241 5376 6285 7910 9306 | 0552 2025 4168 5471 7177 8550 9509 |
| 1066 2196 4270 5417 6316 7935 9364 | 0565 2085 4228 5616 7252 8574 9528 |
| 1139 2425 4364 5429 6506 8163 9488 | 0698 2091 4310 5806 7297 8608 9620 |
| 1165 2765 4403 5549 6827 8192 9537 | 0976 2118 4705 5834 7411 8634 9651 |
| 1212 2846 4464 5615 6884 8194 9549 | 1101 2127 4719 5861 7455 8638 9660 |
| 1278 3020 4474 5635 7004 8197 9687 | 1102 2174 4759 6018 7459 8673 9745 |
| 1354 3110 4610 5649 7049 8251 9711 | 1306 2202 4908 6212 7493 8686 9882 |
| 1428 3320 4635 5664 7124 8286 | 1340 2339 5090 6271 7545 8711 |
| 1739 3502 4679 5807 7184 8558 | 1368 2780 5174 6335 7605 8783 |
| 1745 3547 4707 5926 7274 8620 | 1493 3311 5180 6361 7659 8851 |
| 1846 3637 4717 5972 7370 8814 | 1558 3458 5227 6413 7759 8934 |
| 1863 3759 4723 6054 7488 8891 | 1607 3498 5232 6471 7841 9056 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:09/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:229 | DAY - MANI SERIES Dr No:88 |
|---|---|
| 1st Prize Rs.50000/- 136302 | 1st Prize Rs.50000/- 262258 |
| 2nd Prize Rs.7000/- 02863 | 2nd Prize Rs.7000/- 37143 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22529 28695 41971 52562 52586 | 00953 22643 44741 54322 54456 |
| 63193 75325 76634 81265 92482 | 56957 74774 83791 92827 93163 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0207 0695 0923 1604 4021 4295 5342 | 0140 0868 1733 4940 5335 6099 7334 |
| 6231 8581 9157 | 7823 8782 9303 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2807 3525 3803 4067 4807 5018 5385 | 0112 0275 0586 3471 3884 4299 5750 |
| 6330 7457 9520 | 8051 9748 9846 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1794 3610 4797 5795 7442 9200 | 0165 1920 3240 4585 6347 7610 9374 |
| 0124 1859 3812 4802 5890 7504 9279 | 0321 1930 3368 4656 6397 7841 9405 |
| 0158 1889 3930 4806 5900 7565 9508 | 0486 1950 3402 4781 6441 7855 9542 |
| 0294 1926 3937 4908 5964 7574 9510 | 0747 1988 3454 4795 6459 8086 9610 |
| 0346 1960 3952 5092 6066 7642 9524 | 1014 2118 3543 4907 6529 8206 9624 |
| 0528 1982 3998 5102 6223 7764 9571 | 1134 2292 3690 4950 6611 8305 9731 |
| 0619 2155 4055 5259 6229 8133 9688 | 1290 2534 3789 4984 6797 8362 9759 |
| 0620 2344 4137 5406 6314 8195 9695 | 1301 2570 3960 5174 6881 8453 9763 |
| 0645 2430 4204 5426 6461 8320 9869 | 1324 2670 3963 5360 6912 8681 9852 |
| 0787 2737 4364 5433 6632 8445 9902 | 1374 2753 4004 5403 7212 8704 9988 |
| 0980 2743 4377 5474 6815 8639 | 1382 2773 4124 5413 7323 8814 |
| 1022 3179 4398 5550 6818 8889 | 1568 2891 4193 5585 7352 8817 |
| 1563 3188 4452 5562 6843 8936 | 1681 3062 4216 6034 7451 9071 |
| 1618 3350 4568 5623 6977 9055 | 1860 3116 4480 6095 7478 9336 |
| 1759 3363 4679 5631 7015 9088 | 1917 3153 4564 6335 7603 9352 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:09/03/24

| DAY - KUMARAN SERIES Dr No:229 | DAY - VISHNU SERIES Dr No:229 |
|---|---|
| 1st Prize Rs.50000/- 825942 | 1st Prize Rs.50000/- 437919 |
| 2nd Prize Rs.7000/- 75854 | 2nd Prize Rs.7000/- 54522 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06084 09473 12537 17403 35072 | 17909 32050 56324 70607 73500 |
| 45654 46536 50509 60416 99991 | 76486 82926 84424 89829 94098 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0349 3000 3585 3936 3976 3979 5047 | 0155 1611 3373 3554 4728 4837 5117 |
| 8508 8980 9413 | 5283 7984 8418 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2240 2404 2898 3211 3601 3952 4632 | 0514 2081 3589 3858 5110 5689 6407 |
| 6265 7722 8902 | 6563 6899 8294 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0068 1194 2701 4652 6125 7438 8875 | 0019 1691 3118 4777 6382 7473 9315 |
| 0124 1200 2730 4671 6201 7442 9045 | 0044 1777 3438 4884 6484 7588 9388 |
| 0152 1351 2923 4716 6247 7445 9160 | 0090 1810 3671 4993 6512 7704 9454 |
| 0161 1454 3175 5030 6374 7637 9219 | 0166 1824 3688 5018 6678 7970 9487 |
| 0344 1488 3216 5106 6484 7965 9322 | 0261 1923 3703 5020 6692 7975 9538 |
| 0596 1712 3288 5125 6599 8037 9426 | 0505 2012 3753 5021 6711 8027 9580 |
| 0702 1797 3300 5269 6618 8099 9732 | 0580 2252 3783 5219 6735 8089 9745 |
| 0817 1862 3375 5309 6628 8133 9790 | 0587 2490 3855 5398 6835 8610 9856 |
| 0820 1940 3553 5315 6632 8222 9862 | 0652 2502 4067 5422 6970 8613 9874 |
| 0882 1986 3665 5336 6652 8236 9910 | 0750 2510 4189 5541 7148 9070 9948 |
| 0901 1999 4081 5378 6948 8329 | 0758 2589 4475 5775 7236 9076 |
| 0991 2067 4252 5381 7157 8579 | 1077 2644 4608 5777 7290 9138 |
| 1008 2229 4432 5394 7290 8790 | 1313 2676 4664 6306 7317 9239 |
| 1046 2305 4565 5447 7335 8803 | 1370 2759 4696 6343 7410 9253 |
| 1133 2435 4573 5648 7382 8809 | 1615 3088 4717 6376 7439 9275 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:09/03/24

| SWARNALAXMI SERIES Dr No:229 | DAY - LION SERIES Dr No:88 |
|---|---|
| 1st Prize Rs.50000/- 241808 | 1st Prize Rs.50000/- 527279 |
| 2nd Prize Rs.7000/- 96617 | 2nd Prize Rs.7000/- 84294 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17442 17752 28748 39301 41329 | 16869 38219 49765 51477 62146 |
| 52438 52969 63995 74725 85952 | 73531 84609 95409 95742 95831 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0182 0916 1078 3541 3630 4578 8075 | 0589 0949 1123 1596 1993 2808 3644 |
| 8082 8937 9796 | 5594 7425 9848 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1238 2852 3101 3327 6127 6205 7389 | 1597 3414 4197 4439 5766 6661 6921 |
| 7439 8895 9787 | 8440 8757 9957 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0177 1564 3022 4756 6097 7691 9227 | 0000 1476 3304 4889 6403 7873 9213 |
| 0366 1646 3217 4895 6104 7723 9234 | 0023 1619 3368 5040 6585 7884 9331 |
| 0663 1847 3654 4932 6132 7765 9268 | 0060 1792 3380 5142 6680 8018 9505 |
| 0667 1862 3777 5101 6242 7788 9345 | 0141 1828 3409 5161 6711 8030 9731 |
| 0708 1882 3962 5311 6955 7902 9387 | 0354 1910 3438 5456 6723 8200 9780 |
| 0780 1980 4019 5358 7016 7982 9470 | 0355 1976 3513 5874 6793 8264 9811 |
| 0815 2139 4025 5629 7056 8027 9646 | 0497 2020 3530 5879 7024 8361 9822 |
| 0851 2325 4245 5649 7199 8200 9914 | 0509 2025 3787 5933 7184 8437 9870 |
| 0930 2405 4249 5716 7224 8374 9961 | 0512 2310 4086 6016 7296 8597 9924 |
| 0982 2458 4372 5727 7343 8500 9994 | 1037 2430 4087 6034 7355 8618 9936 |
| 1323 2547 4456 5756 7351 8688 | 1059 2478 4221 6167 7386 8704 |
| 1421 2776 4513 5783 7435 9041 | 1143 2806 4304 6211 7407 8805 |
| 1515 2835 4564 5963 7437 9123 | 1212 2845 4462 6222 7449 8932 |
| 1558 2856 4601 5989 7523 9148 | 1257 2980 4586 6365 7725 9058 |
| 1560 2904 4657 6064 7577 9179 | 1290 3283 4808 6389 7742 9179 |

# కనుల విందుగా కాళహస్తి రథోత్సవం

**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)** 'కైలాస వాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వరవః కరోతు నిత్యకళ్యాణం కరుణా వరుణాలయః', హర హర మహాదేవ శంభోశంకర,'జై కాళి, జై జై భద్రకాళి' అంటూ గౌరీ శంకరుల రథాలు పురవీధుల్లో ఊరేగాయి.శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగుమాడా వీధుల్లో సుమారు మూడు లక్షల మంది వరకు కైలాసనాధుని రథోత్సవంలో పాల్గొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా శనివారం రథోత్సవానికి వచ్చిన జనం రాత్రి తెప్పోత్సవం వరకు నిరీక్షించటం కనబడింది. మహాశివరాత్రి జనజాగరణ శుక్రవారం, రథోత్సవం శనివారం రావటంతో జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉత్సవాల్లో యువత అధికంగా కనబడ్డారు. మహాశివరాత్రి జన జాగరణకు వచ్చిన పల్లెల్లోని జనం రథోత్సవం వరకు స్వామి అమ్మవార్ల సేవలో గడిపారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవానికి సంబంధించి హాలాహలాన్ని సేవించిన గరళకంతుడు పనర్జన్మ ఎత్తినట్లు తమ ఆరాధ్యదైవాన్ని ఊరేగిస్తూ నిర్వహించే ఉత్సవాన్ని రథోత్సవం అని అంటారని చెబుతారు.

**అలంకార మండపంలో ప్రత్యేకాలంకారం:** శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత నందిసేవలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఉదయం లింగోద్భవ అభిషేకం అనంతరం ప్రకటించిన వేళ ప్రకారం ఉదయం పదిగంటలకే ముస్తాబు చేసారు.దేవాలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత శాస్త్రోక్తంగా పాతాళవినాయక ఆలయం ఎదురుగా ఉన్న శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి నిప్పాళ, మురారి వారి మండపం వద్దకు తీసుకొచ్చారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాలు,వివిధ నాట్యాలు చేసే బృందాలు, భారీ ఎత్తున భక్తులకు కనువిందుచేసే అంశాలతో ముందుకు సాగారు.మండపాల వద్ద వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధార్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామినాథన్ గురుకుల్ హోమం పెట్టి పూజలు జరిపి సంకల్పం చేసారు.ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కోనేటి జగదీశ్వరరావు కుటుంబ సభ్యులు సంకల్పం చేయగా అలాగే అదిధులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులుతో సంకల్పం చేసి పూజలు జరిపారు.ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు హాజరయ్యారు.

**శాస్త్రోక్త పూజలు - సాగిన గౌరీశంకరుల రథాలు** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించబడుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆరవ రోజు రథోత్సవం ఘనంగా విజయవంతంగా సాగింది.



శ్రీకాళహస్తిలో రథోత్సవం దృశ్యం



వేమూరు ఉజ్వల (ఫైల్)

## ఆస్ట్రేలియాలో విషాదం తెలుగువైద్యురాలు మృతి

### - ట్రెక్కింగ్‌కు వెళ్లి కాలుజారి లోయలో పడి మృత్యువాత

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలో తెలుగు వైద్యురాలు మృతి తీవ్ర విషాదం నింపింది.. తన స్నేహితులతోకలిసి సరదాగా గడిపేందుకు ట్రెక్కింగ్‌కు వెళ్లిన యువ వైద్యురాలు ప్రమాదవశాత్తూ లోయలో పడి మృతిచెందింది.. వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లాకు చెందిన వేమూరు ఉజ్వల (23) ఆస్ట్రేలియా గోల్డ్ కోస్ట్‌లోని బాండ్ విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ప్రస్తుతం రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ హాస్పిటల్‌లో ఆమె పనిచేస్తుంది. మార్చి 2న సరదాగా తోటి స్నేహితులతోకలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లారు.. ప్రమాదవశాత్తూ కాలుజారి లోయలోపడి మృతిచెందింది.. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనలో ఉజ్వల మరణించటం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఉజ్వల తల్లిదండ్రులు వేమూరు వెంకటేశ్వర రావు, మైధిలి కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలోనే స్థిర పడ్డారు. కాగా,. ఉజ్వల అంత్యక్రియల నిమిత్తం శనివారం ఆమె భౌతికకాయాన్ని ఉంగుటూరు మండలం ఎలుకపాడులోని అమ్మమ్మ, తాతయ్యల ఇంటికి తీసుకొస్తున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో విషాదం నింపింది.

## విఐపిల సేవలో దేవాదాయశాఖ అధికారులు: తిరగబడ్డ భక్తులు

### లింగోద్భవ అభిషేకంలో సమన్వయ లోపం

**శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రోజు రోజుకు సామాన్యభక్తుల పరిస్థితి దయనీయంగా మారుతుంది.ముఖ్యంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో లింగోద్భవ అభిషేకం ఏ ఏడాది కా ఏడాది వివాదాస్పదంగా మారుతుంది.అదే శనివారం వేకువజామున జరిగిన లింగోద్భవ అభిషేకం దర్శనం సందర్భంగా చోటు చేసుకుంది. సుమారు అర్ధగంట పాటు స్థపద మండపం వద్ద గల దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు.ఇక్కడ ఓ పోలీసు అధికారి ఓవర్ యాక్షన్‌తో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రతి ఏడాది 'లింగోద్భవ అభిషేకం' దర్శనానికి సంబంధించి ఆలయాధికారులు జాగ్రత్తలు తీసుకోవటం లేదు. దాంతో ఉత్సవాలన్ని విజయవంతంగా నిర్వహించినప్పటికి లింగోద్భవ అభిషేకం దర్శనం సందర్భంగా విమర్శలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. శనివారం వేకువ జామున లింగోద్భవ అభిషేకానికి సంబంధించి అధికారుల మధ్య సమయస్ఫూర్తి,సమయ పాలన లేనందువల్ల భక్తులు తిరగబడ్డారు. విఐపిల సేవలో తరించారు. దాంతో భక్తులు తిరగబడ్డారు. ఇఒ డౌన్ డౌన్,విఐపిలు ఎవరు? ఇఒ బయటకు రావాలి! ఆలయం విఐపిల కోసమేనా? అంటూ నినాదాలు చేసారు. ఓం నమ:శివాయ: హర హర మహాదేవ అంటూ నినాదాలు చేసారు. అసలు ఏం జరిగిందంటే సాధారణంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినాన శివయ్య నందివాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. వేకువ జాము 2గంటల సమయంలో స్వామి అమ్మవార్లు ఆలయానికి చేరారు. సాధారణంగా స్వామి అమ్మవార్లు వచ్చినపుడు లోపల ఉన్న భక్తులందరిని బయటకు పంపి శుద్ధి చేసి తరువాత లింగోద్భవ అభిషేకానికి అనుమతిస్తారు. అయితే శుక్రవారం రాత్రి క్యూలైన్లలో నిండుగా భక్తులు ఉండగా వారికి బయటకు పంపలేదు. ఇక లింగోద్భవ అభిషేకానికి నాల్గవ గేటు నుంచి అనుమతిస్తారని తెలుసుకున్న భక్తులు గుమిగూడారు. అయితే అక్కడ డ్యూటీలో ఉన్న ఓ పోలీసు అధికారి ప్రధాన తలుపులు మూసివేసారు. దాంతో భక్తులు తిరగబడ్డారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాల సమయంలో అధికారుల మధ్య సమన్వయ లోప స్పష్టంగా కనబడుతుంది.

## పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులకు శ్రీకారం

### - శ్రీహరికోట సమీపంలో పులికాట్‌ను పరిశీలించిన తిరుపతి ఎంపి, కలెక్టర్, ఎమ్మెల్సీ

### - వర్చువల్ పద్ధతిలో 12న సిఎంచే ప్రారంభం



పులికాట్ సరస్సులో పడవలపై వెలుతున్న తిరుపతి ఎంపి, కలెక్టర్, ఎమ్మెల్సీ

**తడ, మార్చి 9 ప్రభాతవార్త** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో 600 చదరపు కిలోమీటర్లు విస్తరించిన పులికాట్ సరస్సు పూడికతీత పనులకు మరోసారి శ్రీకారంచుట్టారు. గతంలో ఈ పనుల ప్రారంభం పలుసార్లు వాయిదా పడ్డాయి. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు రూ.130 కోట్లను ఇందుకోసం వెచ్చించినట్లు గతంలో ప్రకటించి ఉన్నారు. బంగాళాఖాతం, పులికాట్ సరస్సు కలిసేచోట ముఖద్వారం పూడిక తీత చేయిస్తే వేసవి కాలంలోను పులికాట్‌లో సమృద్ధిగా నీళ్లు నిలిచి వేలాది మత్స్యకార కుటుంబాలకు ఉపయోగం కలుగుతుందని ఈ ప్రాజెక్టను తీసుకొచ్చారు. ఎన్నో దశాబ్దాల కల ఇది. అయితే కొన్ని అభ్యంతరాల కారణంగా పలుమార్లు శంఖుస్థాపన జరగలేదు. గతం ఏడాది నవంబర్ 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టు నుంచి ఈ ముఖద్వారం పనులకు శంఖుస్థాపన చేయాల్సి ఉంది. అన్ని ఏర్పాట్లు జరిగిన తర్వాత భారీవర్షంతో ఆ కార్యక్రమం రద్దయింది. మళ్లీ ప్రస్తుతం ఈ నెల 12న ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా పూడికతీత పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా, ఎంఎల్‌సి మేరిగ మురళీధర్‌లు ప్రకటించారు. వారు ప్రత్యేక పడవల ద్వారా శ్రీహరికోట తీరప్రాంతానికి వెళ్లి పనులు జరిగే ప్రదేశాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పులికాట్ పూడిక తీత పనులతో సరస్సు సమీపంలోని పులికాట్ జాలర్లు, ఇతర మత్స్యకారులకు ఎంతో ఉపయో గపడు తుందని వీరు పేర్కొన్నారు. ఈ పనులు ఈ సారి ఎటువంటి అవాంతరం లేకుండా ప్రారంభం కావాలని, ముఖ్యంగా తడ మండలంలోని 16 జాలర్ల కుప్పాల వారు కోరుకుంటున్నారు. మత్స్యకార కుటుంబాల ముఖాలలో చిరు నవ్వు లక్ష్యంగా పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులు ఉంటాయని తిరుపతి ఎంపి ఎం.గురుమూర్తి అన్నారు. ముఖద్వారం పూడికతీత ద్వారా జాలర్లకు ఉపాధితో పాటు ఈ ప్రాంతం పర్యాటక రంగ అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ చెప్పారు. గూడూరు, సూళ్లూరుపేట ఆర్డీఓలు కిరణ్‌కుమార్, చంద్రముని, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, ఎస్ఐలు శంకర నారాయణ, విజయకుమార్, ఇతర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఓటమి జీవిత పాఠాన్ని నేర్పుతుంది

### - మహిళలు తమను తాము నమ్ముకోవాలి - తెలుగు సినీ పరిశ్రమ నన్ను నటిగా నిలబెట్టింది

### - సినీ నటి రాధిక శరత్‌కుమార్ - ఎఎన్‌యులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ ం



సినీనటి రాధికకు విశిష్ట మహిళా ప్రతిభా పురస్కారాన్ని అందించి సత్కరించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 9,ప్రభాతవార్త :** నేటి సమాజంలో గెలుపోటములు సహజమని ఓటమి చాలా మందికి జీవిత పాఠాన్ని నేర్పుతుందని ప్రముఖ సినీ నటి రాధిక శరత్‌కుమార్ అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా మహిళా అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకల్లో రాధిక శరతకుమార్ కు 2024విశిష్ట మహిళ ప్రతిభా పురస్కారాన్ని విసి ఆచార్య రాజశేఖర్ అందజేశారు.ముఖ్యఅతిధిగా పాల్గొన రాధిక మాట్లాడుతూ మహిళలు తమను తక్కువ అంచనా వేసుకోవద్దని తమపై నమ్మకం ఉంచుకోవాలన్నారు. జీవితంలో స్థిరపడాలనే భావన ఉన్నప్పుడు నిరంతరం శ్రమిస్తే విజయాలు సాధ్యమవ ుతాయని సూచించారు. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదు ర్కొన్నానని వాటిని తట్టుకొని నిలబడి నేను ఈ స్థితిలో నిలిచారని వెల్లడించారు.నన్ను నేను నమ్ముకుంటూ నేను చేసే వృత్తిని నమ్ముకున్నానని ఆ వృత్తి నన్ను ఈ స్థాయికి తెచ్చిందని గుర్తుచేశారు.మహిళలు గోడవంటి వారని ఏదైనా సాధించే సత్తా వారిలో ఉంటుందన్నారు.అయితే అందరూచేసేపని చేయొద్దని పురుషుడు ఏదైతే సాధించలేడో అది మహిళలు సాధించి చూపించాలన్నారు. పనిని నమ్ముకున్న వాళ్ళు ఎప్పటికి నష్ట పోరని సూచిం చారు. విజేతలు ఎంతమంది ఉన్నా వారు విజేతలుగా పరిగ ణించ బడుతు న్నారంటే వారు శ్రమిం చిన వారేనని, విజేతలు గురించి చెప్పుకోవడం కంటే నిరంతరం కష్ట పడితే ఆ విజయాలు మిమ్ములను ఉన్నత శిఖ రాలవైపు నడిపిస్తా యన్నారు. ముఖ్యంగా మహిళలు ఆత్మవిశ్వాసాన్ని ఎప్పటికీ కోలో ్పవద్దన్నారు.తెలుగు సినీ పరిశ్రమ తనను నటిగా నిలిపిందని తెలుగుతోపాటు, తమిళం,మళయాళం,హిందీ భాషల్లో ఎన్నో చి త్రాల్లో తాను నటించానని పేర్కొన్నారు. వాటితోపాటు టివి సీరియల్లోనూ నటించినట్లు పేర్కొన్నారు.తెలుగులో ఏఎన్నార్, శోభన్‌బాబు, చిరంజీవి అంటే తనకు అభిమానమని చిరంజీవిని ఫైటింగ్ ఫ్రెండ్‌గా భావిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న తెలుగు హీరోల్లో జూనియర్ ఎన్టీఆర్‌ను అభిమానిస్తానని ఆయన చిత్రాలు ఎక్కువగా చూస్తానన్నారు.నటనలో ఈజ్ ఉన్న హీరోగా ఎన్టీఆర్ ఎదిగారన్నారు. చాలామంది సినీ ఇండస్ట్రీకి రావాలని కోరుకుంటారని ప్రభాస్‌గా, మహేష్‌లాగా నటించాలని ఇలా ఏన్నో కోరికలు ఉన్నా కూడా ఈ స్థాయికి వచ్చి నిలబడాలంటే నిరంతర శ్రమ అనేది తప్పకుండా ఉండాలన్నారు. తనను గుర్తించి నాపై అభిమానం చూబుతూ విశిష్ట మహిళా ప్రతిభా పురస్కారాన్ని అందించిన ఆచార్యన నాగార్జున విశ్వవిద్యా లయానికి సర్వదా రుణపడి ఉంటానని విసి ప్రొఫెసర్ రాజశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విసి రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలో విశిష్ట మహిళలను గుర్తించి సనా ్మనించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## పురుషమృగవాహనంపై కపిలేశ్వరుడు



**తిరుపతి,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కపిలేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం సోమస్కంధమూర్తి పురుషమృగ వాహనంపై శైవభక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం వాహనంపై అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో భక్తులను కటాక్షించాడు. ఓంనమ:శ్శివాయ నామస్మరణతో ఆలయం మారోమోగింది. వాహనాల ముందు భక్తజన బృందాల కోలాటలు, చెక్కభజనలు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వాహనసేవల్లో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఈఓ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, ఆలయ అర్చకులు ,ఆలయ ఇన్‌స్పెక్టర్‌లు రవికుమార్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు. నేటితో కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలు ముగుస్తున్నాయి.

## శ్రీవారి అనుగ్రహంతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హా



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు, జమ్మూకాశ్మీర్ ప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. శనివారం ఉదయం తిరుమల ఆలయంలోనికి కటుంబసభ్యులతో కలసి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కారు. టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో మాజీక్రికెటర్ గౌతమ్‌గంభీర్



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మాజీక్రికెటర్ గౌతమ్ గంభీర్, తెలుగురాష్ట్రాల ఆదాయపుపన్నుశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మధుస్మిత, మద్రాసు లెఫ్టినెంట్ జనరల్ కరంబీర్‌సింగ్ ,సినీ దర్శకుడు గోపీచంద్ మలినేని తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తిరు మలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న తారకరత్న కుటుంబం



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం దివంగత సినీనటుడు తారకరత్న కుటుంబం దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన తండ్రి మోహనకృష్ణ కుటుంబసభ్యులు ఆలయం వద్దకు విచ్చేశారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై నేడు ఆదివారం ఉదయం 18వ విడత అయోధ్యఅఖండపారాయణం జరగనుంది. ఉదయం 156 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పారాయణం చేయనున్నారు. ఈ అఖండపారాయణంలో 26వ సర్గనుండి 30వసర్గ వరకు 156 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు వేదపండితులు పఠించనున్నారు.

## రూ.4.8 కోట్లతో కసాపురం ఆర్‌యుబికి ప్రతిపాదనలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 9 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు పట్టణం నుంచి ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం వెళ్లే మ ఆర్గంలో ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ కొత్తగా రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) నిర్మాణానికి రూ.4.8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణానికి ప్రతిపాదనలను రూపొందించి రైల్వే ఉన్నతాధ్ ఇకార ఁల ఆమోదం నిమిత ంత పంపినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నాటి బొంబాయి- మద్రాసు- బొంబాయి ప్రధాన రైలు వర్గాన్ని మద్రాస్ సదరన్ మరాఠా(ఎంఎస్ఎం) రైల్వే కంపెనీ సంస్థ 1871లో ఈ మార్గాన్ని నిర్మించే సమయంలో.. ఈ ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో ఎగువన నుంచి వచ్చే నీటి ప్రవాహంతో రైలు మార్గానికి ఎలాంటి విపత్తు రాకుండా ఈ వంతెనను నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏర్పాటు చేశారు. కాలక్రమేనా ఈవంతెన గుంతకల్లు- కసాపురం-పత్తికొండ-కర్నూలు రోడ్ మార్గంగా మారిపోయింది. వాస్తవానికి ఈ వంతెన రైల్వే ఇంజినీరింగ్ నిబంధనల ప్రకారం ఆర్‌యుబి కాదు. నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం ఉ న్న వంతెన వెడల్పు చేయాలని గత రెండు దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధులు రైల్వే శాఖను కోరుతున్న విషయం పాఠకులకు విధితమే.



ముంబై-చెన్నై రైలు మార్గంలోని నీటి ప్రవాహిక వంతెన

తాజాగా స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జనవరి 31ఈ మేరకు మరోసారి రైల్వే అధికారులను కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన రైల్వే అధికార యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం/మున్సిపల్, రైల్వే అధికారులు సంయుక్తంగా పరిశీలనలు, సర్వే నిర్వహించి రూ.4.8 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రస్తుతం ఉన్న వంతెన/రోడ్ పకప్కన నుంచి కొత్తగా ఆర్‌యుబి నెంబర్ 871ని నిర్మించేందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పై అధికారుల అనుమతులకై పంపారు. అనుమతులు రాగానే వంతెన నిర్మాణానికి సంబంధించిన పనుల ప్రక్రియను చేపడతామని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు.

## అంగరంగవైభవంగా నేడు ఆదిదంపతుల కళ్యాణోత్సవం

**శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త** నేటి రాత్రి ఆదిదేవుని కళ్యాణోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. అందుకు దేవస్థానం సమాయత్తమౌతోంది.ఈ ఉత్సవానికి కనీసం లక్షమందికి పైగా భక్తులు పాల్గొంటారని అంచనా. అయితే గత కొన్నేళ్ళుగా బాల్యవివాహాల రభస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఆటంకంగా మారింది.అయితే ఈ ఏడాది బాల్యవివాహాలు గ్రామాల్లో జరుగుతున్నాయి కాబట్టి అక్కడ ప్రజల్ని చైతన్యవంతుల్నిచేయటానికి స్వచ్ఛందసంస్థలు,జిల్లా అధికారులు ప్రయత్నిస్తున్నారు.అంతేకాక శివరాత్రిలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల్ని ఇబ్బంది పెట్టవద్దంటూ ఇటీవల పలు మార్లునిర్వహించిన సమీక్షా సమావేశాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అధికారుల్ని కోరారు. బాల్య వివాహాల గందరగోళంతో అసలు స్వామి అమ్మవార్ల వివాహాలకు వచ్చే భక్తుల సంఖ్య తగ్గిపోతుందని ఆయన వ్యాఖ్యానించటం గమనించదగ్గ విషయం. బాల్యవివాహాలను అరికట్టండి కాని ఉత్సవాలకు వచ్చే భక్తుల్నిభయభ్రాంతుల్ని చేయవద్దంటూసూచించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే అతి పెద్ద ఉత్సవాల్లో స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవం ఒకటి. కొన్ని శతాబ్దలుగా నిర్వహిస్తున్న కైలాసనాధుని కళ్యాణోత్సవాలు ఇటీవల బాల్యవివాహాల ముసుగులో పూర్తిగా పోలీసు కనుసన్నల్లో నిర్వహించనున్నారు.అంతేకాక కొన్ని శతాబ్దలుగా ఇక్కడ పెండ్లిమండపం వద్ద జరుగుతున్న కళ్యాణోత్సవాలకు సంబందించి దేవస్థానం నిర్వాహకులు వివాదాలు మొదలైన్నప్పటి నుంచి ఒక్కటే సమాధానం.తాము స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవాలు కొన్ని దశబ్దలుగా నిర్వహిస్తున్నామని బాల్య వివాహలు అనుమతించడం లేదని ప్రోత్సాహించడంలేదని స్పష్టం చేస్తున్నారు.

ఆర్థిక స్తోమత లేనందువల్లనే దేవుని పెళ్ళితో వివాహాలు.

**పేదరికంతోనే దేవుని పెళ్ళితో వివాహాలు:**

సామాన్యులుశ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలు వ్యవసాయక ప్రధానమైనవి.పది సంవత్సరాలకు పూర్వం పరిస్దితులు పరిశిలిస్తే కేవలం నాలుగైదువందల వివాహాలు ఇక్కడ జరిగేవి.అంతకుముందు పకిశిలిస్తే దేవుడి పెళ్ళితో కొందరు ప్రేమికులు దొంగ పెళ్ళిళ్లు మొక్కులు కలిగిన వారుగాని నిరుపేదలు వివాహాలు జరుపుకునేవారు.అయితే గత పదేళ్లుగా కరువు కాటకాలు,మారుతున్న సామాజిక పరిస్దితులు,మీడియా ప్రభావం పిల్లలపై అధికంగా పడడంతో తల్లిదండ్రులు తమ బిడ్డలను సురక్షితంగా అత్తవారింటికి పంపడానికి చొరవ చూపుతున్నారు.గతంలో నాలుగైదు సంవత్సరాలు విపరీతంగా వివాహాలు జరగడానికి ఆర్దికపరిస్దితి ప్రధానకారణమని చెప్పవచ్చును.అయితే వివాహాలకు సంబందించి దేవస్దానం ఎలాంటి రిజిస్టర్ నిర్వహించడం లేదు.స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవంలో కళ్యాణం జరుపుకోవాలని పిలుపునివ్వడం లేదు.కాని హిందూ సాంప్రదాయం మేరకు పురాతన కాలం నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, నమ్మకంతో స్వామి అమ్మవార్ల శుభగడియలు శుభప్రదమని పలువురు భావిస్తున్నారు.అందుకే తమ పిల్లలకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సంధర్భంగా వివాహాలు జరుపుకుంటారు.కాని ఇటీవల ఈవ్యవస్థ విమర్శల పాలయింది.దీంతో దేవస్దానం కూడా అపవాదు నుంచి ఎలా తప్పించుకోవాలనే మీమాంసతో తన వంతు చర్యలు తీసుకుంటుంది.



సాంప్రదాయ ముసుగులో ఎక్కడా పలువురు బాల్యవివాహాలను నిర్వహిస్తున్నారన్న విమర్శలు చోటు చేసుకున్నాయి.వీటిని అరికట్టాల్సి న భాద్యత పోలీసు రెవెన్యూ యంత్రాంగాలదే అని మానవహక్కుల కమీషన్ కూడా అభిప్రాయపడింది.

కైలాసనాధుని కళ్యాణోత్సవానికి ఈ బాల్యవివాహాలు జరుగకుండా భారీ ఎత్తున పోలీసులు మోహరిస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుతం బాల్యవివాహాలు స్వామి అమ్మవార్ల కళ్యాణంతో కాదు గ్రామాల్లోని దేవాలయాల్లోనే జరుగుతున్నాయి.

రెండువేల ఐరవైమూడులో వర్షాభావ పరిస్థితుల కారణంగా కర్ణాటకలో అత్యంత తీవ్రమైన నీటి ఎద్దడి నెల కొంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య నివాసంలో కూడా వాటర్ ట్యాం కర్లతో నీరు రవాణ చేయాల్సిన పరిస్థితి దాపురించింది. బెంగుళూరులో ఒకప్పుడు 7వందల నుంచి 8వందల వరకు తీసుకునే ట్యాంకర్ ధర నీటి కొరత కారణంగా 15 వందల నుంచి 18 వందలకు పెరిగింది. నీరు ప్రకృతి ప్రసాదం. మానవ నాగరికత జలంతో ముడిపడి ఉంది. నీటిని కొత్తగా సృష్టించలేం. నీటి వనరులు కాలుష్య కాసా రాలుగా మారినాయి. తాగునీటి ఎద్దడి గండం నుంచి తప్పించుకోవాలంటే జలసిరు లతో రాజకీయాలు చేయడం మానుకోవాలి. బహుళార్థక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చేసే (కాగ్) ఆధారంగా గణన చేసి ప్రయోజనం వ్యయ నిష్పత్తి (బిసిఆర్) పరిమితం చేసి పంచభూతాల్లో ఒకటైన జలం విలువను కించపరచడం తగదు. జలమే జీవమన్న స్పృహ ప్రతి ఒక్కరిలో రావాలి. ఎండలు ముదురుతుండడం తోనే తెలుగు రాష్ట్రాలలో గొంతులు ఎండుతు న్నాయి. రిజర్వాయర్లు, భూగర్భజలాలు అడు గంటి తరిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలో గత ఏడేళ్లుగా ఏ నీటిఇబ్బందులు ఎరుగని రైతాంగం వరిపైరు ఎండి మాడిపోవడంతో పొట్ట దశలో ఉన్న వరిపంట కాపాడటానికి పాలేరు జలాశయంపై దండెత్తి గేట్లు ధ్వంసం చేసి నీటిని విడుదల చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా తాగునీటి సాగునీటి గండం పాల కులను ఇరుకున పెడుతున్నది. హైదరాబాద్, విశాఖపట్నం కర్నూల్ అనంతపురం,నిజామా బాద్ ఆదిలాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ముప్ఫైఏడు పట్టణ, నగరాల్లో తాగునీరు కొరత మెడపై కత్తిలా వేలాడుతోన్నది.

# తెలుగు రాష్ట్రాలకు జల ‘గండం’

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

‘నీళ్లు లేని ఎడారిలో కన్నీళ్లైనా తాగి బ్రతకాలి’ సి. నారాయణరెడ్డి అన్నట్లు వేసవి వాకిట్లోనే జనం తాగు నీటికి మైళ్లు నడిచే పరిస్థితి దాపురించింది. భారతదేశం మొత్తం దాహార్తిలో ఉంది. తెలుగురాష్ట్రాలలో జల శయాలలో నీరు నిండుకోవడం మరోవైపు భూగర్భజలాలు పాతాళంలోకి పడిపోవడంతో కోటి 43లక్షల మంది ఉభయ రాష్ట్రాలలో తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా కాంపో జిట్ వాటర్ మేనేజిమెంట్ ఇండెక్స్ 2018లో వెల్లడించిన నివేదిక ఇప్పుడు యథార్థం అని కళ్లకుకట్టినట్టు మనకు అను భవపూర్వకంగా తెలుపుతోంది. దేశవ్యాప్తంగా అత్యధిక తాగు నీటి సంక్షోభాన్ని 2024వేసవి నుంచి చవిచూడబోతున్నామని వారి నివేదిక తెలిపింది. రక్షిత మంచి నీరు లభించక దేశంలో రెండులక్షల మంది ఏటా మరణిస్తారని వారు నివేదికలో పేర్కొ న్నారు. దేశంలో 60కోట్ల మంది తాగునీరు దొరకక అల్లాడిపోతారని భవిష్యత్ చిత్రీకరణ చేశారు.ప్రభుత్వాలు తేరుకోవా లని లేకపోతే 2025 నాటికి కోట్లాది మంది తీవ్రమైన నీటి ఎద్దడిబారిన పడి జీవన్మరణ సమస్య ఎదుర్కొంటారని ఆ సంస్థ హెచ్చరికలు చేసింది. ముఖ్యంగా భూగర్భజలాల నీటి మట్టాలు ప్రమాదకరంగా పడిపోకుండా చర్యలు చేపట్టాలని తక్కువ నీటి తో పండించే ఆరుతడి పంటలవైపు రైతులను మళ్లించాలని ప్రభుత్వాలకు సలహాలు ఇచ్చింది. విద్యుత్ రాయితీలు, సాగు నీటిరాయితీలపై పునసమీక్ష చేసుకోవాలని లేకపోతే ఇప్పటికే ప్రపంచంలో 180 దేశాలలో రక్షిత మంచినీటి వాటా సూచికలో 141స్థానంలో ఉన్న భారత దేశం మరింత దిగజారిపరిస్థితి నెల కొంటుంది. తెలుగు రాష్ట్రాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. అందుబాటులో ఉన్న నీటి నిల్వలలో దాదాపు 73శాతం కలు షితమైన నీరే మన చుట్టు ఉంది. దీనికి తోడు కృష్ణాబేసిన్‌లో ఈ యేడు వర్షాపాతం తగ్గడంతో దక్షిణ తెలంగాణ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కర్నూల్, ఉమ్మడిప్రకాశం,ఉమ్మడి గుంటూరు,ఉమ్మడి కృష్ణా జిల్లాలో నీటి కటకట ఫిబ్రవరి రెండో వారం నుంచి ఏర్పడింది. 2023అక్టోబర్ 6న కృష్ణా నదియాజ మాన్య బోర్డు త్రిసభ్యకమిటీ సమావేశంలో ఈ యేడు కృష్ణాజలాలను సాగునీటికి వినియోగించకూడదని తీర్మానం చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులను నియంత్రించలేకపోయిం ది. ఫలితంగా ఇప్పటికే 51 టిఎంసిలను కృష్ణాబేసిన్ బయటకు తరలించడంతో తాగునీటి కటకట మొదలైంది. కర్నూల్ జిల్లా గోనెగండ్ల మండలంలోని హెచ్‌కైరావాడి గ్రామంలో తీవ్రనీటి ఎద్దడి ఉండటంతో అక్కడి సర్పంచ్ సువర్ణమ్మ కూడా గ్రామం విడిచి వలసవెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామ అవసరాల



కోసం హంద్రీనదిలో వేసిన తొమ్మిది బోర్లలో ఐదు ఎండిపోయా యి. మిగిలిన నాలుగు బోర్లు రోజుకు గంటకంటే ఎక్కువ నీటిని తోడలేని పరిస్థితి దాపురించింది. ఈ గ్రామంలో ఆరు వేల జనాభా వుంటే ఫిబ్రవరి రెండోవారం నుంచే నాలుగు రోజులకొక సారి తాగునీటిని విడుదల చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అధి కారులు ఆదేశాలమేరకు అధికారులు అక్కడ సమస్య పరిష్కారం చాలనుకున్నా నీటివనరుల లభ్యత ఇబ్బందిగా మారింది. కృష్ణా జిల్లా కూడా తాగునీటి సమస్య పరిష్కారం కోసం జెడ్పీచైర్‌పర్స న్ ఉప్పాల హారికతో కలిసి కలెక్టర్ పి రాజాబాబు తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలలో పర్యటించి సమస్య పరిష్కా రం కోసం కార్యాచరణ చేస్తున్నారు. బంటుమిల్లి మండలం మల్లేశ్వరం మెగా రక్షిత మంచినీటి చెరువు కృత్తివెన్ను మండలం శీతనపల్లి మెగా రక్షిత మంచినీటి చెరవు,పల్లెపాలెం చెరువులపై విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసి సాగునీటికి వినియోగించడంతో తాగునీరు అందక ప్రజలు దాహార్తితో విలవిలలాడుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధిలో పంచాయతీ చిన్న అగ్రహారం ఆదివాసీలు తాగునీటికి అల్లాడిపోతున్నారు. కిలోమీటర్లు పొలాలగట్లపై నడిచి దూరంగా ఉండే ఊటగెడ్డకు పోయి నీళ్లు తెచ్చుకుంటున్నారు. సత్యసాయి జిల్లా ఆగళి మండ లంలో అరుణేలూరు ఎస్‌ఆర్ సుజల స్రవంతి నీరు రాకపోవడం తో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు.ఇనగలూరులో తాగునీటిసమస్య తీవ్రంగాఉంది. వేసవి ప్రారంభంలోనే సత్య సాయి జిల్లా మడకశిర మండలంలోని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోందని నీకరాకపురం, దాసప్పపాళ్యం కదిరేపల్లి, కంబాలపల్లి, వైబీహళ్లి కోడిగానిపల్లి, టిడిపల్లి,డిరామగిరి అచ్చం పల్లి యురంగాపురం గ్రామాలలో తీవ్రవర్షాభావ పరిస్థితి కార ణంగా భూగర్భజలాలు బాగాతగ్గాయి. చాలా గ్రామాలలో బోర్లు కూడా ఎండిపోయాయి. బిందెడు నీటి కోసం చాలా సేపు వేచి వుండాల్సి వస్తున్నది.పెనుకొండ పట్టణంలో తాగునీటి కొరత బాధను చూడలేక ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శితెలిపారు. శ్రీశైలం నాగా ర్జునసాగర్ జలాశయాలలో నీరు అడుగంటడంతో హైదరాబాద్ మహానగరంతోపాటు మహబూబ్‌నగర్,నల్లగొండ జిల్లాలో కూడా తాగునీటికి ఇబ్బంది నెలకొంది. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 518 అడుగుల మేరకు నీటి మట్టం ఉన్నది. ఎన్‌ఎస్‌పిలో డెడ్‌స్టోరేజ్ లెవల్ 510 అడుగులకు చేరితే హైదరాబాద్ నీటి సరఫరాపై ప్రభావం పడుతుంది. సాగర్ ఫోర్‌షోర్‌లో అత్యవ సరం మోటర్లు ఏర్పాటు చేసి తాగునీరు హైదరాబాద్‌కు అం దించాల్సి వుంటుంది. జూన్‌లో వర్షాలు మొదలవుతుంది. నాగార్జునసాగర్‌కు జూలై ఆగష్టులో వరద వచ్చే అవకాశం ఉం టుంది. అంటే వచ్చే ఆరునెలలు ప్రస్తుతం ఉన్ననీటితో దాహార్తి తీర్చుకోవడం దక్షిణ తెలంగాణ జిల్లాలకు కష్టమే. జూరాలనుంచి 0.4 టిఎంసి తాగునీరు, రామనపాడు నుంచి 0.208టి.ఎం.సి శ్రీశైలం ఎల్లవేరు రిజర్వాయర్ నుంచి 1.765టి. ఎం.సిలు, పాలేరు రిజార్వాయర్ నుంచి 1.443 టిఎంసిలు, ఉదయసము ద్రం నుంచి 0.35, అక్కమ్మపల్లి నుంచి 7.584, పెండ్లిపాక నుంచి 0.0191టిఎంసిలు మొత్తం 11.769 టిఎంసిలు తాగు నీరు అవసరం ఉంది. దీనికోసం పొరుగున ఉన్న కర్ణాటక నుంచి నీరు తెప్పుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యోచి స్తున్నారు. ఆ దిశగా చర్చలు కూడా చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్, బొజ్జ కొలాంగూడలో గిరిజనులు తీవ్రంగా తాగునీటి ఇబ్బంది పడుతున్నారు. తాంశి తలమడుగు బేలా ఏరియాలో కూడా భూగర్భజలాలు అడు గంటాయి. ఎస్సారెస్పీలో కూడా నీరు అడుగంటడంతో ఉత్తర తెలంగాణలో నీటి ఎద్దడి దశాబ్దం తరువాత మొదలైంది. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో అందులో నిల్వ ఉన్న 11 టిఎంసిల నీటిని కిందికి వదిలారు. అదే విధంగా అన్నారం బ్యారేజి, సుందిళ్ల బ్యారేజి లో కూడా నీటిని వదిలిలేశారు. ఎల్లంపల్లి లో 11టి.ఎం.సి నీరు ఉంది పెద్దపల్లి రోజు 120 ఎంఎల్‌డి, మంచిర్యాల పట్టణం 80 ఎంఎల్‌డి, ఇది కాకుండా గ్రామాలకు మిషన్ భగీరథ కోసం సరఫరా చేయడం కూడా ఇబ్బందిగా మారింది. కరీంనగర్, జగిత్యాల జిల్లాలో తాగునీటి ఎద్దడి మొదలైంది. ఓదెల జూలపల్లి, కాల్వ శ్రీరాంపూర్, చిన్నరాతు పల్లి, కనగిరం, ఉప్పుల, కమలాపూర్, జమ్మికుంట, హుజురాబాద్, రేగొండ, భూపా లపల్లి, పరకాల బెల్ట్‌లో తాగునీటి సమస్య మొదలైంది. మార్చి మొదటివారం లోనే ఉత్తర తెలంగాణలో 3907 హాబిటేషన్‌లలో ట్యాంకర్లతో నీటిని రవాణ చేస్తున్నారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో బావులను వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని గ్రామీణుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు మిషన్‌భగీరథ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దక్షిణ తెలంగాణతోపాటు హైదరాబాద్ దాహార్తి తీర్చడానికి అలిమట్టి నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి నీళ్లు తెప్పించుకుంటామనే ధీమా నానాటికి సన్నగిల్లుతోంది. బెంగుళూరు నగరంతోపాటు కర్ణాటక రాష్ట్రంలో నానాటికి నీటిసమస్య పెరిగిపోతున్నది. నీటి ఎద్దడి కారణంగా ఇప్పటికే స్కూళ్లు, కోచింగ్‌సెంటర్లు మూసివేసి ఆన్‌లైన్ విధానంలో క్లాసులు నిర్వహిస్తున్నారు. బెంగుళూరులో నీటిని కార్లు కడగటానికి గార్డెనింగ్‌కు నిర్మాణ పనుల క్యూరింగ్‌కు, వాటర్ ఫౌంటెన్లకు రోడ్ల నిర్మాణంకు ఉపయోగించకూడదని నిషేధం విధించింది. ఒకవేళ ఎవరైనా నిషేధంను ఉల్లంఘిస్తే ఐదువేల రూపాయల జరిమాను ప్రకటించింది. బెంగుళూరులో వేలాది బోర్‌వెల్స్ ఎండిపోయాయి. ●

# ‘న్యాయ’ రాజకీయం!

పశ్చిమబెంగాల్

**ఎ.వి.వి ప్రసాద్**

ఒక రాజకీయ నాయకుడు పార్టీ మారితే అది ఆశ్చర్యపో వలసిన విషయమేమీ కాదు. కానీ సమాజంలో ‘మూడవ పిల్లర్’గాఉండే న్యాయవ్యవస్థకు చెందిన ఒకఉన్నత స్థాయి వ్యక్తి హఠాత్తుగా రాజకీయా ల్లోకి ప్రవేశిస్తే? అది సంచలనమేకాదు, అనేక అనుమానాలు కూడా కలిగిస్తుంది. కోల్‌కతాలో అభిజిత్ గంగోపాధ్యాయ్ అనే హైకోర్టుజడ్జిరెండు రోజుల క్రితం తన భవిష్యత్ దిశను మార్చుకుం టూ తీసుకొన్న చర్య దేశం యావత్తు ఆయనపై దృష్టిని కేంద్రీకరించేట్లు చేసింది.గతమంగళవారం ఆయన పదవికి రాజీనామా చేసి,తర్వాత రెండు రోజుల్లోనే గురువారం (7,మార్చి) బిజెపిలో చేరా రు. రాజీనామా చేయడం, ఓ రాజకీయ పార్టీలో చేరడం ఆయన వ్యక్తిగత విషయమే కావొచ్చు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ఇచ్చిన కొన్ని తీర్పులు రాజకీయంగా వివాదస్పదం కావ డంతో, ఇప్పుడు చేసిన రాజకీయ అరంగేట్రం అందరికి ఆశ్చర్యం కలిగించింది. రాజకీయ పార్టీ లలో అవినీతిపరులు ఎక్కువనీ,ముఖ్యంగా పశ్చి మ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌లో అవినీతి మరింత ఎక్కువనీ ఆయన అభిప్రాయం. గతంలో వివిధ కేసులకు సంబం ధించి ఆయన ఇచ్చినతీర్పులు కూడాఅటువంటివే. టిఎంసికి వ్యతిరేకంగా తాను ఎంత పోరాటమైనా చేస్తానని రెండు నెలలక్రితం ఒక సందర్భం లో అన్నప్పుడే ఆయన కదలికలపై చాలామందికి అనుమానం కలిగింది. ప్రధాని మోడీని ప్రశంసి స్తూ కొన్నిసమావేశాలలో ఆయన చేసినవ్యాఖ్యలు అటువంటి అనుమానాలకు బలం చేకూర్చాయి. అంతలోనే ఆయన రాజీనామా చేయడం, బిజెపి లో చేరడం కూడా జరిగిపోయాయి. ఉపాధ్యాయ భర్తీ కుంభకోణంపై గతంలో ఆయన ఇచ్చినతీర్పు చాలా సంచలనం కలిగించింది. ఆ తరువాత కూడా ఆ మూసలోనేఆయన మరికొన్ని తీర్పులు ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్‌ను, ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఇరుకున పెట్టే విధంగా ఆయన చేస్తున్నవ్యాఖ్యలతో ఏం జరగబోతున్నదో అంద రూ గ్రహించినా, ఇంత త్వరగా పదవి నుంచి తప్పుకొని బిజెపిలో చేరతారని ఎవరూ అనుకోలే దనే చెప్పాలి. జస్టిస్ గంగోపాధ్యాయ కోల్‌కతా హైకోర్టులో 2018 మే 2న అడిషనల్ జడ్జిగా చేరారు. తర్వాత రెండేళ్లకే పర్మినెంట్ జడ్జిగా ఆయన పదోన్నతి పొందారు.ఆయన ఇచ్చే తీర్పు లు తరచుగా వివాస్పదమైనా, ధైర్యంగా తీర్పులు చెబుతారనే పేరుండడంతో, ‘రాజకీయ ఆశ్రయం’ రక్షాకవచంగా ఉంటుందని ఆయన భావించిఉండ వచ్చుననుకొంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్‌లో ‘రెండోబాస్’గా ఉన్న అభిషేక్ బెనర్జీతోగలతగాదా వల్లనే అభిజిత్ రాజకీయాలలోకి వచ్చి ఉంటారని కూడా పలువురు భావిస్తున్నారు. మరో ఇద్దరు అరెస్టయితే టిఎంసియే ఇక ఉండదని అభిజిత్



అభిజిత్ గంగోపాధ్యాయ

తరచుగా వ్యాఖ్యానించడం అందుకేననీ,వ్యక్తిగతభద్రత పెంచుకొనడానికే రాజకీ యాల్లోకి వచ్చారనీ వారు పేర్కొంటున్నారు. జస్టిస్ అభిజిత్ ఇచ్చిన తీర్పుల వల్ల గతంలో పలువురు టిఎంసి నేతలు అరెస్టవ డంతో ఒక జడ్జిగా ఆయ నకు తగినంత భద్రత ఉన్నా, ప్రమాదం ఎదురవ బోతుందనే అనుమానం కూడాఉంది. తృణమూ ల్ సర్కార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సం బంధించి 14 ఉదంతాల్లో సిబిఐ దర్యాప్తునకు ఆయన ఆదేశించడంతో ‘రాజకీయ శత్రువులు’ అధికంగా ఉండడంలో ఆశ్చర్యంలేకపోయినా, ఆయనే రాజకీయాల్లోకి ప్రవేశించడం అందరికి ఆశ్చర్యంకలిగిస్తోంది.ముల్లును ముల్లుతోనే తీయా లనే విధానం ఆయనలో ఎక్కువగా కనిపిస్తోంది. ఆయన ఉత్తర్వులకారణంగానే,2022లో ఉన్నత విద్యాశాఖమంత్రిగా ఉన్న పార్థా ఛటర్జీతోపాటు మరికొందరు అరెస్టయ్యారని చెప్పుకొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో తాను ముందుటానని ప్రకటించిన అభిజిత్ సొంతంగా ఉద్యమం నడిపితే బాగుండేదని కూడా కొందరు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.గతంలో అటు వంటి ఉద్యమాలు నడిపిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల తర్వాత అధికారంలోకి వచ్చి ఎలా మారారో అందరూ చూస్తూనే ఉన్నారు గనుక అభిజిత్ కూడా అదేదారిలో వెళ్తారని వారు అను కున్నారు.కానీ ఆయనసొంత ఉద్యమమో, సంస్థ నో నడపడంగాక ఏకంగా బిజెపిలో చేరడంతో ఆయనచాలా వ్యూహాత్మకంగానే ముందుకు వెళ్తు న్నారని కూడా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చాలా అత్యున్నతస్థానంలో ఉన్న అభిజిత్ రాజ కీయాల్లోకివచ్చి ఎన్నికలలో పోటీచేస్తే దానిప్రభా వం ఇతరులపై అధికంగానేపడే అవకాశం ఉంది. గతంలో జస్టిస్‌రంగనాథ్ మిశ్రా,జస్టిస్‌కోకాసుబ్బా రావు,జస్టిస్ ఫాతిమా, జస్టిస్ రంజన్ గొగొయ్ వంటి కొందరు కీలక వ్యక్తులు కూడా రాజకీయ ప్రవేశం చేసినా,వారు ఇలా పదవిని మధ్యలోనే వదిలిరాలేదు. తాము అధిష్టించిన పదవులలో రిటైర్ అయిన తర్వాత, కాలక్షేపంగా రాజకీయ ప్రవేశంచేసినావారు ఎక్కువ ప్రభావం చూప లేదు. కానీ అభిజిత్ ఇంకా కొంత సర్వీసు ఉండ గానే దానిని త్యజించి రాజకీయాలలోకి రావడం తో ఆయనపై ఎలాంటిఒత్తిడులు పనిచేసి ఉంటా యనే కోణంనుంచి కూడా పలువురు ఆలోచిస్తు న్నారు. జడ్జిల వంటి రాజ్యాంగ పదవులనధిష్టిం చినవారు ఎన్నోఆధికారిక రహస్యాలను గోప్యంగా ఉంచవలసి ఉంటుంది. అందువల్ల వారు రాజకీ యాలలోకి రాకుండా ఉండడమే మంచిదని పలు వురు నిపుణులు అంటున్నారు. అభిజిత్ వంటి వారు రాజకీయపదవులు పొంది అధికారంలోకి వస్తే దాని ప్రభావం న్యాయవ్యవస్థపై ఏవిధంగా ఉంటుందనే అంశం కూడా చర్చనీయాంశమవు తోంది. రాజ్యాంగ పదవి, రాజకీయ పదవి ఏది లాభసాటిగా ఉంటుందనేవిషయం పక్కన పెడితే, ఏది ఎక్కువ ప్రభావం చూపుతుందనేది ఆలోచిం చవలసి ఉంది. ఆయన లోక్‌సభకు తమ్లుక్ లేదా తూర్పు మిద్నపూర్ నుంచి బిజెపి తరపున పోటీ చేయవచ్చునని కూడా తెలుస్తోం ది. అదే నిజమైతే రానున్న ఎన్నికల్లో మమత ప్రభుత్వానికి గడ్డు పరిస్థితి ఎదురవుతుందనే అంతా భావిస్తున్నారు. మమతా బెనర్జీ పార్టీకి చెందిన పలువురు నేతలు ఇప్పటికే అరెస్ట య్యారు. అభిజిత్ ప్రచారంలోకి దిగితే చాలా మంది రంగులే బయటపడవచ్చు. ●

# ఎన్నికలకు ‘కన్సర్వేటివ్’ ఉక్కుమహిళ గుడ్‌బై!

బ్రిటన్

**గన్ని మోహన్**

బ్రిటన్ రాజకీయాల్లో ఆమె పేరు తెలియనివారుండరు. ఆమె తీసుకునే సంక్లిష్ట నిర్ణయాలు కొంత మందికి రుచించకపోయినా మద్దతి వ్వక తప్పని అనివార్యపరిస్థితులను సైతం ఆమెసృష్టించే శక్తిమంతురాలు. అత్యంత కీలకమైన సమయంలో బ్రెగ్జిట్ ఒప్పం దాలను అమలుచేయాల్సిన తరుణంలో ఆమె బ్రిటన్ ప్రధానిగా వచ్చారు.ఉన్నట్టుండి ఒక్కసా రిగాతాను క్రియాశీలక రాజకీయాల నుంచి నిష్క్ర మించదలుచుకున్నానని, వచ్చే ఎన్నికల్లో తాను పోటీచేయబోవడంలేదని కన్సర్వేటివ్ పార్టీ ఎంపి వెల్లడించడం బ్రిటన్ రాజకీయాలను ఒక్కకుదుపు కుదిపింది.బ్రిటన్ పార్లమెంటు హౌస్ ఆఫ్ కామ న్స్‌కు 27 ఏళ్లపాటు కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగిన ఆమె ఒక్కసారిగా రాజకీయాలనుంచి నిష్క్రమిస్తున్నట్లుచేసిన ప్రకటన ఎవ్వరికీ అంతు బట్టడంలేదు.ఇలా అత్యవసర నిర్ణయాలకు దారి తీసిన పరిస్థితులు ఏమిటి? థెరిస్సామేకు ఒత్తిళ్లు అధికం అయ్యాయా? ఎవరి ఒత్తిడితో ఆమె ఈ నిష్క్రమణ నిర్ణయం తీసుకున్నారన్నది ఇప్పుడు బ్రిటన్ రాజకీయాల్లో ప్రధాన చర్చగానడుస్తోంది. 1997 నుంచి ఏడు పర్యాయాలు అధికార కన్స ర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగుతూ వచ్చిన ఆమె మార్గరెట్ థాచర్ తర్వాత బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో మహిళగా రికార్డు నెలకొల్పారు. 2016 సంవత్సరం జూన్‌లో జరిగిన రెఫరెండమ్ నేపథ్యంలో కుదిరిన బ్రెగ్జిట్ ఒప్పందాన్ని పార్లమెంటు తిరస్కరించడంతో అప్పటినుంచి బ్రిటన్ రాజకీయాలే మారిపోయా యి. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నా తన మద్దతు ప్రస్తుత ప్రధాని రిషిసునక్‌కు కొనసాగు తుందని ఆమె స్పష్టంచేసారు.2016నుంచి2019 వరకూ ప్రధానిగా పనిచేసిన మెయిడెన్‌హెడ్ నియోజకవర్గ ఎంపి థెరిస్సా మొక్కవోని ధైర్యం తో ముందుకు నడిచిన మహిళగా పేరుంది. బ్రిటన్ ఐరన్‌లేడీగా పేరుతెచ్చుకున్నారు. 1997 నుంచి బెర్క్‌షైర్ ఎంపిగా కొనసాగుతూవచ్చారు. పదవినుంచి వైదొలిగినా తాను బ్యాక్ బెంచ్ మహిళగానే ఉంటానని అందుకు బాధపడాల్సిన అవసరం లేదని వెల్లడించారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా ఆమె తన కార్యాచరణను ప్రారంభించారు.వీటిపై మరింతగా కష్టపడి పనిచేసేందుకు ఎంపిగా తన సమయం వినియోగించలేకపోతున్నానని అందు వల్లనే వైదొలగడం సరైన నిర్ణయమని భావించి నట్లు వెల్లడించారు.2010నుంచి 2016 వరకూ డేవిడ్ కేమరూన్ కేబినెట్‌లో అంతర్గత వ్యవహా రాల మంత్రిగాకూడా పనిచేసారు.కేమరూన్‌యూ రోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వేరుపడా లన్న రిఫరెండమ్ ఫలితాలతో రాజీపడలేక2016 లో రాజీనామా తర్వాత నెలరోజులకే ఉక్కు మహిళగా పేరుతెచ్చుకున్న థెరిస్సామే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సంక్లిష్ట మైన బ్రెగ్జిట్ తీర్మానం ఆమోదింపచేసుకునేందు కు ఎనలేని కృషిచేసారు. తీరా హౌస్‌ఆఫ్ కామన్స్ లో తీర్మానం ఆమోదం పొందకపోవడం వల్లనే ఆమె రాజీనామా చేసి హుందాగా దిగిపోయారు.




థెరిస్సామే

1986నుంచి1994వరకూ డర్బ్ఫోర్డ్ వార్డుకు ఎన్నికయ్యారు. 1992లో పోటీచేసినా విజయవంతం కాలేదు. అయినా కూడా పట్టువీడకుండా మెయిడెన్‌హెడ్ నియోజక వర్గం నుంచే పోటీచేసి గెలిచారు. 1997నుంచి అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. షాడో కేబినెట్‌లో కొనసాగారు. విద్య, ఉపాధి, రవాణ పోర్టుఫోలియోల్లో విశేష కృషిచేసి ప్రభు త్వానికి సమగ్ర నివేదిక లివ్వడంలో కీలకపాత్ర పోషించారు. 2002లో ఏకంగా కన్సర్వేటివ్ పార్టీకి తొలి ఛైర్‌పర్సన్‌గా ఎంపికయ్యారు. ఆ తర్వాత నుంచి కూడా 2003,2004 సంవత్స రాల్లోకూడా పర్యావరణం, రవాణా, హోంశాఖ, కుటుంబ సంక్షేమం వంటి వాటికిషాడో మంత్రి గానే వ్యవహరించారు. మహిళల సమానత్వశాఖ లో కూడా ఆమె 2007వరకూ కొనసాగారు. 2010లో అత్యంత కీలకమైన హోంశాఖ మంత్రి గా బాధ్యతలు చేపట్టి మహిళల సమానత్వ హక్కుల శాఖనుసైతం నిర్వహించారు. గడచిన 60 ఏళ్లలో సుదీర్ఘకాలం హోంశాఖలోకొనసాగిన మహిళా మంత్రిగా ఆమెకు పేరుంది. లేబర్‌పార్టీ ప్రభుత్వాల్లో చేసిన చట్టాలను సవరించారు. యాంటిసోషల్ బిహేవియర్ చట్టాన్ని పునఃసమీక్ష కు ఆమోదించారు. ఔషధాల దుర్వినియోగం, డ్రగ్స్ దుర్వినియోగంపై ఉన్న సలహా మండలి లో గంజాయి సాగును తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే పెరుగుతున్న అక్రమ వలసలను కట్టడి చేసేందుకు థెరిస్సా ఎంతో కృషిచేసారు. ఐరోపా యేతర దేశాలేకాకుండా ఈయూ సభ్యదేశాల నుంచి కూడా బ్రిటన్‌కు వలసలు ఒక్కసారిగా పెరిగాయి. 43వేలకు తక్కువ ఉండే వలసలు ఒక్కసారిగా 2.51 లక్షలకు పెరగడంతో థెరిస్సా తన ఫోకస్‌ను పెంచి లక్షకు మించకుండా కట్టడి చేసారు. అలాగే తప్పనిసరిగా శరణార్థుల కోటా ఉండాలన్న యూరోపియన్ యూనియన్ ప్రతిపా దనను నిష్కర్షగా తిరస్కరించారు. ఎన్నో కీలక మైన నిర్ణయాలను అలవోకగా అమలు చేసిన ఉక్కుమహిళ ఇప్పుడు హఠాత్తుగా తానుక్రియా శీలక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని, వచ్చే ఎన్నికల్లో పోటీచేయబోనని ప్రకటించడం వెంటాడుతున్న వయోభారమా? లేక అంతకు మించిన పార్టీలో వచ్చిన ముసలమా అన్నదే అంతుబట్టకుండా ఉంది. ఇప్పటికే 60 మంది ఎంపిలు వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఇప్పు డు మాజీ ప్రధానితోపాటు మాజీకేబినెట్ మంత్రు లు బెన్‌వాలెస్, సాజిద్ జావిద్, డొమినిక్‌రాబ్, క్వాసి క్వార్టెంగ్‌లు కూడా గుడ్‌బై బాటలోనే కొన సాగుతున్నట్లు తెలుస్తోంది. ఎంతయినా బ్రెగ్జిట్ పరిణామాల తర్వాత బ్రిటన్‌లో రాజకీయాలు కూడా శరవేగంగా మారిపోయాయి. డేవిడ్ కామె రూన్ నిష్క్రమణ తర్వాత నుంచే శరవేగంగా మార్పులు సంభవించాయి. మొత్తంగా చూస్తే ఇప్పుడు బ్రిటన్‌లో సుదీర్ఘకాలం పాలించిన కన్స ర్వేటివ్ పార్టీ ఎంపిలు ఇలా ఒక్కొక్కరుగా ఎన్ని కల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడాన్ని చూస్తే టోరీలకు చీకటిభవిష్యత్తు తప్పదన్న సంకేతాలను పంపిస్తున్నాయి. ●

# రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**బొల్లిముంత సాంబశివరావు**

మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిం చాలని ఇంకా అనేక డిమాండ్లతో 2021లో దేశవ్యాప్తంగా 18నెలల పాటుసాగిన రైతాంగ ఉద్యమం కేంద్ర ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టించింది. ఢిల్లీ,హర్యానా సరిహద్దుల్లో కదంతొక్కిన రైతాంగం కేంద్ర ప్రభుత్వ పాలననే స్తంభింప చేసింది. ఈ ఉద్యమంలో 700 దాకా రైతులు ప్రాణ త్యాగం చేశారు, వేలాదిమంది రైతులు పోలీసు నిర్బంధా నికి గురై అరెస్టులు, అక్రమ కేసులకు గురైయ్యారు. నిర్బం ధానికి భయపడకుండా సాగిన రైతాంగ ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం లొంగక తప్పలేదు. మూడు వ్యవసాయ చట్టాల ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, పార్లమెంట్‌లో వాటిని ఉపసంహరించుకుంది. రైతుల ప్రధాన డిమాండ్ అయిన పంటల మద్దతు ధరల చట్టబద్ధత విషయం పరిశీలించేం దుకు కమిటీని ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. రైతాంగ ఉద్యమానికి భయపడి మూడు వ్యవసాయ చట్టాలను ఉప సంహరించుకున్నా దొడ్డిదారిన కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు జరుపుతూనే ఉంది. మద్దతు ధరలకు చట్టబద్ధత గురించి కమిషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి సంవత్సరాలు గడిచినా దాని ఊసే ఎత్తలేదు.చట్టబద్ధత గురించి రైతాంగం దాన్ని సాధించుకునేందుకు తిరిగి ఉద్యమబాట పట్టక తప్ప లేదు.ఈ మేరకు కార్యాచరణ ప్రకటించి కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలియజేశారు. రైతు సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నిర్ణయం ప్రకారం రైతాంగఆందోళన ప్రారంభించారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల వద్దకు రెండు రాష్ట్రాలకు చెందిన రైతాంగం వేలాది ట్రాక్టర్లతో ముందుకు సాగారు. రైతులను అడ్డుకునేందుకు వేలాది మంది పోలీసులను హర్యానా ప్రభుత్వం సరిహద్దుల వద్దకు పంపింది. రైతుల ఉద్యమ నేపథ్యంలో కేంద్రం కుట్ర పూరితమైన ప్రకటన చేసింది. పప్పు ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి వంటి వైవిధ్య పంటలు పండిస్తే ప్రభుత్వరంగ సంస్థ లు ఐదు సంవత్సరాల వరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఇది చట్టబద్ధత అంశాన్ని మరుగు పర్చటమే. పైన పేర్కొన్న పంటలకు కేంద్రం మద్దతు ధర లను ప్రకటించినప్పుడు ప్రభుత్వరంగ సంస్థలు ఆ పంటను కొనుగోలు చేయాలి గదా!అలా ఎందుకు చేయలేదు. వాటిని ఇప్పటికే పండిస్తున్నారు గదా!దీన్ని గమనిస్తే మద్దతు ధరల పేరుతో రైతులను మభ్యపెట్టడమే గదా! ప్రభుత్వం కొంటా మన్న పంటను కూడా కొంటుందన్న గ్యారంటీ ఏమిటీ? వీటిని తప్ప మిగతా పంటలను కొనుగోలు చేయమని చెప్ప టమే గదా!ఏ పంట కూడా చట్టబద్దత కల్పిస్తామన్న హామీ ఎందుకు ఇవ్వటంలేదు. అందుకే ప్రభుత్వ ప్రతిపాదనను రైతు సంఘాలు వ్యతిరేకించాయి. వ్యవసాయ నిపుణుల పేరుతో కొందరు ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నారు. 1960 కాలంలో దేశం తీవ్ర ఆహారధాన్యాల కొరత ఎదుర్కొంటున్న సమయంలో ఉత్పత్తులను పెంచటానికి ఎంఎస్‌పీ ప్రకటించ వలసి వచ్చిందని, ఇప్పుడు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి ఎగుమతి చేసే స్థాయికి దేశం చేరిందని, అందువల్ల కనీస మద్దతు ధరలు చట్ట బద్ధత చేయాల్సిన అవసరం లేదని, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద సేకరించాల్సిన దానికన్నా ఎక్కువ సేకరణ జరుగుతున్నదని, దేశంలో ఆహారధాన్యాలకు నిల్వకు, అందుకు తగ్గ సౌకర్యాలు లేకపోవటం వలన పెద్ద మొత్తం లో ధాన్యం వృధాఅవుతున్నదని వారు మాట్లాడుతున్నారు. రైతుల నుంచి ధాన్యసేకరణ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ రైతు వ్యతిరేక వైఖరిని ప్రదర్శి స్తున్నారు. ధాన్య నిల్వకు కావాల్సిన ఏర్పాటు అనేది ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యత నిర్వహణలో విఫలమైన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించకుండా రైతల నుంచి ధాన్య సేకరణను ఈ కుహనా మేధావులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఆకలి కేకలు వీరికి కనిపించటం లేదు. వినిపించ డం లేదు. విదేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతులు ఎందుకు జరుగుతున్నాయో చెప్పటానికి వీరినోరు మూగపో



తున్నది. అసలు ప్రభుత్వమద్దతు ధరల నిర్ణయమే వంచన పూరితమైంది. సేద్యపు ఖర్చు అంటే, అందుకు బ్యాంకులు ఇచ్చే 25 వేలనే ప్రామాణికంగా తీసుకున్నది. ఈ ప్రామాణి కం రైతులకు నష్టదాయకమైంది. సేద్యపు ఖర్చుల్లోకుటుంబ శ్రమ, భూమి అద్దె, అప్పులకు వడ్డీలు కలసి ఉంటాయి. కాని ప్రభుత్వం అలా సేద్యపు ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రకటించే మద్దతు ధరలు రైతులను నష్టదా యకంగాను, బడా వ్యాపారులకు లాభసాటిగా మారింది. ఇలా ప్రకటించే ధరలకు కూడా చట్టబద్ధత లేకపోవడం వల్ల వ్యాపారులు పంటల ధరలను తమ ఇష్టానుసారంగా ప్రకటి స్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరల మోసాన్ని గ్రహించిన రైతాంగం న్యాయమైన మద్దతు ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరటం న్యాయమైనది. దీన్ని ప్రజ లు గుర్తించి మద్దతు ఇవ్వాలి.మద్దతుధరలకుచట్టబద్ధత కల్పిస్తే తన ఇష్టులైన బడావ్యాపారుల లాభాలు తగ్గుతాయనిఅందు కు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. పంటకు చట్టబద్ధత కల్పిస్తే ఆహార ధాన్యాల ధరలు పెరిగి వినియోగదారులపై భారం పడుతుందని కుహనా మేధావులు చెబుతున్నారు. పంటకు న్యాయమైన ధరలు లభించక రైతులు నష్టపోతుం టే, వినియోగదారులు అధిక ధరలకు ఎందుకు కొనుగోలు చేయాల్సి వస్తున్నది. బడా వ్యాపారులు రైతులను, విని యోగదారులను దోచుకుంటున్నారు. రైతుల పంటకు చట్ట బద్ధత కల్పిస్తే ధరలు పెరగవు, సేద్యానికి కావల్సిన వాటి ధరలు తగ్గిస్తే ఉత్పత్తి ఖర్చులు తగ్గిమార్కెట్లో వినియోగదా రులకు అవసరమైన ధరలకే ఆహార ధాన్యాలు లభిస్తాయి. బడా పారిశ్రామిక వేత్తలకు లక్షలు కోట్లు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీలు పెంచితే ధరలు పెరగాల్సిన అవసరం ఉండదు. ఈ వాస్తవాన్ని కుహనా మేధావులు ఎందుకు గుర్తించరు. ప్రసుత్తం మద్దతు ధర లకు కూడా పది శాతం మంది రైతులు మాత్రమే పంటను అమ్ముకోగలుగుతున్నారని వ్యవసాయ ఉత్పత్తుల ధరల మాజీ ఛైర్మన్ అశోక్ గులాటీ ఇటీవల జర్నలిస్టు థావర్‌తో ‘దివైర్’ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. 23 పంటలకు చట్టపరంగా మద్దతు ధరలు అడుగుతున్నారని, అవి కేవలం వ్యవసాయ ఉత్పత్తిలో 22.8% మాత్రమేనని గులాటి పేర్కొన్నారు. 2022లో రైతులు పండించిన పంట కు గిట్టుబాటు ధరల లభించక వారికి 14లక్షల కోట్ల రూపా యల నష్టం వచ్చిందని ఒక రిపోర్టు చెబుతున్నది. పప్పుల ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి పంటల వైపు ఎక్కువగా మళ్లమని కేంద్ర ప్రభుత్వం రైతులకు చెప్ప టమంటే ఆహార ధాన్యాలను తమ దేశం నుంచి దిగుమతి చెసుకోమని అమెరికా చెప్పేదానికి కేంద్ర ప్రభుత్వం ఆమో దించటమే. మొక్కజొన్న, నూనె గింజల, పత్తి వంటి పంట సాగుకి రైతులు ఎందుకు వెనకాడుతున్నారో మంత్రి పీయూష్ గోయల్ చెప్పాలని, పప్పులు నూనె గింజలు అమ్మటం వలన రైతులకు ఎక్కువ లాభంవస్తే వరి గోధు మలు రైతులు ఎందుకు పండిస్తారని కేంద్రమంత్రుల చర్చ ల్లో పాల్గొన్న భారతీయ కిసాన్ యూనియన్ ఎక్తాఅధ్యక్షుడు జర్జిత్ సింగ్ డల్లె వాల్ మంత్రులను ప్రశ్నించాడు.గతంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా తమ కోర్కెల సాధన కోసం తిరిగి ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. రైతుల న్యాయ మైన డిమాండ్లు పరిష్కరించకుండా ఉద్యమ అణచివేతకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నది. పంజాబ్‌లోని రైతులు తమ ఢిల్లీ యాత్రను ప్రారంభించటంతో సరిహద్దుల్లో బల గాల మోహరింపుతో ఢిల్లీకి వెళ్లే రహదారులన్నీ వాహనాల తో నిండిపోయాయి.ఉద్యమాన్ని ముందుకుసాగనీయకుండా రోడ్లపై ముళ్ల కంచెలను,పెద్ద మేకులను నాటారు.రైతులు ముందుకు రాకుండా అడ్డు కోవటానికి హర్యానా పోలీసులు మూడుసార్లు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసుల దాడిలో శుభకరణ్ సింగ్( 22సం) అనే రైతు యువకుడు మరణించాడు. పలువురు రైతుల వీపులు చిట్లి గాయాలతో ఎర్రబారాయి. మమ్మలను ఢిల్లీ వెళ్లనీయకపోతే రాజకీయ నాయకులను గ్రామాలకు రానీయమని రైతులు రైతుసంఘా ల నాయకులు హెచ్చరికలు చేశారు. యువరైతు మరణం, పలువురు రైతుల గాయాలతో పరిస్థితి ఉధృతంగా మార టంతో మరోసారి చర్చలకు కేంద్ర ప్రభుత్వం రైతులను ఆహ్వానించింది. కేంద్రప్రభుత్వం చర్చలపేరుతో కాలయాపన చేస్తూ రైతుల ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలనేప్రయత్నం చేస్తున్నది. ఇంతకు ముందు ఇలానే చేసింది. ●

# అరుణాచల్‌కు వస్తే మోడీ గ్యారంటీ ఏమిటో తెలిసేది!

## రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విసుర్లు

**ఇటానగర్, మార్చి 9:** ఎన్డీయేప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి 20 ఏళ్లు పట్టేదని ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవాచేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలుచేసిన ప్రధాని అనంతరం రాజధాని ఇటానగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో మన వాణిజ్య పర్యాటక తదితర సంబంధాలకు ఈశాన్య భారత దేశం బలిమైన లింకుగా మారబోతున్నదని ప్రధానిచెప్పారు. ఇవాళ అక్కడ 55,600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందన్నారు. ఒకసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తే ఒకాయనకు మోడీ గ్యారంటీ ఏమిటో స్పష్టంగా అర్థం అవుతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని వ్యాఖ్యలు చేసారు. మోడీ గ్యారంటీ ఎలా పనిచేస్తోందో యావత్ ఈశాన్య భారత్‌దేశం చూస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. మేం దేశం అభివృద్ధికోసం పనిచేస్తుంటే ప్రతిపక్ష కూటమి మాపై దాడులుచేస్తోందని ప్రధాని విమర్శించారు. అరుణాచల్ పర్యటనలో భాగంగానే అదిపెద్ద టన్నెల్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో చేయలేని పనులను తాను ఐదేళ్లలో చేసి చూపించా




నన్నారు. ఎన్నికల్లో విజయం కోసం పనిచేయనని, ప్రజలకోసం మాత్రమే పనిచేస్తానని అన్నారు. యుపిఎ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఈశాన్యరాష్ట్రాల్లో నేడు అభివృద్ధికోసమే 55వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసామన్నారు. అష్టలక్ష్మీపథకం ద్వారా ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధిచేయడమే నా లక్ష్యమని, పర్యాటకరంగం పరంగా దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఈశాన్యరాష్ట్రాలకు ఎంతో ధృఢమైన సంబంధాలున్నాయని పర్యాటకరంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాలు గెలవడం కూడా సాధ్యమేనని మోడీ మరోసారి గుర్తుచేసారు. అంతకు ముందు మోడీ అసోంలోని కజిరంగా నేషనల్ పార్కులో పర్యటించారు. ఏనుగుపై సవారీచేసారు. నేషనల్ పార్కులో తిరుగుతూ కొద్ది సమయం అక్కడే గడిపారు.

# 'న్యాయానికి మొదటి అడుగు' కులగణన

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**పాట్నా, మార్చి 9:** దేశంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే హామీలన్నీ నెరవేరుతాయని రాహుల్‌గాంధీ శనివారం అన్నారు. బీహార్ కుల గణనను దేశానికి 'ఎక్స్ రే'గా అభివర్ణించారు. పేదలు ఎవరని మనం ఎప్పుడైనా ఆలోచించామా? ఎంతమంది పేదలు ఉన్నారు. వారంతా ఏ స్థితిలో ఉన్నారు. వీటన్నింటిని తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. బీహార్‌లో నిర్వహించిన కుల గణనలో 88శాతం మంది పేదలు (దళిత, గిరి



జన, వెనుకబడిన వర్గాలు) ఉన్నట్లు తెలిసిందని రాహుల్‌గాంధీ వెల్లడించారు. బీహార్ కులగణన నివేదిక కేవలం చిన్న సంగ్రహావలోకనమే అని రాహుల్‌గాంధీ అన్నారు. కాబట్టి 'క్యాస్ట్ కౌంటింగ్, ఎకనామిక్ మ్యాపింగ్' అవసరమని, దీని ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని నిర్మూలిస్తామని ఆయన అన్నారు. దీని ద్వారా రిజర్వేషన్‌లు, హక్కులు వంటి వాటిని ప్రతి ఒక్కరికి కల్పించడానికి వీలుంటుందని అన్నారు. ఈ కులగణన మిమ్మల్లిని కష్టాల చీకట్లోంచి వెలుగువైపు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని, ఇది 'న్యాయానికి మొదటి అడుగు' అని రాహుల్‌గాంధీ పేర్కొ న్నారు. అంతేకాకుండా సాధారణ కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చిన యువత కూడా తమ సొంత వ్యాపారాలను ప్రారంభించేందుకు వీలుగా వారిలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక కార్పస్‌ను రూపొందిస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్‌కు మరో షాక్.. బిజెపిలో చేరిన కేంద్ర మాజీ మంత్రి

**భోపాల్, మార్చి 9:**కాంగ్రెస్‌కు మరోషాక్ తగిలింది. మధ్యప్రదేశ్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి సురేశ్ పచౌరీ బిజెపిలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పాటు ఎంపీ గజేంద్ర సింగ్ రాజ్‌ఖేడి కూడా బిజెపిలో చేరారు. చేరిక అనంతరం సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'దేశానికి నా వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టా. కుల,వర్గ భేదాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యం. కానీ గత కొన్నిరోజులుగా కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా లేవు. బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను తిరస్కరించడానికి పార్టీ ఉపయోగించిన భాష ఎంతో నిరాశపరించింది. అసలు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరించాల్సి న అవసరం ఏంటి? కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి' అని విమర్శించారు. గాంధీల కుటుంబానికి సురేశ్ పచౌరీ సన్నిహితుడు. కాంగ్రెస్ హయాంలో ఆయనకేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. నాలుగుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. సురేశ్ పచౌరీ బిజెపిలో చేరడంపై శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ నాయకత్వంతో ఆపార్టీ నేతలు విసిగిపోయారు. హస్తంపార్టీ అంతరించే దశకు చేరుకుంది. దాన్ని పూర్తిగా నాశనం చేసిన తర్వాతే రాహుల్ గాంధీ ఊపిరి పీల్చుకునేలా ఉన్నారు' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ మాజీఎమ్మెల్యేలు సంజయ్‌శుక్లా, విశాల్ పటేల్, అర్జున్ పాలియా, రాష్ట్ర ఎన్‌ఎస్‌యుఐ మాజీ అధ్యక్షుడు అతుల్ శర్మ, భోపాల్ కాంగ్రెస్ శాఖ మాజీ అధ్యక్షుడు కైలాష్ శర్మ మరికొందరు బిజెపిలో చేరనున్నట్లు తెలుస్తోంది.

# రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో సినీ నిర్మాత అరెస్టు

**చెన్నై, మార్చి 9:** అంతర్జాతీయ డ్రగ్స్ దంతాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్టు చేసినట్లు ఎన్‌సీబీ అధికారులు శనివారం వెల్లడించారు. దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపిట్టి అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను ఛేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకు




న్నారు. వారి నుంచి 50కిలోల సూడో ఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలకసూత్రధారిగా గుర్తించిన పోలీసులు అతడికోసం గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపులో తీసుకున్నట్లు ఎన్‌సీబీ అధికారులు ఇవాళ వెల్లడించారు.కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. హెల్త్ మిక్స్‌పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500కిలోల సూడో ఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.దాని విలువ అంతర్జాతయా మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు.

# హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రిసార్ట్‌లకు చేరిన 11 మంది ఎమ్మెల్యేలు


**సిమ్లా, మార్చి 9:** ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా తలెత్తిన రాజకీయ సంక్షోభం హిమాచల్ ప్రదేశ్‌లో మరింత ముదురుతోంది. కాంగ్రెస్ హై కమాండ్ రంగంలోకి దిగి రంగంలోకి దిగి పరిస్థితిని చక్కబెట్టే ప్రయత్నాలు చేసినా అవి ఆగడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉన్న ఒకే ఒక్క రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోలేక బిజెపికి అప్పంగించేసిన తరుణంలో త్వరలోనే ఆ రాష్ట్రంలో అధికారం కూడా బిజెపి వశం కానుందనే ఊహాగానాలు నెలకొన్నాయి. ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి మద్దతుగా క్రాస్ ఓటింగ్ చేసిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సహా మొత్తం 11 మంది ప్రస్తుతం బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లోని రిసార్టులకు వెళ్లడం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్ హిమాచల్‌ప్రదేశ్ నుంచి కాంగ్రెస్ పార్టీ బరిలో ఉంచిన అభిషేక్ మను సింఘ్వి కాకుండా బిజెపి నిలిపిన హర్ష్ మహాజన్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు



ఎమ్మెల్యేలు, బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు ఓటు వేశారు. అయితే ఇప్పుడు ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. దీంతో హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతుగా ఉన్నట్లు వార్తలు రావడం పెను దుమారానికి కారణం అయింది. తాజాగా ఆ ఆరుగురు శాసనసభ సభ్యులతోపాటుమరో ఐదు గురు ఎమ్మెల్యేలు శనివారం ఉత్తరాఖం డ్‌లోని రిషికేష్ సమీపంలో ఉన్న ఓ రిసార్టుకు వెళ్లడంతో హిమాచల్ ప్రదేశ్‌లోని సుఖ్వీం దర్‌సింగ్ సుఖు ప్రభుత్వం కూలిపోనుందని వార్తలు గుప్పుమంటున్నాయి. వీరికి మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా కలిసి వారంతా బిజెపిలో చేరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో త్వరలోనే హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయి ఆ స్థానంలో బిజెపి సర్కార్ కొలువుదీరే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక హిమాచల్ ప్రదేశ్ బడ్జెట్‌పై ఓటింగ్‌కు దూరంగా ఉన్న ఆ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా, సుధీర్ శర్మ, దేవీందర్ కుమార్ భుత్తు, ఇందర్ దత్ లఖన్ పాల్, రవి ఠాకూర్, చైతన్యశర్మలను ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్‌సింగ్ పఠానియా సస్పెండ్ చేశారు. వీరితోపాటు మరో ముగ్గురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు హోషియార్ సింగ్, కెఎల్‌ఠాకూర్, ఆశిష్‌శర్మ ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు మద్దతుగా ఓటు వేశారు. బిజెపి హైకమాండ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ ఆరోపించారు. ఆరుగురు ఎమ్మెల్యేలు సొంత రాష్ట్రానికి తిరిగి రావాలని వారి కుటుంబ సభ్యులు కోరు కుంటున్నారని సుఖ్వీందర్ తెలిపారు. హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 68 స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉండగా బిజెపికి 25 మంది ఎమ్మె ల్యేలు, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు ముగ్గురు ఉన్నారు. మ్యాజిక్ ఫిగర్ 35 కాగా రాజ్యసభ ఎంపి అభ్యర్థి ఓడిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో బలంలేదని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

# కుటుంబ శ్రేయస్సుకోసమే పనిచేసిన కాంగ్రెస్, ఆర్జేడీలు


## సోనియా గాంధీ, లాలూ లక్ష్యాలివే: పాట్నాలో అమిత్‌షా



**పాట్నా,మార్చి 9:** కేంద్ర మంత్రి అమిత్ షా నేడు బీహార్‌లో పర్యటించారు. తమ బీజేపీ ప్రభుత్వమే ప్రజలకు మేలు చేస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్, ఆర్జేడీ అగ్రనాయకులు తమ కుటుంబాల ఎదుగుదల కోసమే పాటుపడ్డారని, పేదలకోసం ఏమీ చేయలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దుయ్యబట్టారు. ప్రధాని మోడీ బీజేపీ మాత్రమే పేదలకు మంచి చేయగలవన్నారు. శనివారం బీహార్‌లో పర్యటించిన ఆయన బీజేపీ ఓబీసీ మోర్చా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌లోని అగ్రనాయకులు ఎప్పుడూ వారి కుటుంబం కోసమే పని చేశారు. వెనబడిన వర్గాల పేరు చెప్పి.. లాలూతన జీవితమంతా కుటుంబం కోసమే పాటుపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధానిని చేయడం సోనియాగాంధీ ఏకైక లక్ష్యం. మరోవైపు లాలూజీ లక్ష్యం తన కుమారుడి తేజస్వీయాదవ్‌ను సీఎం చేయడం. పేదలకు మంచి చేయగలిగేది కేవలం మోడీ, బీజేపీ మాత్రమే. పేదల నుంచి భూమిని లాగేసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఒక మకిటీని ఏర్పాటు చేస్తుంది. లాలూ యాదవ్‌ను హెచ్చరించేందుకు ఇక్కడికి వచ్చాను.

మరోసారి ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ల్యాండ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటుంది. అని అమిత్‌షా అన్నారు. అలాగే సుదీర్ఘకాలం కాంగ్రెస్-ఆర్జేడీ రాష్ట్రంలో అధికారం ఉన్నప్పటికీ బీహార్ మాజీ సీఎం,దివంగత నేత కర్పూరీ ఠాకూర్‌ను గౌరవించలేదని విమర్శించారు. మోడీ ఆయనకు భారత రత్న పురస్కారం ప్రకటించారు.

# అరుణాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకి రాజీనామా



**ఇటానగర్, మార్చి 9:** అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి బిజెపిలో చేరడంతో అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఎఐసిసి కార్యాలయానికి పంపించారు. బిజెపిలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మారకుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు. ఈనెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బిజెపిలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకు ముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు.

# కమల్‌హసన్ పార్టీ డీఎంకే కూటమిలో చేరిక

**చెన్నై, మార్చి 9:** లోక్‌సభ ఎన్నికల వేళ ప్రముఖ నటుడు,రాజకీయ నాయకుడు కమల్ హాసన్ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడులోని అధికార డీఎంకే సారధ్యంలోని కూటమి కమల్ పార్టీ 'మక్కల్ నీధి మయ్యం' శనివారం నాడు చేరింది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎంకు ఒక సీటు కేటాయించనున్నారు. డీఎంకేతో సమావేశానంతరం కమల్‌హసన్ మాట్లాడుతూ, తమ పార్టీ కానీ, తాను కానీ ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అయితే కూటమి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. డీఎంకే కూటమితో చేరడం పదవుల కోసం కాదని, దేశం కోసమని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణాచలం మాట్లాడుతూ, ఎంఎన్‌ఎం పార్టీ ఈ ఎన్నికల్లో పోటీచేయడం లేదన్నారు. ప్రచారంలో పాల్గొంటామని చెప్పారు. కూటమిలో భాగంగా 2025లో రాజ్యసభలో ఎంఎన్‌ఎస్‌కు ఒక సీటు కేటాయింపు ఉంటుందని చెప్పారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

## బిఎస్పీ అధినేత్రి మాయావతి

**ఉత్తరప్రదేశ్,మార్చి9:** రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత్రి మాయావతి తేల్చిచెప్పేశారు. తమ పార్టీ పొత్తుతో వెళ్తుందని వస్తున్న వదంతులన్నీ అబద్ధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఎ ఫ్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఈ మేరకు మాయావతి పోస్ట్ చేశారు. రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలలో బీఎస్పీ తన సొంత బలంతో పోటీచేస్తుంది. ఇందుకోసం పార్టీ పూర్తి సన్నద్ధత, బలంతో ఉంది. ఇటువంటి పరిస్థితి



లో పొత్తులు, మూడవ ఫ్రంట్ ఏర్పాటు గురించి వస్తున్నవి తప్పుడు వార్తలు. ఇలాంటి వార్తలతో మీడియా తన విశ్వసనీయత కోల్పోకూడదు. ప్రజలు కూడా జాగ్రత్తగా గమనించాలి' అని తన రాసుకొచ్చాడు. ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రణాళికల గురించి మాయావతి పేర్కొంటూ 'ముఖ్యంగా యూపీ బీఎస్పీ ఒంటరిగా ఎన్నికలలో పోటీ చేస్తుండటంతో ఇతర పక్షాలు అసహనానికి గురవుతున్నాయి. అందుకే రోజూ రకరకాల పుకార్లు పుట్టిస్తూ ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే బహుజనవర్గాలు ప్రయోజాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేయాలని నిశ్చయమైంది అన్నారు.

# ధరలు పెంచబోమని మోడీ తన మేనిఫెస్టోలో చెపుతారా?

## కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సూటిప్రశ్నలు



**చెన్నై,మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఎల్పీజీ సిలిండర్‌ధరను రూ. 100 తగ్గిస్తూ కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే తమ పార్టీ అధికారంలోకి వస్తే ధరలు పెంచబోమని ప్రధాని మోడీ హామీ ఇవ్వాలని కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి చిదంబరం డిమాండ్ చేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశానికి ఐదు హామీలు ఇచ్చారు. వాటన్నింటినీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేరుస్తున్నట్లు చెన్నైలో సత్యమూర్తి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 30 లక్షల ఉద్యోగాలను భర్తీచేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికికాంగ్రెస్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రశ్నాపత్రం లీక్ వంటి చర్యలు అరికట్టేందుకు కూడా కొత్త చట్టాలు చేయనున్నట్లు తెలిపారు. ఇవన్నీ జరగాలంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. గ్యాస్‌ధరలను వంద తగ్గించిన బిజెపి ప్రభుత్వం ఇంధన ధరల తగ్గింపు యువతకు రెండుకోట్ల ఉద్యోగాలు, 15 లక్షల రూపాయలు ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని చిదంబరం మండిపడ్డారు. ఫిబ్రవరి 22నుంచి మార్చి ఏడువరకూ తమయిళనాడుకు రూ.17,300 కోట్లతో సహా దేశానికి 5.90 లక్షలకోట్ల ప్రాజెక్టులను ప్రధాని ప్రకటించారు. వీటి ప్రస్తావన నాకు కనిపించలేదని అన్నారు.



# గాజాలో మరో విషాదం..ఆహార పార్సిళ్ల పారాచ్యూట్ కూలి పలువురు మృతి

**జెరూసలెం, మార్చి 9:** గాజాలో మరో విషాదం చోటు చేసుకొంది. మానవతా సాయం కోసం క్యూలో ఎదురుచూస్తున్న గాజా వాసులపై విమానాల నుంచి జారవిడిచిన ఆహార ప్యాకెట్ల పారాచ్యూట్ కూలింది. భారీ పార్సిళ్లు పడడంతో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మీడియా కథనాల ప్రకారం, ఇజ్రాయెల్ దాడులతో గాజా వాసుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆకలి బాధను తీర్చేందుకు కొన్ని దేశాలు ముందుకొచ్చి ఎయిర్‌డ్రాప్‌ల ద్వారా ఆమార పొట్లాలను జారవిడుస్తున్నాయి. వీటిలో అమెరికా,జోర్డాన్, బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ ఉన్నాయి. ఉత్తర గాజాలోని ఒక శిబిరం వద్ద ఆహారప్యాకెట్ల కోసం ఎదురుచూస్తున్న పౌరులపై పారాచ్యూట్ కూలింది. సమయానికి అది తెరుచుకోకపోవడమే ఈ ప్రమాదానికి కారణం. దీంతో ఐదుగురు మృతి చెందగా, పది మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఆల్-షిపా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పాలస్తీనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌డ్రాప్ ఆకటి సమస్యకు పరిష్కారం కాదని, ఇది పనికిరాని చర్య అంటూ మండిపడింది. వాయు మార్గాన చేసే సాయం ప్రజలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించినట్లు తెలిపింది.

మానవతా సాయం పేరిట ప్రచారం పొందుతున్నాయంటూ ఆరోపించింది. ఎయిర్‌డ్రాప్ ప్రమాదానికి దారి తీస్తుందని రఫా సరిహద్దు నుంచి మరిన్ని ఆహార ట్రక్కులను అనుమతించాలని ఇజ్రాయెల్‌ను ఐక్యరాజ్యసమితి కోరిన విషయం విదితమే. కూలిన పారాచ్యూట్ తాము జారవిడిచింది కాదంటూ జోర్డాన్, అమెరికా సైన్యాలు ప్రకటించాయి. బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ కలిసి చేపట్టిన సాయంలో ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నాయి. ఇటీవల ఆహారం కోసం ట్రక్కుల వద్ద గుమిగూడిన వారిపై ఐడిఎఫ్ విచక్షణా రహితంగా కాల్పులు జరిపిన సంగతి విదితమే. ఈ ఘటనలో 100మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాజాగా జరిగిన ప్రమా దంలో ఐదుగురు మరణించడం బాధాకరం.

# రామేశ్వరం కేఫ్ కేసులో అనుమానితుడి కొత్త ఫొటోలు

## దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఎ




**న్యూఢిల్లీ:** బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ శనివారం కీలక ప్రకటన చేసింది. అనుమానితుడి కొత్త ఫొటోను విడుదల చేసి.. ఆచూకి తెలిస్తే తమకు సమాచారం అందజేయాలని ప్రజలను కోరింది. ఇందుకు గానూ రూ.10 లక్షల రివార్డు కూడా ఉంటుందని ఫోన్ నెంబర్లు, మెయిల్ అడ్రస్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మార్చ్ 1వ తేదీ మధ్యాహ్నం రామేశ్వరం కేఫ్‌లో పేలుడు జరిగింది. బస్సులో వచ్చిన ఓ వ్యక్తి తన బ్యాగ్‌ను కేఫ్‌లో వదిలివెళ్లడం.. కాసేపటికే అది పేలడం సీసీటీవీల్లో రికార్డు అయ్యింది. ఈ పేలుడు ఘటనలో 10మందికి గాయాలయ్యాయి. అయితే పుటేజీల ఆధారంగా అనుమానితు సంచరించినట్లు పేర్కొంటూ ఓ పుటేజీని నిన్న జాతీయ దర్యాప్తు సంస్థ విడుదల చేసింది. ఈ ఘటన తర్వాత తుమకూరు, బళ్లారి, బీదర్, భట్కాల్, ఇలా బస్సులు ప్రాంతాలు మారుతూ మధ్యలో దుస్తులు మార్చుకుంటూ పోలీసులు దొరక్కుండా తప్పించుకు తిరగాడని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. చివరకు అతను పుణే వెళ్లి ఉండొచ్చని భావిస్తు న్నారు. వీలైనంత త్వరలో అతన్ని పట్టుకుని తీరతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనుమానితుడికి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా సరే తమకు తెలియజేయాలని ఎన్ఐఎ ప్రజల్ని కోరుతుంది. పేలుడు జరిగిన రెండ్రోజులకు .. అంటే మార్చి 3వ తేదీన రామేశ్వరం బ్లాస్ట్ కేసులోకి యాంటీ టెర్రర్ ఏజెన్సీ దిగింది. ఈ కేసును బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్‌తో కలిసి సంయుక్తంగా దర్యాప్తు చేస్తోంది. ఎన్ఐఎ. రెండేళ్ల కిందటి బళ్లారి బాంబు పేలుడుతో పోలిక ఉండేసరికి.. ఆ పేలుడికి కారణమైన నిందితుడ్ని జైల్లోనే అదుపులోకి తీసుకుని ఎన్ఐఎ ప్రశ్నిస్తోంది. ఇక మరోవైపు బెంగళూరులో స్కూళ్లకు బాంబు బెదిరింపు సంబంధించిన కేసుల్ని సైతం పరిశీలిస్తోంది. అంతేకాదు నిషేధిత పాపుల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతో సంబంధాలున్న ఓ గ్రూప్‌ను సైతం ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఇక ఇప్పుడు రామేశ్వరం కేఫ్‌లో అనుమానితుడి చిత్రాలు విడుదల చేసి ఆచూకీ తెలిపిన వారి వివారాల్ని గోప్యంగా ఉంచడంతోపాటు పదిలక్షల రివార్డు ప్రకటించింది ఎన్ఐఎ.

# నాడు టివి యాంకర్..నేడు అసెంబ్లీ స్పీకర్!

**ఐజ్వాల్, మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఈశాన్య రాష్ట్రం మిజోరాం రాజకీయాల్లో చరిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. 40మంది సభ్యులున్న మిజోరాం రాష్ట్ర అసెంబ్లీకి మొట్టమొదటిసారిగా, ఎమ్మెల్యే బారిని వన్నెహసాంగి మార్చి 7న జిరిగిన అసెంబ్లీ సేషన్‌లో స్పీకర్ స్థానాన్ని అధిష్టించారు. మిజోరాం మహిళా అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులయ్యారు. రాష్ట్రంలో మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి వచ్చేందుకు మార్గం చూపారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిలో జోరెమ్ పీపుల్స్ మూవ్‌మెంట్‌కి చెందిన వన్నెహసంగి ఒకరు. మిజో నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి ఎఫ్ లాల్నున్మావియాపై ఆమె9,370 ఓట్లతో తేడాతో గెలుపొందారు. రాష్ట్రంలో అత్యంత పిన్నవయస్కురాలైన ఎమ్మెల్యేగా కూడా 32 ఏళ్ల బారిల్ వన్నెహసాంగి చరిత్ర సృష్టించారు. రాజకీయ రంగంలోకి అడుగు పెట్టక ముందు వన్నెహసాంగి ఐజ్వాల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా పని చేశారు. మేఘలయలోని షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ హిల్ యూనివర్శిటీ నుండి ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీచేసిన ఆమె టెలివిజన్ యాంకర్‌గా పనిచేశారు. వన్నెహసాంగికి ఆకట్టుకునే సోషల్ మీడియా ఫాలోయింగ్ ఉంది.



# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు, ఆదాయం 40 లక్షలు.

## - ఆలయ ఈవో బిహెచ్. విఎస్ఎన్ కి షోర్ కుమార్.

**ఆత్రేయపురం, మార్చి 9( ప్రభాతవార్త )**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. కాగా ఈ ఒక్క రోజే స్వామివారికి 40 లక్షలకు పైగా ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో బీహెచ్ విఎస్ఎన్ కిషోర్ కుమార్ తెలిపారు. తెల్లవారుజాము నుంచి పెద్ద సంఖ్యలోభక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకొని గౌతమీ గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో కిషోర్ కుమార్, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, కే శారదాంబ శ్రీనివాస్, వాడపల్లి వెంకట సత్య సాయి ఆలయ సిబ్బందినారాయణ,రామానుజన్, అర్చకులు సిబ్బంది సేవా కార్యకర్తలు భక్తుల వసతుల కల్పనకు, ఉచిత అన్న ప్రసాదాల పంపిణీకి, త్రాగునీరు సరఫరాకు సహకరించారు. కొత్తపేట డిఎస్పి కెవి రమణ, రావులపాలెం సిఐ రామ్ కుమార్, ఆత్రేయపురం ఎస్ ఐ ఎస్ శ్రీనివాసు పోలీసు సిబ్బంది వాడపల్లిలో ట్రాఫిక్ ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.



# వార్తకు స్పందన.

## స్పందించిన అధికార యంత్రాంగం

**సీతానగరం మార్చి 9 ప్రభాతవార్త.**

"మరణశయ్యపై మూగ వేదన " అంటూ వార్త దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఈ నెల 8 వ తేదీన ప్రత్యేక కథనంపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక వెదుళ్ళపల్లి ఆసుపత్రిలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వైద్యాధికారి సమస్యలు, అవసరాలు, పశువుల మృతికి కారణాలు, భవనాలు వాటి పరిస్థితి తదితర అంశాలపై నివేదికను జిల్లా పశు సంవర్ధక అధికారికి, విజయవాడలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యాలయానికి నివేదికను పంపించినట్లు తెలిపారు. వార్త దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో అభివృద్ధి సీఎం జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం.

**మామిడికుదురు.మార్చి09 ప్రభాతవార్త.**


రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు.మామిడికుదురు మండలం పరిధిలోని మగటపల్లి గ్రామంలో సుమారు రూ 1.75 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. రైతు భరోసా కేంద్ర భవనాన్ని ప్రారంభించారు , నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం, సీసీ రహదారులు అభివృద్ధి పనులను కూడా ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించే సేవలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపికి ప్రజలంతా మరోసారి అండగా నిలిచి,జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుంటే రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి కశిరెడ్డి అంజిబాబు,ఎంపీపీ కుసుమ వనజకుమారి శ్రీధర్,పిఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్,ఎఎంసి చైర్మన్ గుబ్బల రోజా రమణి, మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్,సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మి,నాయకులు వర్ధినేని రాము, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



# వైభవంగా లింగోద్భావ కాలాభిషేకం

## ఆకట్టుకున్న జ్ఞానేశ్వర కళ్యాణ్ ప్రవచనం

**శంఖవరం మార్చి 9 ప్రభాత వార్త**





మహాశివరాత్రి సందర్భంగా ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో లింగోద్భావ కాలాభిషేకం.. వైభవంగా జరిగింది.. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు.. మహా గణపతి పూజ, మహన్యాస పారాయణ, 21 ద్రవ్యాలతో స్వామి వారికి విశేష అభిషేకాలు నిర్వహించారు... భక్తుల సౌకర్యార్థం ఆలయ సేవా సభ్యులు.. ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేశారు... ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచనకర్త విజయనగరం వాస్తవ్యులు శ్రీ జ్ఞానేశ్వర కళ్యాణ్ చే మహా శివరాత్రి వివరణ చెప్పిన విధానం భక్తులను ఆకట్టుకున్నది. భక్తుల శివనామ స్మరణ మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి అభిషేకాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ప్రజల ముంగిటకే పాలనా యంత్రాంగం-ఎమ్మెల్యే కొండేటి..

**అంబాజీపేట, మార్చి 9, ప్రభాతవార్త..**



ప్రజల ముంగిటకే పాలనా యంత్రాంగాన్ని తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికే దక్కుతుందని, మారుమూల గ్రామాల్లో ఉండే ప్రజలు మండల కేంద్రానికి వచ్చే అవసరం లేకుండానే మీ ముంగిటే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసిందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట మండలంలోని ఈర్నమండ వక్కలంక పసుపుపల్లి గ్రామాల్లో గ్రామ సచివాలయ కార్యాలయ భవనాలను ఎమ్మెల్యే చిట్టిబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ఇరుసుమండ గ్రామంలో రూ.25 లక్షలతో గ్రామ సచివాలయం,వక్కలంక గ్రామంలో రూ.25 లక్షలతో గ్రామ సచివాలయ భవనం,పసుపల్లి గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలను నిర్మించామన్నారు. అంతకుముందు ఎంపీపీలు దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, సర్పంచులు అక్కిశెట్టి నాగమణి,వాసంశెట్టి రేవతి, మట్టపర్తి నాగరాజు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్పర్సన్ నాగాబత్తుల సత్యానందరావులు వివిధ బ్లాకులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేతలు నాగరాజు,ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, సొసైటీ చైర్మన్లు దొమ్మేటి సత్యమోహన్, నందుల ఆదినారాయణ,ఏఎంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, ఎంపీటీసీ బుడితి సత్యనారాయణమ్మ, నాయకులు వాసంశెట్టి పెదబాబు,అక్కిశెట్టి సత్యనారాయణ (పెద్ద), బండారు మల్లి,దొమ్మేటి రాధా సూర్యనారాయణ,అక్కిశెట్టి ప్రసాద్, అంబటి శ్రీను,గుబ్బల మహేష్, కోట హనుమంతరావు,రాయుడు కృష్ణ మహేష్, పేరాబత్తుల కొండలరావు, గంటి శ్రీను,పంచాయతీ కార్యదర్శులు

# వైసీపీ లో ఉత్కంఠ.

## ఎంపీ చింతాకు జలక్.

## ఎంపీ అభ్యర్థి గా రాపాక

## వైసీపీ అమలాపురం పార్లమెంట్ అభ్యర్థిగా రాజోలు ఎమ్మెల్యే

**అమలాపురం,మార్చి9,ప్రభాతవార్త**

రాపాక వరప్రసాదరావును అధిష్టానం ప్రకటించ డంతో సిటింగ్ ఎంపీ చింతా అను రాధకు జలక్కిచ్చినట్టైంది. దీంతో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీలో ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఎంపీ చింతా అనురాధ తో పాటు పలువురు ఆశిస్తున్నారు.అనురాధ భర్త రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి టి ఎస్ ఎన్ మూర్తి ఎంఎల్ఏ సీటు కోసం ఆశిస్తూనే టికెట్ పై కూడా ప్రయత్నం చేస్తున్నారు. మరోపక్క గుడ్ సీట్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణా రావు అధిష్టానం వద్ద పైరవీలు సాగిస్తున్నారు. సీనియర్ కార్యకర్తగా ఉన్న తనకు టికెట్ ఇవ్వకుంటే స్వతంత్రంగా బరిలో ఉండాలని ఆయన అనుచర వర్గం తర్జనభర్జన చేస్తోంది.అంతేగాక జిల్లాలో మహిళా కోటాలో తన అభ్యర్థిత్వం పరిశీలించాలని రాష్ట్ర రెవెన్యూ జేఏసీ చైర్మన్ దివాకర్ సతీమణి గీత ఫౌండేషన్ చైర్మన్ గా వున్న రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళ కార్యదర్శి వాసా గీత అధిష్టానానికి దరఖాస్తు చేసారు.మహిళా కోటలో ఎంపీ అనురాధ,వాసా గీతలు ఈ నియోజకవర్గంలో ఆశలు పెంచుకున్నారు. మొదట నుండి ఈ ఎన్నికల్లో కూడా అమలాపురం నుండి తానే పోటీలో ఉంటానని మంత్రి విశ్వరూప్ ధీమా వ్యక్తం చేస్తూ ఉండగా అభ్యర్థిత్వం ప్రకటించడం లో జరుగుతున్న జాప్యం ఆశావహులకు ఆశలు రేకెత్తిస్తోంది.ఇంతవరకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక ఒకదానికొకటి ముడిపడి ఉన్న నేపథ్యంలో రాజోలు కు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుని ప్రకటించడంతో సిటింగ్ ఎమ్మెల్యే రాపాకను పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితుల్లో అమలాపురం అభ్యర్థి ఎంపిక పై సర్వత్రాఉత్కంఠతకు దారి తీస్తోంది.

# ఇంటి స్థలంపై మహిళలకు సంపూర్ణ హక్కు కల్పించిన సీఎం జగన్

## : మహిళలకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 9(ప్రభాతవార్త):**

రాష్ట్రంలో సీఎం జగన్ పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల పై అక్క చెల్లెమ్మలకు సంపూర్ణహక్కు కల్పించారని సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకంలో స్థానిక ఫౌండేషన్ హాస్పిటల్, గాంధీ పార్క్, శారదా దేవి ఆలయ ప్రాంతాల్లో శనివారం ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే ద్వారంపూడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,, కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, మాజీ మేయర్, వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల అభివృద్ధి, గృహ నిర్మాణాలకు సంబంధించి సాధించిన ప్రగతిని ఎల్ఈడి స్క్రీన్ పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ సమాజంలో మహిళకు మరింత గౌరవాన్ని పెంచేలా అన్ని ప్రభుత్వ పథకాలకు మహిళలనే లబ్ధిదారులుగా ఎంపిక చేయడం, రాజకీయంగా ఉన్నత పదవుల్లో నియమించడం సహా ఎన్నో మహిళాభివృద్ధి కార్యక్రమాలను సీఎం చేపట్టారన్నారు. ప్రధానంగా సుమారు 35 వేల రూపాయల ఖర్చయ్యే ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఉచితంగా పత్రాలు ఇస్తున్నామన్నారు. భవిష్యత్తులో సదరు స్థలాన్ని బ్యాంకుల్లో తనఖా పెట్టుకోవడం, అవసరమైతే బదలాయించుకోవడం సహా సర్వహక్కులూ లభిస్తాయన్నారు. నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు మాట్లాడుతూ ఒక్క శనివారం కాకినాడలోని 12 డివిజన్లకు సంబంధించి 6693 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు ఇచ్చేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఆయా రిజిస్ట్రేషన్ పేపర్లను స్థానిక సచివాలయాలకు వెళ్లి తీసుకోవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థల లబ్ధిదారుల తరపున ఆయా డివిజన్లకు చెందిన నాయకులు ఎమ్మెల్యే ద్వారంపూడిని ఘనంగా సత్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# సకల సౌకర్యాలతో సొంతింటికల సాకారం

## ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ సుబ్బారావు

## ఇదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష

## రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

**శంకవరం మార్చి 9 ప్రభాత వార్త**

ప్రైవేటు లేఅవుట్లకు ధీటుగా సకల సౌకర్యాలతో సొంతింటి కల సాకారం చేయడంతో పాటు పొందిన స్థలంపై సంపూర్ణ హక్కులు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని జి కొత్త పల్లి, సీతయ్యమ్మ పేట గ్రామాల్లో నవరత్నాలు%--%పేదలందరికీ ఇళ్ళు పథకంలో ఇచ్చిన స్థలాలకు రిజిస్ట్రేషన్ పత్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఇళ్ళ స్థలాల పంపిణీ, గృహనిర్మాణం గతంలో ఎప్పుడూ జరిగిన దాఖలాలు లేవన్నారు. దేశం మొత్తం మీద ఒకేసారి రాష్ట్రంలోని 30లక్షల మందికి పట్టాలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ఏపీ ప్రభుత్వమన్నారు. ఇచ్చిన అన్నిపట్టాలను మహిళల పేరుతోనే ఇవ్వాలని సీఎం నిర్ణయం తీసుకున్నారన్నారు. పైగా ఇచ్చిన స్థలాల్లో ఇళ్ళ నిర్మాణం, ప్రైవేటు లేఅవుట్లకు ధీటుగా అభివృద్ధి చేయడం, స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేసి అప్పగించడం వంటి చర్యలు సీఎం చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో వేగంగా ఇళ్ళు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్వత రాజబాబు, మండల పార్టీ కన్వీనర్ నరాల శీనుమండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ ఎంపీటీసీలు జిలకర విష్ణు, చల్లా ప్రసాద్ ,చొప్ప మంగాదేవి రాంబాబు , గౌతు అర్జిబాబు, సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ వజ్ర కోటం సర్పంచ్ సకురు గుర్రాజు, తోట కృష్ణ తిరుపతిరావు కొప్పిశెట్టి బాబులు పినకా సతీష్,కన్వీనర్ దుర్గాప్రసాద్ పంచాయతీ కార్యదర్శి వాడరేవు చక్రవర్తి, వీరబాబు, శివరామకృష్ణ విఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర అభివృద్ధికి టిడిపి జనసేన ను గెలిపించండి

## రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి హరికృష్ణ

**శంఖవరం మార్చి 9 ప్రభాతవార్త**

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే టిడిపి తోనే సాధ్యమని రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి పేకేటి హరికృష్ణ పేర్కొన్నారు. మండలంలోని దానవైపేట గ్రామంలో టిడిపి జనసేన ప్రవేశపెట్టిన మేనిఫెస్టివల్ బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వస్తే యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు. లేదా నెలకు రూ. 3.000నిరుద్యోగ భృతి స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ..15.000. ప్రతి రైతుకు ఏటారూ..20.000ఆర్థిక సాయం. ప్రతి ఇంటికి ఉచితంగ ఏడాదికి 3. గ్యాస్ సిలిండర్లు. ప్రతి మహిళకు నెలకు రూ..1500. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 50. సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి. రూ.4000. పింఛన్ వంటి పథకాలు అమల్లోకి వస్తాయని, ప్రజలంతా రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపి జనసేన కూటమిని గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకారుల అధ్యక్షులు. కోడా వెంకటరమణ మాజీ జడ్పిటిసి దానవైపేట. చొక్కా కాశీశ్వర్ రావు .గ్రామ కమిటీ అధ్యక్షులు. చొక్కా బుల్లబ్బాయి ఎక్స్ ఎం పి టి సి ఎర్రయ్య పేట. బడే మంగ .మండల ప్రధాన కార్యదర్శి. మరాల శెట్టి సత్తిబాబు ముసలయ్య పేట సర్పంచ్ తాటిపర్తి శ్రీనివాస్ మండల ఎస్సీ సెల్ కన్వీనర్. పెద్దపూడి గవరయ్య మాజీ సర్పంచ్. కింతాడ ఏసేపు ఒంటిమామిడి యూత్ లీడర్. రాజాన రామకృష్ణ నరాల బుజ్జి కోడా అప్పలరాజు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచేందుకే ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ కీలక ఒప్పందం

## -ఆదిత్య డైరెక్టర్ సుగుణా రెడ్డి

**గండేపల్లి మార్చి 9 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ విద్యార్థులకు ఉన్నత చదువులకు నిర్వహించే క్యాట్ ఎంట్రన్స్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ కొరకు క్యాట్ (కామన్ అడ్మిషన్ టెస్ట్ ) లో విద్య శిక్షణ కోసం థింక్ ప్లస్ సి ఈ ఓ వ్యవస్థాపకులు పి. రామకృష్ణ తో తమ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు డైరెక్టర్ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి తెలిపారు.విద్య లో విద్యార్థుల నైపుణ్యాలను పూర్వ దశలో అభివృద్ధి చేయడం వలన ప్రతి విద్యార్థి పోటీ ప్రపంచంలో ఉద్యోగం, ఉన్నత చదువులు పొందాలి అనే ఉద్దేశ్యంతో ఆదిత్య నిరంతరం కృషి చేస్తుందని ఆదిత్య డిగ్రీ కళాశాలల కో.ఆర్డినేటర్ఊ డాక్టర్ బి.ఇ. వి.ఎల్. నాయుడు అన్నారు. ఈ ఎం ఓ యూ విద్యార్థుల నైపుణ్యాలను మెరుగు పరచుకునే ప్రయత్నాలను బలోపేతం చేస్తుందని అన్నారు. తమ ఆదిత్య బి స్కూల్ లో ఐ ఎం బి ఏ కోర్స్ చదువుతున్న విద్యార్థిని హేమాంబికాకు 14 ఐఐఎం ఇంటర్వ్యూ కాల్స్ వచ్చాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్ తెలిపారు.



# వెంకన్న కల్యాణ ఉత్సవాలకు ఆభరణాలు ఇవ్వండి..

**యానం మార్చి 9, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవలు ఈనెల 11వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. స్వామివారి కల్యాణ ఉత్సవాలు సందర్భంగా వెంకటేశ్వర స్వామి కల్యాణానికి ఆభరణాలు ఇవ్వవలసిందిగా పరిపాలన అధికారి మునిస్వామి తో ఉత్సవ దారులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవ దారులు మాట్లాడుతూ గత సంవత్సరం కల్యాణ ఉత్సవాలకు స్వామివారికి ఆభరణాలు అలంకరించలేదని ఈ సంవత్సరమైనా స్వామి వారి నగలు కళ్యాణోత్సవాలకు ఇవ్వాలని పరిపాలన అధికారి మునుస్వామిని కోరారు. మునుస్వామి సానుకూలంగా స్పందించి స్వామివారి కల్యాణోత్సవాలకు ఆభరణాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని ఉత్సవదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ దారులు నల్లం సురేష్, బెజవాడ నిరంజన్, నక్కల సుబ్బన్న,పులవర్తి శీను, పండు సిద్ధార్థ కుమార్, చిక్కాల నరసింహమూర్తి,సబ్బతి లోకేష్ ,లక్ష్మి బాయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజా పబ్లిక్ స్కూల్ 44 వార్షికోత్సవం వేడుకలు

**గోకవరం మర్చి 9ప్రభాత వార్త**

గోకవరంలోని సుదీర్ఘ విద్యా చరిత్ర కలిగిన రాజా పబ్లిక్ స్కూల్ 44వ వార్షికోత్సవం స్కూల్ ప్రిన్సిపాల్ పి సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో విద్యార్థుల ఆటపాటలు స్టేజిపై చిన్నారుల డ్యాన్సులతో స్టేజి కింద పూర్వ విద్యార్థులు తల్లిదండ్రుల ప్రత్యేక రాకతో కలకల ఆడింది. ఈ సందర్భంగా మొట్టమొ విద్యార్థులకు బహుమతి అందజేసిన స్థానిక సభ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఇంతమంది విద్యార్థులతో ఇంత సుదీర్ఘ చరిత్ర కలిగిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అనంతరం విద్యార్థులు విద్యాతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. గ్రామ పెద్దలు దాసరి తమ్మన్న దొర మాట్లాడుతూ విద్యార్థులతో పాటు మహిళలు మహారాణులు లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి బహుమతులు ఇచ్చిన గొప్ప ఘనత రాజా పబ్లిక్ స్కూల్ కి సాధ్యమని ప్రతి వార్షికోత్సవంలో కూడా పాలుపంచుకోవడం నాకు ఆనందంగా ఉందన్నారు. రాజా పబ్లిక్ స్కూల్ చైర్మన్ రమా నాగలక్ష్మి మాట్లాడుతూ మండలంలో పేద విద్యార్థులు ఎవరైనా ఉంటే ఎంక్వైరీ చేసిన అనంతరం వారికి కచ్చితంగ ఉచిత విద్యను అందించడానికి రాజా పబ్లిక్ స్కూల్ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు పాల్గొని అధికారులు నాయకులు రాజా పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయ బృందం తోపాటు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులపాల్గొన్నారు



# రైతులకు అవగాహన కార్యక్రమం

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 9 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు శనివారం రైతులకు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పని, అనుభవ కార్యక్రమంలో భాగంగా లద్దెపురుగు, కత్తెర పురుగు నివారణకై, విషపు ఎరను తయారు చేయడంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపశ్రీ, సాయి, సింధూర, శ్వేత, అనురాధ, యామిని పాల్గొన్నారు.



# వైయస్సార్సీపీలో బయటపడుతున్న వర్గాలు

## షాడో నేత పెత్తనమే కారణమా?

**రౌతులపూడి, మార్చి 9( ప్రభాతవార్త ):**



మండలంలో ఏ పదవి, అధికారం లేని షా డోనేత పెత్తనం వల్ల వైఎస్ఆర్సిపి లో వర్గాలు బయట పడుతున్నాయి. ప్రతి పనిలోనూ ఆయనదే పైచేయి గా ఉండాలని వ్యవహరిస్తున్న తీరుపై పార్టీకి, ఇన్చార్జికి కరుడుగట్టిన స్థానిక నాయకులు కొంతమంది పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ఏడాది జనవరి 2న రాష్ట్ర అధినాయకత్వం ప్రస్తుత ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ను కాదని ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జిగా వరుపుల సుబ్బారావును ప్రకటించింది. అప్పటివరకు ఉన్న ఎమ్మెల్యే విధేయులు ఒకరిద్దరు తప్ప మిగిలిన వారంతా సుబ్బారావు దరి చేరారు. మండల షాడో నేతతోఇబ్బందుల వల్ల ఎమ్మెల్సీ అనంత బాబు, ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ తో ఉన్న పరిచయాలతో వైఎస్ఆర్ సీపీకి జై కొట్టారు. స్థానిక నాయకులకు ఎమ్మెల్యే ప్రసాద్ పట్ల అసంతృప్తి ఉన్నప్పటికీ వర్గాలుగా ఏనాడు విభేదించలేదని పలువురు బహిరంగంగా వెల్లడిస్తున్నారు. పార్టీ విధే యుల ను సైతం లెక్కచేయకుండా ముందుకెళ్తే ఎన్నికల్లో కలిసి పనిచేస్తారనేది ప్రశ్నార్థకంగా వెల్లడిస్తున్నారు. ఆ గ్రామంలో ఇన్చార్జికి కట్టిన ఫ్లెక్సీలను సైతం తొలగించిన వైనం పై వర్గాలు బట్టబయలవుతున్నాయి. మండలంలోని వర్గాలను ఇన్చార్జి సుబ్బారావు ఏకతాటిపైకి తీసుకురావడానికి ప్రయత్నించాల్సి ఉంది. లేనిపక్షంలో వర్గాలతో ఇబ్బందులు తలెత్తక తప్పవని పలువురు బహిరంగంగా వెల్లడిస్తున్నారు.

# ఎన్నికల ప్రక్రియలో పీవో, ఏపీవోలు పాత్ర కీలకం

## -రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 9 (ప్రభాతవార్త):**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించటంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల (పీఓ,ఏపీఓ) పాత్ర కీలకమైనదని ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలని జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.శ్రీనివాసరావు సూచించారు.శనివారం జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గవర్నమెంట్ హైస్కూల్ లో ఈవీఎం, వీవీప్యాట్స్ వినియోగం, పనితీరు, సక్రమంగా పోలింగ్ నిర్వహణ తదితర అంశాలపై పీఓ, ఏపీఓలకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్న నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024-సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటున్న పీఓలు, ఏపీఓలు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రసాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించటంలో పీఓ,ఏపీఓ పాత్ర కీలకమైనది, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా సాగేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ నిర్వహణలో ఈవీఎం వీవీప్యాట్స్ పనితీరు, వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎన్నికల సామాగ్రిని పోలింగ్ బూత్ లో ప్రణాలిక ప్రకారం ఏర్పాటు చేసుకుని సిద్దంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో ఉండే వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లతో అప్రమత్తతుతో వ్యవహరించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనది మొదలుకొని తిరిగి ఈవీఎం, వీవీప్యాట్స్ సీల్ వేసే వరకు పీవోలు, ఏపీవోలు బాధ్యతగా వ్యవహరించి ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేయాలన్నారు. పీవో, ఏపీవోల శిక్షణ, ఈవీఎం వీవీప్యాట్స్ పనితీరు వినియోగంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలిని సందేహాలు ఉంటే ఈ శిక్షణ కార్యక్రమంలోనే%% నివృత్తి చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తహసీల్దార్ లు రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# రామరాజుపేట జనసైనికులతో టిడిపి నాయకులు భేటీ

**గోకవరం మర్చి 9ప్రభాత వార్త**

టిడిపి జనసేన పొత్తులో భాగంగా అధినాయకుల పిలుపుమేరకు గ్రామాలలో టిడిపి జనసేన కలిసికట్టుగా ముందుకు సాగుతున్నారు. గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ కుమార్, గ్రామ సర్పంచ్ అడపా వెంకట్రావు, పిలుపుమేరకు మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు,గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు,కామరాజుపేట చేరుకొని స్థానిక జనసేన నాయకులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ అంటే మాకు ప్రాణమని, ఆయన యొక్క ఆశయాలను నెరవేర్చడం కోసమే రాజకీయాల్లోకి వచ్చామని పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న దానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అలాగే ఆయన మాట మాకు శిరోధార్యంగా భావించి, ముందుకు సాగి అయన గౌరవాన్ని నిలబెడతామని జనసైనికులు తెలిపారు. అదేవిధంగా జనసేన పొత్తులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను,అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరుతామని జన సైనికులు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా జనసైనికులపై అధికార వైసిపి దాడులకు తెగబడుతుందని రాబోవు జనసేన టిడిపి ప్రభుత్వంలో వైసీపీ లెక్క సరి చేస్తామని జనసైనికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నలమహారాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు గుండా శివప్రసాద్, టిడిపి టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్, జనసేన నాయకులు మండల ఉపాధ్యక్షులు గవిని దుర్గా ప్రసాద్, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు నీలం నాగేంద్ర,రాజమంద్రపు నరసింహమూర్తి, గుల్లంపూడి నాగేశ్వరరావు,చలం,రాజమంద్రపు సత్తిబాబు,దూల్ల బాబ్జి,రాజమంద్రపు బాబురావు, సుంద్రి అన్నవరం, సుంద్రి బుజ్జి,కలవలపల్లి చిన్న, రాజమంద్రపు శ్రీను, మార్కొండ గోపాలం, రాజమంద్రపు పెద్ద, కొల్లపరెడ్డి సురేష్, మార్కొండ సిమ్మయ్య, మాదారపు శ్రీను,గుల్లంపూడి సురేష్, మరాఠీ వెంకటరమణ, మరాటి రాంబాబు, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు



# ఫ్యానుకు రెండు ఓట్లు వేయండి..

## అభివృద్ధికి పట్టం కట్టండి..

## -మాజీ మంత్రి తోట నరసింహం సతీమణి వాణి, కోడలు శ్రీనిధి

**గండేపల్లి మార్చి 9 (ప్రభాతవార్త):**

రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని మాజీ మంత్రి తోట నరసింహం సతీమణి కోడలు శ్రీనిధి లు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గండేపల్లి మండలం సింగరంపాలెంలో వైయస్సార్ పార్టీ నాయకులు కోర్పు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాణి శ్రీనిధిలు జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ మరింత అభివృద్ధి సంక్షేమం కావాలంటే తప్పనిసరిగా రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేగా తోట నరసింహం ను గెలిపించి జగ్గంపేటలో హ్యాట్రిక్ సాధించాలని, అదేవిధంగా ఎంపీగా చలమల శెట్టి సునీల్ కు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగల్ల దొరబాబు, మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ, సర్పంచ్ రాజు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభిమానుల ఆత్మీయ సమ్మేళనం

**రాజమహేంద్రవరం మార్చి8, ప్రభాతవార్త**

జీ తెలుగు సీరియల్స్ ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు పిఠాపురం వేదికగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జీ తెలుగు నిర్వహించిందని తెలిపారు.అభిమాన ప్రేక్షకుల మధ్య ఘనంగా జరిగినకార్యక్రమం మార్చి 10 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం కానున్నదని యాంకర్ శ్యామల వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచిందని . జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న 'నిండు నూరేళ్ల సావాసం', 'ప్రేమ ఎంత మధురం' నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించడమే కాకుండా పలు బహుమతులను కూడా పంచి వారి సంతోషంలో పాలుపంచుకున్నారన్నారు. జీ తెలుగు నటీనటులు తమ అభిమానులతో సెల్ఫీలు దిగడం, బహుమతులతో సర్ ప్రైజ్ చేయడంతోపాటు వారిని పలకరించి ముచ్చటించారని దేవాలయాల సందర్శన నుంచి అభిమానుల ఇళ్లల ఆనందాన్ని పంచడం వరకు ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు చెరగని అనుభూతులు పంచారన్నారు.

# 169 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ

**అనపర్తి, మార్చి 9, ప్రభాతవార్త :**

అనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం అనపర్తి మండలం కొప్పవరం గ్రామంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా 169 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణి చేసారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని, రానున్న ఎన్నికల్లో మాలి వైసిపికి అధికారం అందించడం ద్వారా తమను ఆశీర్వదించాలని అయన కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి బులిమోహన్ రెడ్డి, పార్టీయే నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# 20 న చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి.

## "శంఖారావం" కార్యక్రమం డోర్ టు డోర్ పూర్తి చేయాలి.

## నేతలకు రామకృష్ణారెడ్డి దిశానిర్దేశం

**అనపర్తి, మార్చి 9, ప్రభాతవార్త :**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ అనపర్తి మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వేగం పెంచారు. ఒక పక్క పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటూ మరో పక్క కార్యకర్తలను, కిందిస్థాయి నేతలను ఎన్నికలకు సిద్ధం కావాలనే సంకేతాలు పంపుతూ అందరిని సంయుత్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా అనపర్తి ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి నాయకులతో శనివారం అయన సమావేశం జరిపారు. అనపర్తి, బిక్కవోలు, పెదపూడి మండలాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జెస్ లకు "శంఖారావం"కార్యక్రమం డోర్ టు డోర్, బాట్ రిజిస్ట్రేషన్స్" పై అయన అవగాహన సదస్సు నిర్వహించారు. అనపర్తి నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులతో కూడా సమావేశమై చర్చించి ఈనెల 20 న అనపర్తి రానున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అనపర్తి నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు,అనపర్తి, బిక్కవోలు, పెదపూడి మండలాల క్లస్టర్,యూనిట్, బూత్ ఇంచార్జెస్లు,ముఖ్య నాయకులు పాల్గోన్నారు.



# టిడిపి సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన కో కోఆర్డినేటర్ బాబి

**కాకినాడ రూరల్, మార్చి 9(ప్రభాతవార్త):**

కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కో కో ఆర్డినేటర్ గా నియమితులైన మాజీ తెలుగు యువత అధ్యక్షుడు కటకం శెట్టి వెంకట ప్రభాకర్(బాబి) టిడిపి సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తిలను మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో కోకో ఆర్డినేటర్ గా నియమించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై నమ్మకం ఉంచి అప్పజెప్పిన పదవిని మరింత బాధ్యతగా స్వీకరించి రూరల్ నియోజకవర్గంలో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ విజయానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని కటకం శెట్టి వెంకట ప్రభాకర్ బాబి స్పష్టం చేశారు.




# తెలుగు భాష సాహిత్య సంపదను భావితరాలకు అందించాలి

## : మాజీ ఉపరాష్ట్రపతి ఏమ్ వెంకయ్య నాయుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 9( ప్రభాతవార్త):**

తెలుగు భాష సాహిత్య సంపదను భావితరాలకు అందించాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వార్షికోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో శనివారం దంటు కళాక్షేత్రం లో ఏర్పాటుచేసిన అఖిల భారత తెలుగు సాహితి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాల సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగుతున్నానని అన్నారు. తెలుగు సాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ఎర్రన, శ్రీనాధుడు, పోతన, అన్నమయ్య వంటి మహానుభావులు, మహాకవులు తమ కావ్యాలలో తెలుగు సాహిత్యాన్ని, గొప్పతనాన్ని నిక్షిప్తం చేశారని తెలిపారు. అనంతరం వంగూరి ఫౌండేషన్ వారు ప్రచురించిన ప్రచురణలను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కబ్జాదారులు, ఆక్రమణదారులు పెరిగిపోయారని ఆవేదన వ్యక్తం భావవ్యక్తీకరణకు భాష దోహదం ప్రస్తుత ప్రభుత్వాలు భాషను ప్రోత్సహించకపోవడం భాష వ్యాప్తికి దినపత్రికలు సినిమాలు దోహదం చేస్తాయన్నారు . అనంతరం ఆత్మీయ మిత్రుడు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పైడా కృష్ణమోహన్ నివాసానికి వెళ్లి ఆత్మీయ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, వంగూరి చిట్టెన్ రాజు, రాధిక ముంగిపూడి, ప్రముఖ సినీ గేయ రచయిత భువనచంద్ర, చిరంజీవిని కుమారి, ఎర్ర ప్రగడ రామకృష్ణ, కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నారాయణరావు, రూరల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ ఘంటసాల గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా మల్లాడి...

**యానం మార్చి 9, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు)ని నియమిస్తూ పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారీ చేశారు.కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ఏకైక పార్లమెంటు స్థానానికి త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న 30 నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పెర్రి రోడ్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అభిమానులు, నాయకులు ,కార్యకర్తలు భారీ బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేశారు. దుశాలువాలు ,పూల బుక్కిలతో సత్తిబాబుకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లాడి సత్తిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న యానం నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దున్నా చక్రవర్తి,లంక వెంకన్న బాబు (బంగారం), కోటి, మున్నా , చౌదరి, లంకె అంజయ్య, శ్రీను, గణేష్, చంటి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి కుమారుడు మృతి..

**అంబాజీపేట,మార్చి 9, ప్రభాతవార్త..**



తొలి తరం మాజీ మంత్రి,ఉమ్మడి మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రెవెన్యూ శాఖ మాజీ మంత్రి స్వర్గీయ కళా వెంకట్రావు కుమారుడు కళా బ్రహ్మానంద శర్మ (75)శుక్రవారం రాత్రి మృతి చెందారు. మండలంలోని ముక్కామలకు చెందిన శర్మ సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం శుక్రవారం కాకినాడ వెళ్లారని,అక్కడ గుండె నొప్పి రావడంతో శర్మ ఆరోగ్యం విషమించి శివరాత్రి నాడు శివైక్యం చెందారని బంధువులు తెలిపారు. శర్మకు భార్య,ఒక కుమారుడు ,కుమార్తె ఉన్నారు.కాగా శర్మ అంబాజీపేట స్టేట్ బ్యాంకులో సుదీర్ఘ కాలం పాటు వివిధ హోదాలలో పని చేసి,స్టేట్ బ్యాంకు శర్మ గా పేరు గాంచారు.శర్మ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసారు

# ప్రత్తిపాడులో రక్షణ బలగాల కవాతు.

## ఓటర్లకు అవగాహన కల్పించిన పోలీసులు.

**ప్రత్తిపాడు,మార్చి 9 ప్రభాతవార్త:**

త్వరలో జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటర్లకు అవగాహన కల్పిస్తూ రక్షణ బలగాలు ప్రత్తిపాడు ప్రధాన కూడలిలో కవాతు నిర్వహించారు..ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ముందస్తు చర్యలతో పట్టణాలు,పల్లెల్లో మేమున్నాం అంటూ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కేంద్ర బలగాలతో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రత్తిపాడు సీఐ ఎం. శేఖర్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశానుసారం ప్రత్తిపాడు నియోజకవర్గంలో పలు గ్రామాలలో స్థానిక పోలీసు అధికారులు,పోలీసు సిబ్బంది కాకినాడ జిల్లాకు ఎన్నికల భద్రతా విధుల నిర్వహణకు వచ్చిన కేంద్ర రక్షణ బలగాలైన సీఆర్పిఎఫ్, సీఐఎస్ఎఫ్ బృందాలతో కలిసి సమస్యాత్మక గ్రామాలు,పట్టణాలలో రానున్న ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో వారి ఓటు హక్కు వినియోగించుకునేలా వారి భద్రత, పోలింగ్ కేంద్రాల ప్రాంతాలలో శాంతియుత వాతావరణ పరిస్థితులు కల్పించే ఉద్దేశ్యంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నారని తెలిపారు.స్థానిక డివిజనల్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎస్సై ఎం.పవన్ కుమార్,ఏలేశ్వరం ఎస్సై జి.సతీష్ కుమార్,అన్నవరం ఎస్సై వి.కిషోర్ కుమార్,కేంద్ర బలగాల అధికారులు,పోలీస్ సిబ్బంది ఈ కవాతులో పాల్గొని రానున్న ఎన్నికల విధుల కోసం తాము సిద్ధంగా ఉన్నామంటూ కవాతు ద్వారా చాటి చెప్పారు.



# సోమవారం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు..

శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవలను 11-3 -2024 నుండి 2-4-2024 వరకు జరుగుతాయని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖండవిల్లి రామకృష్ణ మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి కళ్యాణమునకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ దంపతులు స్వామివారికి సువర్ణ మంగళసూత్రము, ముత్యాలు తలంబ్రాలు సమర్పిస్తారు. పుదుచ్చేరి ప్రత్యేక ఢిల్లీ ప్రతినిధి ఎం కృష్ణారావు దంపతులు యజ్ఞోపవీతం, తలంబ్రాలు సమర్పించనున్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం తరఫున పరిపాలన అధికారి మునిస్వామి దంపతులు స్వామి వారికి పట్టు పీతాంబరాలు సమర్పిస్తారని ఆలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు.

# తిరువీధిలో భావనారాయణ స్వామి ఊరేగింపు

## : ద్రవిడ అధ్యయన ఉత్సవాలు ముగింపు - : 7. 50 కేజీల రజిత ఆభరణాలు బహుకరణ





**కాకినాడ రూరల్, మార్చి 9(ప్రభాతవార్త):**

మండలంలోని సర్పవరం క్షేత్రంలో కొలువుతీరిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయం లో మాఘమాసం మహోత్సవాలలో ప్రారంభమైన ద్రవిడ అధ్యయన ఉత్సవాలు ముగింపు సందర్భంగా స్వామివారిని పల్లకి వాహనంలో తిరువీధిలో నిర్వహించిన పల్లకి సేవలో ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు, ఈవో జొన్నాడ భీమశంకరం, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. గ్రామంలోని భక్తులు వీధులలో కల్లాపు చల్లి రంగవల్లికలు పెట్టి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.శ్రీ భావనారాయణ స్వామి ఆలయానికి 7.50 కేజీల రజిత ఆభరణాలు బహుకరణశ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయానికి శనివారం కాకినాడ నగరానికి చెందిన చిక్కాల చౌదరయ్య (తాతాజీ), సత్య పూర్ణ లక్ష్మి దంపతులు స్వామివారికి ఆరులక్షల యాభై వేల రూపాయలు విలువ కలిగిన అమ్మవారికి వెండి ఆభరణాలు కిరీటం, కర్ణ పత్రాలు, కమల , అభయ హస్తములు, వృక్షస్థల ఆభరణం, బుట్ట చీర, ఉత్సవ మూర్తులు శ్రీదేవి, భూదేవి, భావనారాయణ స్వామి లకు వడ్డాణాలు ఆలయ కార్య నిర్వహణ అధికారి జొన్నాడ భీమశంకరం, చైర్మన్ పుల్ల నారాయణరావు లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జోకా సత్తిబాబు, పుల్ల వీర వెంకట సత్యనారాయణ, ఘంటసాల బద్రీనారాయన ,అర్చకులు పెద్దింటి వెంకటాచార్యులు, కిరణ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన జ్యోతులు

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 9 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామానికి చెందిన ఏదూరి అప్పారావు పూరిపాక గురువారం రాత్రి కరెంటు షార్క్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయి సుమారు 5 లక్షల ఆస్తి నష్టం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆ కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు, బట్టలు అందించి వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కుంచే తాతాజీ, పాలచర్ల సత్యనారాయణ, తిరుమల రాజు మురళి రాజు తదితరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# కమనీయం స్వామి వారి కళ్యాణోత్సవం



### జయజయ ధ్వానాల నడుమ ఆదిదంపతుల నగర విహారం

**ఇంద్రకీలాద్రి, మార్చి 9, ప్రభాత'వార్త' :** శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు నగర విహారంతో భక్తులను అనుగ్రహించారు. శనివారం నాడు ముందుగా మండపారాధన, ఔపోసనలు, బలిహరణం, మూలమంత్ర హవనం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం చేసిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు వేదస్వస్తి సదస్యం పలికిన పండితులు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకీలో వేంచేపు చేసి పాత శివాలయంకు తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడినుండి రథం సెంటర్‌కు ఊరేగింపుగా తీసుకొచ్చి సుందరంగా ముస్తాబు చేసిన రథంపై వేంచేపు చేశారు. భక్తుల జయజయ ధ్వానాల మధ్య నడుమ శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు పూజలు నిర్వహించిన అనంతరం నగర పోలీస్ కమీషనర్ క్రాంతిరాణా టాటా, ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు ముందుండి రథాన్ని లాగుతుండగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భేరీ మృదంగాలు, కోలాట ప్రదర్శనలు, కళాకారుల నృత్య విన్యాసాల నడుమ చిద్విలాసంతో రథంపై వేంచేసియున్న శ్రీ స్వామి అమ్మవార్లు నగర విహారం చేస్తూ భక్తులను అనుగ్రహించారు. అశేష భక్తజనం రథాన్ని భక్తి ప్రపత్తులతో జయజయశంకర, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు జయహో అంటూ రథాన్ని కెనాల్‌రోడ్డులో వినాయకుని ఆలయం వద్దకు తీసుకెళ్ళి అక్కడనుండి తిరిగి కనకదుర్గానగర్ మీదుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు తీసుకొచ్చారు. అక్కడినుండి శ్రీ స్వామి అమ్మవార్లను ఆలయంలోకి తీసుకెళ్ళి అక్కడ ప్రత్యేక పూజలు, పవళింపు సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాదశర్మ, అర్చక సిబ్బంది, పాత శివాలయం ఇఓ, కన్యకా పరమేశ్వరి సత్రం అధికారులు, సిబ్బంది, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**- కమనీయంగా దివ్యలీలా కళ్యాణోత్సవం:** శ్రీ గంగా భవానీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దివ్యలీలా కళ్యాణోత్సవాన్ని శుక్రవారం అర్ధరాత్రి 12.30 గంటలకు నిర్వహించారు. వేదపండితుల మంత్రపఠనాల నడుమ, మేళతాళాలు, భాజా భజంత్రీలు నడుమ లోకాలనేలే శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, వేదపండితులు, అర్చకస్వాములు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనంత రాజకీయం హాట్..హాట్..

### - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మితిన్‌రెడ్డి అనంతలో ఫోకస్
### - నేడు..రేపు.. లోకేష్ పర్యటనలు, - లోకేష్ పర్యటనతో జెసి పవన్‌రెడ్డి గ్రాండ్ ఎంట్రీ
### - జిల్లాలో బిజెపికి సీట్లు.. ఒక లోక్‌సభ, ఒక అసెంబ్లీయేనా?

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల్లో రాజకీయం హాట్‌హాట్‌గా మారింది. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల్లోని నేతల మధ్య ఎన్నికల వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పొత్తులు, సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల్లో గెలుపుపై ఎవరికి వారు వ్యూహాలు రచిస్తున్నారు. వైసీపీ విషయానికి వస్తే.. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిఆయన కుమారుడు రాజంపేట ఎంపిమితున్‌రెడ్డి శనివారం ఉమ్మడి అనంతపురం రాజకీయాలపై ఫోకస్ పెట్టారు. వారిద్దరు ఒకే రోజు పర్యటను వచ్చి వేర్వేరు ప్రోగ్రాములలో పాల్గొనడం విశేషంగా చెప్పవచ్చు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోగాలో రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గాల్లో వేరువేరుగా నియోజకవర్గాల వారీగా వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొని ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశ నిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని వారికి సూచించారు. ఇదే సమయంలో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి అనంతపురంలోని సప్తగిరి సర్కిల్ సమీపంలోని ఓ లాడ్జిలో బస చేసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసీపీ తరుపున బరిలో దిగనున్న అభ్యర్థులను, ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. 1టు వన్ పేరుతో ఒక్కో నియోజకవర్గం వారితో ఒకసారి మిథున్‌రెడ్డి సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు అసమ్మతులు తదితర వివరాలతో కూడిన నివేదికల అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లి ఆయా నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మిథున్‌రెడ్డి దిశ నిర్దేశం చేశారు. కొన్ని నియోజకవర్గాలకు సంబంధించి అసమ్మతిగా ఉన్న నాయకులతో కూడా మిథున్‌రెడ్డి మాట్లాడినట్లు సమాచారం. ఒక్క తాడిపత్రినియోజకవర్గంలో మాత్రం మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపి మిథున్‌రెడ్డిలు ప్రత్యేకంగా సమావేశమై ప్రత్యేకంగా ఎమ్మెల్యేపెద్దారెడ్డితోపాటు అక్కడ ఉన్న కీలక వైసీపీ నాయకులు, స్తబ్దతగా ఉన్న నాయకులను పిలిపించి ప్రత్యేకంగా చర్చించడం విశేషం. తాడిపత్రినియోజకవర్గంపై వైసీపీ అధిష్టాన వర్గం ఫోకస్ పెట్టిన్లు దీనిని బట్టి అర్థం అవుతోంది. శనివారంజిల్లా పర్యటనలో వైసీపీ క్యాడర్‌ను ఉత్తేజ పరిచేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు రాజంపేట ఎంపిమిథున్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని చెప్పవచ్చు.

**నేడు రేపు లోకేష్ పర్యటన :**

టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ ఆదివారం, సోమవారం రోజుల్లో అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రోజుకు 3 నియోజకవర్గాల చొప్పున రెండు రోజుల్లో ఆరు నియోజకవర్గాలు ఏర్పాటుచేసే బహిరంగ సభల్లో నారాలోకేష్ పాల్గొననున్నారు. ఆదివారం రోజు కళ్యానదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో సోమవారం తాడిపత్రి, శింగనమల, అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ నిర్వహించే బహిరంగ సభల్లో నారాలోకేష్ పాల్గొననున్నారు. ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఎన్నికల్లో బరిలో దిగే టిడిపి అభ్యర్థులు నారాలోకేస్ పర్యటనను విజయవంతం చేసేందుకు భారీగా సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దతగా ఉన్న అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ జెసి పవన్‌రెడ్డి రెండు రోజుల లోకేష్ పర్యటనలో పాల్గొంటుండటం హాట్ టాపిక్‌గా మారింది. లోకేష్ పర్యటన ద్వారా మళ్లీ రాజకీయంగా గ్రాండ్‌ఎంట్రీ ఇచ్చేందుకు జెసి పవన్‌రెడ్డి సన్నాహాలు చేస్తున్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. గత 2019 ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్‌కు టిడిపి తరుపున పోటీ చేసి తలారి రంగయ్య చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. రాబోయే ఎన్నికల్లో టిడిపి తరుపున అనంతపురంపార్లమెంట్ నుంచి బరిలో దిగాలని గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇటీవల టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పెనుకొండ సభకు వచ్చినప్పుడు మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి సభ వేదికపైన ప్రత్యేకంగా చంద్రబాబుతో గుసగుసలాడటం కనిపించింది. అనంతపురం పార్లమెంట్ టికెట్ జెసి పవన్‌రెడ్డికి ఇస్తే ఎన్నికల ఖర్చు అంతా పెట్టుకుంటామని జెసి దివాకర్‌రెడ్డి అడిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో లోకేష్ పర్యటనలో జెసి పవన్‌రెడ్డి పాల్గొంటుండటం చర్చనీయాంశంగా మారింది.


**ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిజెపికి ఇచ్చే సీట్లు ఏవి..?**

టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు పొత్తులు కుదుర్చుకున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించారు. పొత్తుల్లో భాగంగా భారతీయ జనతాపార్టీ హిందూపురం పార్లమెంట్, ధర్మవరం శాసనసభ స్థానం విషయంలో గట్టిగాపట్టుపడుతోంది. ధర్మవరం నుంచి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బిజెపి తరుపున పోటీ చేయాలని ఉన్నారు. హిందూపురం లోక్ సభ నుంచి రెండు మూడు పేర్లు ప్రతిపాదనలో ఉన్నప్పటికీ పరిపూర్ణానంద స్వామిజీ బిజెపి టికెట్ ఇచ్చే అవకాశం మెండుగా ఉంది. పొత్తుల్లో భాగంగా హిందూపురం కేటాయిస్తే పరిపూర్ణానందస్వామికే టికెట్ దక్కే అవకాశం మెండుగా ఉంది. ఇదిలా ఉండగా అనంతపురం పార్లమెంట్ టికెట్‌ను బిజెపికి తరుపున కె.చిరంజీవిరెడ్డికి ఇవ్వాలని బిజెపి తరుపున బిజెపి నాయకులు కె.చిరంజీవిరెడ్డిని, అంకాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు ఢిల్లీలో బిజెపి పెద్దలను కలిసినట్లు తెలిసింది.

# చంద్రబాబు బూటకపు హామీలను నమ్మొద్దు

### - వైఎస్సార్సీ సింగిల్‌గా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలవబోతున్నాం - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయ వికలాంగుడు, అందుకే ఊత కట్టలాగా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ రాబోయే ఎన్నికల్లో సింగిల్‌గానే పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలువబోతున్నామని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఎన్నికల కురుక్షేత్రంలో నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు ఎక్కువగా శ్రమించి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గ కేంద్రాల్లో వైసిపి విస్తృత కార్యకర్తల సమావేశాలు వేరువేరుగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శంకర్‌నారాయణ, జిల్లా వైసీపీ అధ్యక్షులు నరసింహయ్యా యాదవ్, ఎంపి తలారి రంగయ్య, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. నలబై రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయి. మనం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లాలి. కులమతాలు, పార్టీలు చూడయకుండా సిఎం వైఎస్.జగన్ పేదరికాన్ని కొలమానంగా తీసుకొని పథకాలు అమలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గతంలో లాగా జన్మభూమి కమిటీలు పెట్టి ప్రజలను దోచుకున్న పరిస్థితి లేదు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి అభివృద్ధి జరిగిందా..? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి, ఒక్క పదకమైన గుర్తుపెట్టుకునేలా చేశారా..? ఆరోగ్యశ్రీ అనగానే వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తొస్తారు. అమ్మఒడి, ఆసరా అంటే వైఎస్.జగన్ గుర్తుకువస్తారు అని మంత్రి వెల్లడించారు. సూపర్ సిక్స్ అనే పథకాలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. చంద్రబాబు హామీలు నెరవేర్చాలి అంటే అదనంగా రాష్ట్రానికి 2.5 లక్షల కోట్లు అవసరం. అది సాధ్యం కాదని, సీఎం వైఎస్.జగన్ గణాంకాలతో సహా అసెంబ్లీలో చూపించారు. 2014లో చంద్రబాబు 600 హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఆ మేనిఫెస్టో ఆన్‌లైన్‌లో కూడా లేకుండా చేశ్వారు అని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో సిఎం వైఎస్.జగన్‌మోహన్ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని, సీఎం వైఎస్ జగన్ అనేక మంచి పథకాలు తీసుకొని పేదలకు అండగా నిలిచారు. మంత్రి వివరించారు. మనమంతా వైసీపీ సైనికులుగా పని చేసి వైఎస్.జగన్‌కు మరోసారి అత్యధిక సీట్లు ఇచ్చి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు మళ్లీ దొంగ హామీలతో చంద్రబాబు మన ముందుకు వస్తున్నారని, ప్రజలు వారి దొంగ హామీలను నమ్మి మోసపోతే పరిస్థితిలో లేరు అని ఆయన వ్యాఖ్యానించారు. కులం, మతం, పార్టీ చూడకుండా కేవలం పేదరికాన్ని మాత్రమే కొలమానంగా తీసుకుని సిఎం జగన్ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా 50 శాతం పోస్టులు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అందిస్తున్నారు. చెప్పింది చేసే శక్తి వైఎస్ జగన్‌కు మాత్రమే ఉంది. చంద్రబాబు బూటకపు హామీలు నమ్మవద్దు అని కోరుతున్నా అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.



తాడిపత్రి సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# కేన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### - బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నేతృత్వంలో శిబిరం
### - ఉచిత శిబిరాన్ని ప్రారంభించిన నారా బ్రాహ్మణి, నందమూరి వసుంధరాదేవి



**మంగళగిరి, మార్చి 9,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో తాడేపల్లి పట్టణంలోని మహానాడు చిన్నపోతుల చిన్నగారి టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని శనివారం నారా బ్రాహ్మణి,నందమూరి వసుంధరాదేవి లు ప్రారంభించారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు.మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన పాప్ స్మెర్,మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, ఎక్స్ రే సదుపాయాలాను 250మందికి పైగా వినియోగించుకున్నారు.బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుంచి వచ్చిన అత్యుత్తమ వైద్యుల పర్యవేక్షణలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబం మొదటి నుంచి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టంచేశారు.క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.40ఏళ్ళు దాటిన మహిళలు ఏడాదికోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.మా నాయనమ్మ క్యాన్సర్ బారిన పడటంతో మాతాత ఎన్టీఆర్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని నిరి ్మంచారన్నారు. నా భర్త లోకేష్,నాన్న బాలకృష్ణ, నాకు హెల్త్ క్యాంప్స్ నిర్వహించడం అంటే చాలా ఇష్టమన్నారు. లక్షలాది మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా క్యాన్సర్ వైద్యం అందించడం గర్వంగా ఉందన్నారు.నారా లోకేష్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతోపాటు ఆరోగ్య సంజీవని ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు.రెండోరోజు అనగా ఆదివారం తాడేపల్లి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పక్కన ఉన్న సంజీవని ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సీఈవో డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ మొబైల్ వాహనాల ద్వారా 1200కు పైగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి 2లక్షల 20వేల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి,క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించినట్లు తెలిపారు.అనుభవం కలిగిన వైద్య బృందం చేత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నందమూరి బాలకృష్ణ చొరవతో ఎంతోమందికి ప్రపంచస్థాయి వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శరత్‌కుమార్,సులోచనరాణి,స్వర్ణకుమారి,సునీల్ పారా మెడికల్ సిబ్బంది,టిడిపి నాయకులు,

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల

### - 22న దరఖాస్తుకు చివరి రోజు - అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో** ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు ఈ నెల 22వరకు గడువు ఉందన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల అనంతరం మూడు దశల్లో రిక్రూట్ మెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఆన్‌లైన్‌కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష (ఆన్‌లైన్ సీఈఈ), రిక్రూట్‌మెంట్ ర్యాలీ, ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇతర వివరాల కోసం 08554-241146 అనే నెంబర్‌కు సంప్రదించాలన్నారు. **అభ్యర్థులకు ముఖ్య సూచనలు :** అభ్యర్థి లాగిన్‌లో అవసరమైన విద్యార్హత, శారీరక/వైద్య ప్రమాణాలు, ఉద్యోగ వివరణల వివరాలు జాయిన్ ఇండియన్ ఆర్మీలో అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని అభ్యర్థి సైన్ ఇన్ చేయకుండానే యాక్సెస్ చేయవచ్చన్నారు. యానిమేటెడ్ వీడియోలు ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, దరఖాస్తు చేయాలి, ఆన్లైన్ కామన్‌ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ కోసం ఎలా హాజరు కావాలి (సిఇఇ)లో అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యర్థులు తమ వర్గం ప్రకారం ఆన్లైన్ కామన్‌ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌ను ప్రాక్టీస్ చేయడానికి వీలుగా జాయిన్ ఇండియన్ ఆర్మీ(జెఐఎ) వెబ్‌సైట్‌లో కేటగిరీ వారీగా లింక్ అందించబడింది. అభ్యర్థులందరూ అసలు కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (సిఇఇ) హాజరయ్యే ముందు కనీసం ఒక్కసారైనా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు కలర్‌ప్రింట్ అవుట్‌తో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షా వేదిక వద్ద ప్రాథమిక ధృవీకరణ సమయంలో లేదా ఎంపిక ప్రక్రియ యొక్క ఏదైనా తదుపరి దశలో క్రమరాహిత్యాలు/అక్రమాలు/తప్పుడు సమాచారం గమనించిన పక్షంలో అభ్యర్థులు ఆన్‌లైన్ పరీక్షకు హాజరుకాకుండా డీబార్‌చేయబడుతారన్నారు. అభ్యర్థులు ఎంపిక పరీక్ష (ఫేజ్1, 2, 3) మెడికల్‌టెస్ట్ కోసం నివేదించినప్పుడల్లా వారి ఆధార్‌కార్డు(అడ్మిట్‌కార్డులో ప్రదర్శించబడినట్లుగా) గుర్తింపు రుజువుగా తీసుకెళ్లాలన్నారు. ఆన్‌లైన్ సిఇఇ కోసం హెల్ప్ డెస్క్, ఆన్లైన్ సిఇఇకి సంబంధించిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హెల్ప్ డెస్క్ ప్రభావవంతంగా ఉంటుందని, అభ్యర్థులు హెల్ప్‌డెస్క్ ఇ-మెయిల్ ఐడిని సంప్రదించవచ్చునన్నారు. ఆన్‌లైన్ సిఇఇ హెల్ప్‌డెస్క్ అట్ జి మెయిల్ డాట్ కాం, హెల్ప్ డెస్క్ నెంబర్ 022-69567250ని సంప్రదించవచ్చు. హెల్ప్‌డెస్క్ సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుంచిసాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తుందన్నారు.

# వీరులు-దేవరల ప్రాచీన విశిష్ట 'ఆరాధనా సంస్కృతి'



సంప్రదాయసిద్ధంగా పవిత్ర కృష్ణానదిలో దేవరలను సంప్రోక్షణచేసి మేళతాళాలతో తోడ్కొనివెళ్తున్న భక్తులు.

**జగ్గయ్యపేట, మార్చి 9, ప్రభాతవార్త :** భారతీయ సంప్రదాయంలో తెలుగువారి సంస్కృతిలో అంతర్భాగంగా బడుగుల జీవన విధానంలో ఆచారంగా వీరులు-దేవరల ఆరాధనలను తరతరాలుగా కొనసాగిసు ్తన్న నేపథ్యంలో శివరాత్రి గడిచిన తెల్లారి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కొనసాగుతున్న ప్రాచీన సంస్కృతి ప్రజలను ఆకర్షిస్తోంది. పూర్వికుల ఆత్మలకు శాంతిచేకూరాలని, తమ వంశాలకు వారి ద్వారా సుఖశాంతులు, రక్ష కలగాలని ఆకాంక్షిస్తూ రుణానుబంధానికి కర్మఫలంగా దేవరలను వీరులుగా పూజించే అత్యద్భుతమైన జీవన విధానాన్ని బడుగులు ఆవిష్కరిస్తున్నారు. పాశ్చాత్యపోకడలతో భారతీయ జీవన సరళిలో దేశీయ సంస్కృతిని కొందరు విద్యావంతులు తృణీకరిస్తున్న సమకాలీనంలో సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ భారతీయతను చాటుతున్న బడుగులు వంశపారంపర్య కర్తవ్యదీక్షను, నిస్వార్థ భక్తిని ప్రతిబింబిస్తూ ప్రాచీన ఆచారాలను ఒడిగట్టనీయకుండా స్ఫూర్తిని ఈవిధంగా పాదుగొల్పుతున్నారు. కష్టజీవులైన పేదబడుగు వర్గాలకు చెందిన వడ్డెర, ఎరుకల, యానాది, దాసరి, కుమ్మరి తదితర నిమ్న జాతుల, కులాలవారు శివరాత్రి వేడుకల్లో తమ పూర్వికులకు విశేషమైన శక్తిని, పారమార్థిక ఫలితాన్ని విశ్వాసంతో అందిస్తున్నారు. భక్తి ప్రపత్తులతో సంస్కృతిని గౌరవిస్తూ వారసత్వ సంపదగావస్తున్న ఆచార విధి విధానాలను అనుసరిస్తూ ఆరాధన, అర్చనాది క్రతువులను స్ఫూర్తిదాయకంగా నిర్వర్తిస్తున్నారు. శివరాత్రి పర్వదినం నాడు తమ పితృదేవతలకు చాలా కులాలవారు పిండ ప్రధానంచేస్తారు. నెలసరి మాసికాలు, సంవత్సరాది దినాలు, ప్రత్యేక కర్మలను సక్రమంగా పాటించలేని వారు కూడా శివరాత్రినాడు శాస్త్రోక్తంగా ఈవిధి నిర్వర్తించటం అనాదిగావస్తోంది. కృష్ణానది ఒడ్డునవున్న శైవ క్షేత్రంలో తమ పితృదేవతలకు పిండప్రధానాలు చేయటం ద్వారా వారిని తృప్తిపర్చటం కర్తవ్యంగా స్వీకరించి ఈకార్యక్రమాలను నిర్వర్తించటం అనదిగా జరుగుతోంది. అలాగే బడుగులు తమ కుటుంబాల్లో వివాహం కాకుండా దివంగతులైన వారు వీరులుగా వచ్చి తమకు రక్షణగా నిలుస్తారని, ఇలవేల్పులై కాపాడుతారని విశ్వశిస్తూ వారి పేరుతో కత్తులు రూపొందించి వాటికి కంకణకట్టి పూజించి వెదురుబుట్టలో నిక్షిప్తంచేసి పూజిస్తారు. కృష్ణాజలాల్లో ఈకత్తులను శుద్ధిచేసి వాటితో ఊరేగుతూ డోలుడప్పుల మేళతాళాల మధ్య నృత్యాలుచేస్తూ తమ నివాసాలకు చేరుకుంటారు. కొన్ని కుటుంబాల్లో వారి ఇలవేల్పులుగా దేవరలు ఉంటారు. వెదురుబుట్టల్లో భద్రపర్చిన దేవరల రూపులు (కత్తులు తదితర కొయ్య బొమ్మ వస్తువులు) ప్రతి ఏడాది శివరాత్రినాడు మండలంలోని ముక్త్యాల క్షేత్రానికి తీసుకువెళ్ళి రాత్రిజాగారంచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తెల్లవారిన తర్వాత వేడుకగా పల్లకీల్లో ఊరేగిస్తూ తమ ఇళ్ళకు చేరుకుంటారు. పట్టణ వడ్డెరల సంఘ నాయకుడు కుంచపు నారాయణ, మిట్టగూడెంలో వేంచేసివున్న అంకమ్మ, రెడ్డంకమ్మ దేవరల భక్తులు ఆధ్వర్యంలో ఈవేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.




# చరిత్రలో చెత్తపై పన్ను వేసిన ఘనుడు జగన్

### మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ, ప్రధాని మంత్రి నరేంద్రమోదీ అందిస్తున్న సుపరిపాలనతో, దేశంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. శనివారం నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్ జరిగిన క్లస్టర్ సమావేశంలో ఆయన పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రాలోని ఈ నెల్లూరు నగరంలో మహాకవి తిక్కన నడమాడిన నేలలోకి నేను రావడం చాలా సంతోషంగా ఉందన్నాడు. ఆయన మహాభారతాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించాడని చౌహాన్ గుర్తుచేశాడు. నరేంద్రమోదీ అందిస్తున్న చక్కటి పాలన చూసి కాంగ్రెస్సే కాకుండా ఇతర పార్టీల నేతలు కూడా ఆయా పార్టీలని వీడి బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నాడు. దేశంలోనే కాదు ఇతర దేశాలకు వెళ్లినా కూడా ప్రజలంతా మోదీ మోదీ అంటూ స్మరిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నాడు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఓడిపోతుందని, అందరూ అన్నారు, అయితే అక్కడ ప్రజలు బీజేపీకే పట్టడం జరిగిందని, అందుకు నిదర్శనం మోదీ అందిస్తున్న పాలనే కారణమన్నాడు. అలాగే చత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌ల్లో కూడా బీజేపీ విజయం కేతనాన్ని ఎగురవేసిందన్నాడు. ఇండియా కూటమి గురించి ప్రజలు పట్టించుకోవడంలేదని, మేమంతా మోదీ కుటుంబం అని అంటున్నారన్నాడు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి 400స్థానాలను గెలవబోతోందని ఆయన జోస్యం చెప్పాడు.

# బంద్‌కు టిడిపి సంపూర్ణ మద్దతు

### టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షుడు - కిడారి శ్రావణ్ కుమార్



**అరకులోయ, మార్చి 9, ప్రభాతవార్త:** ఆదివాసీల నిరుద్యోగుల సమస్యలపై నేడు జరగబోయే బంద్ కు టిడిపి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆదివాసుల నిరుద్యోగుల కోసం జరుపుతున్న బంద్ కు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. జిఓ నెంబర్ 3, స్పెషల్ డియస్సి సాధనకై చేపడుతున్న బంద్ లో టిడిపి పాల్గొంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గిరిజనులకు అన్ని విదాలుగా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో టిడిపి పార్టీ జిఓ నెంబర్ 3 ను తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగుల చేత భర్తీ చేసి ఉపాది అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.

# కన్నుల పండువగా శ్రీశైల మల్లన్న రథోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి9,ప్రభాతవార్త** మహాశివరాత్రి పురస్కరించుకోని నవాహ్నికదీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తొమి ్మదవ రోజైన శనివారం నాడు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిగాయి.తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడా ్డయి.అనంతరం లోక కల్యాణం కోసం జపాలు,పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షారి, నిత్యహోమాలు ,రుద్రహోమం,చండీహోమం,కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోషకాల పూజలు,జపానుష్టానాలు,రుద్రపారాయణలు,హోమాలు జరిపించబడ్డాయి.కన్నుల పండువగా ఇలకైలాసం శ్రీశైల మల్లన్న క్షేత్రం నిత్య ద్వేదీపానంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం ముక్కోటి దేవతలకు నెలవు.నిత్యం శివపంచాక్షారి నామ: ప్రజ్వరిల్లాతూ ఓం నమం:శివయా అంటూ భక్తాదులు పటిస్తూ శ్రీభ్రమరాంబా, మల్లికార్జునస్వామివార్ల దర్శన భాగ్యంతో పునితులౌవుతుంటారు. తమను చల్లగా చూడవయ్యా స్వామి నీ వేడుకలకు తరలి వచ్చాము అంటూ మనసారా వేడుకుంటుంటారు భక్తాదులు.అ పరమశివుని దర్శన భాగ్యం కోరకు రాష్ట్రాల సరిహద్దులను దాటి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు,మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజున స్వామిఅమ్మవార్ల రథోత్సవం జరిపించబడింది.

# 100 రోజుల్లోనే హామీలను అమలుచేస్తున్న ప్రభుత్వం

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




సమావేశంలో మాట్లాడుతున్న ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని వివేకానంద సేవా సమితి ఛైర్మన్ సిహెచ్ హన్మంతరావు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవడానికి వారికి ఆర్థిక సహాయం అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్‌బాబు, శాంతా బయోటెక్నిక్స్ ఛైర్మన్ కెవి వరప్రసాదరెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతు కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వివేకానంద సేవా సమితి ఛైర్మన్ హన్మంతరావును అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమం మున్ముందు రాకూడదని, ఎందుకంటే రైతులు ఇకముందు ఆత్మహత్యలు చేసుకోకూడదని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామి ఇచ్చారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తామని, అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తామని, ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివేకానంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

### కవిత సలహాలు తీసుకొనే కర్మ

# కాంగ్రెస్‌కు పట్టలేదు

## మాజీమంత్రి పుష్పలీల

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దిక్కుమాలిన సలహాలు తీసుకొనే కర్మ కాంగ్రెస్‌కు పట్టలేదని మాజీ మంత్రి పుష్పలీల విమర్శించారు. గాంధీభవన్‌లో ఆమె మాట్లాడుతూ లిక్కర్ రాణి కవితకి స్త్రీ సమానత్వం గురించి మాట్లాడే నైతికత లేదని ఆ విషయంలో కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కు కూడా లేదని ఆమె విమర్శించారు. బిజెపి బిఆర్ఎస్ ఒక్కటే అనడానికి నిదర్శనం ఏంటంటే రైతులకు ధర్నా చేయడానికి లభించని అవకాశం ఒక్కరోజులోనే కవితకు రావడం అని ఆమె తెలిపారు. ట్రైబల్ అసైన్మెంట్ చట్టంలోకి స్త్రీకి గౌరవం ఇచ్చింది ఇందిరాగాంధీ అని ఆమె గుర్తు చేశారు. ట్రైబల్ బిసి మహిళలు ఎస్‌సి మహిళకి చదువుకోవడానికి కోసం అవకాశం కల్పించినది కాంగ్రెస్ అని ఆమె అన్నారు. కెసిఆర్ లాంటి ద్రోహి బిడ్డవి నువ్వు కెటిఆర్‌ను మించినవ్ కొంగ దొంగజపంలాగా మహా శివరాత్రిరోజు నీ అబద్దాల ధర్నా ఉందని ఆమె ఎద్దేవా చేశారు.

# ఇఎపి సెట్-2024కి 67,896 దరఖాస్తులు

## ఇంజినీరింగ్‌కి 43,675.. అగ్రికల్చర్, ఫార్మసీకి 24,150

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ ఒకనసాగుతోంది. గత ఫిబ్రవరి నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 67,896 దరఖాస్తులు వచ్చినట్టు ఈఏపీ సెట్-2024 అధికారులు తెలిపారు. ఈఏపీ సెట్‌లో ఇంజనీరింగ్‌కి సంబంధించి 43,675 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 24,150 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. రెండింటికి కలిపి దరఖాస్తు చేసుకున్నవారు ఇప్పటి వరకు 71 మంది ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈఏపీసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ గత ఫిబ్రవరి నెల 21 జారీ చేయగా.. అదే నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 5 వరు దరఖాస్తు లను స్వీకరించన్నారు. పరీక్షలను మే 9 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు.

# డిఎడ్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత

## ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు జనవరి-2024 ఫలితాలను విడుదల చేశారు. పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాల వివరాలను శనివారం అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. విద్యార్థులు రీకౌంటింగ్ కోసం ఈ నెల 26లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 24 పరీక్షలకు 2745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 189 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలకు 2556 మంది హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 1781 మంది పాసయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 773 మంది ఫెయిలైనట్టు కృష్ణారావు తెలిపారు. పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# మహిళా స్వావలంబనకు పలు సంక్షేమ పథకాలు

## పాలకుర్తి, వర్ధన్నపేట బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** మహిళా స్వావలంబన కోసం పలు సంక్షేమ పథకాలు ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోన్నదని పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వందలాది మంది ఎమ్మెల్యేలు యశశ్వినిరెడ్డి నాగరాజు నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్‌మున్షి టిపిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లు కండువా కప్పిఆహ్వానించినారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ కవిత వెయ్యి ఎలుకలు తిని పుణ్యం కోసం తీర్థయాత్రలకు వెళ్ళినట్లు ఇప్పుడు ధర్నాలు ఆందోళనలు అంటూ బయలు దేరిందని విమర్శించారు.

ఇంత కాలం తెలంగాణ జాగృతిని పక్కన బెటిందని ఏనాడైనా మహిళలకు అన్యాయం జరుగుతుంటే గతపదేళ్లలో ఆమె గొంతు జాగృతి నుంచి విప్పారా అని నిలదీశారు. కాంగ్రెస్ మహిళలకు రూ500కు గ్యాస్ ఉచితన గృహవిద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తూ మహిళలు ఆర్థికశక్తులుగా ఎదిగేందుకు తన వంతు సహకారం అందిస్తున్నదని ఆమె తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదట మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారు అని గుర్తుచేశారు. కవిత ధర్నా చేయడం అది శివరాత్రి రోజు ఎంచుకోవడం స్వామికార్యం సకార్యం పుణ్యం పురుషార్థం కోసం చేసినట్లు ఉందని ఇది ఒకింత హస్యం గొలుపుతుందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసే అభివృద్ధి సంక్షేమపథకాలు చూసి అనేక మంది ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వస్తున్నారని ఆమె తెలిపారు. కవిత మహిళ కోసం ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు అని ఆమె సలహా ఇచ్చారు.

# అది కాలం కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చింది

## పార్లమెంట్‌లో బండి సంజయ్ హాజరు ఐదు శాతమే

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**సిరిసిల్ల బ్యూరో, మార్చి 9, ప్రభాతవార్త :** ప్రస్తుతం కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ ఇపుడు కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని పెర్కొన్నారు. రైతులపై ప్రేమ ఉన్న సిఎం అయితే అధికారంలోకి రాగానే వాతవరణ పరిస్థితులు తెలుసుకుని వెంటనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు రిపేరు చేయించాలన్నారు. ఇప్పటి వరకు కూడ రైతు రుణమాఫీ చేయలేదని ఎప్పుడు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగో నెలలో పడ్డదని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో 15 రిజర్వాయర్‌లు, మూడు బ్యారేజ్‌లు, 21 పంప్ హౌజ్‌లు ఉన్నాయని వివరించారు. ఇందులో దెబ్బతిన్న రెండు పిల్లర్లు రిపేర్ చేసి నీరు సరఫరా చేస్తే నీటి సమస్య ఉండేది కాదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాపై కోపంతో కొద్ది మెజారిటీ తగ్గించారని పార్లమెంట్ ఎన్నికల్లో నాకంటే అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలన్నారు. బండి సంజయ్‌కు బుద్ది చెప్పాలంటే వినోద్ కుమార్ ఎక్కువ మెజారిటీ ఇవ్వాలని చెప్పారు. ఎంపీగా ఉన్న బండి సంజయ్ వీర్నపల్లికి ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంట్‌లో మాట్లాడాలంటే బండికి హిందీ, ఇంగ్లీషు రాదని ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో బండి సంజయ్ హాజరు శాతం ఐదు మాత్రమేనని తెలిపారు. బిజెపి దేవుళ్ల పేరుతో ఓట్ల రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. ఒక టిఎంసి వాటర్ అంటే హైదరాబాద్‌లో ఉన్న హుస్సేన్‌సాగర్ నీళ్లతో సమానమని కెసిఆర్ ఉంటే ఏదో రకంగా నీళ్లు తెచ్చేవారని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నట్లు కెటిఆర్ వివరించారు. కెసిఆర్ ఉంటే కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను వీలైనంత తొందరగా రిపేరుచేసి రైతులకు నీళ్లు ఇచ్చేవారని తెలిపారు. ఈ నెల 12న కరీంనగర్‌లో నిర్వహిస్తున్న కదనబేరి సభను విజయవంతం చేయాలని కెటిఆర్ కోరారు.

# మైనార్టీ వెల్ఫేర్ ప్రత్యేక కార్యదర్శిగా ఇక్బాల్

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీగా తఫ్సీర్ ఇక్బాల్‌ను నియమించింది. ప్రస్తుతం ఆయన ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) డిఐజీగా పనిచేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికమారి ఉత్తర్వులు విడుదల చేశారు. కాగా ఇప్పటి వరకూ మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికిగిరి ఒమర్ జలీల్ ఈ బాధ్యతలను నిర్వర్తించారు. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకూ ఇక్బాల్ ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్‌లో డిఐజీగా అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఉద్యోగులపై మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు అనుచితం

## నిరసన కార్యక్రమం చేపట్టిన యుటిఎఫ్ టిఎస్

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులకు మొదటి తారీఖున వేతనాలను ఇవ్వడానికి ఓర్వలేని మాజీ మంత్రి హరీష్ రావు ఉద్యోగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. వెంటనే హరీష్ రావు ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. హరీష్ రావు వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ రాష్ట్రకమిటీ అధ్వర్యంలో హైదరాబాద్‌లో నిరసన ర్యాలీని నిర్వహించారు. మాజీ మంత్రి హరీష్ రావు రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల నుంచి ఉద్యోగులను వేరేచేసే పద్ధతిలో మాట్లాడటం చూస్తుంటే ఓటమి నుంచి తేరుకున్నట్టు లేదని అనిపిస్తుందన్నారు.

**ఉద్యోగులకు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టొద్దు: గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం**

రాష్ట్రంలోని రైతులు, ఉద్యోగులకు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా బిఆర్ఎస్ పార్టీ నేత తన్నీరు హరీష్‌రావు వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలిపింది. రాష్ట్రంలోని రైతులకు రైతు బంధు పథకం పెట్టుబడి సాయం ఇవ్వకుండా, ఏసీ గదుల్లో కూర్చునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడమేమిటని హరీష్‌రావు వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో దీనిపై తెలంగాణ గెజిటెట్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు శనివారం ఖండించారు.

### ఆస్తి కోసం తండ్రిని హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన కొడుకు

**హైదరాబాద్ (వనస్థలిపురం), మార్చి 9, ప్రభాత వార్త:** ఆస్తికోసం తండ్రిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన కసాయి కొడుకును వనస్థలిపరం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌ఉ తరలంచారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సాహెబ్‌నగర్ వెంకటేశ్వర వీకర్ సెక్షన్ కాలనీలో రుద్రపల్లి మైసయ్య (67) తన కుమారుడు శేఖర్ (42)తో కలిసి నివాసముంటున్నాడు. కాగా మైసయ్యకు మహేశ్వరం మండలం మాదాపూర్‌లో 1.20 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని మైసయ్య విక్రయించి ఆ డబ్బును కుమారుడు శేఖర్‌కు ఇచ్చాడు. అయితే మైసయ్య విక్రయించిన భూమి ప్రభుత్వ భూమి అని తేలడంతో డబ్బును తిరిగి ఇవ్వాలని భూమిని కొన్న వ్యక్తి మైసయ్యను అడిగాడు. మైసయ్య తన కుమారుడు శేఖర్‌ను డబ్బు ఇవ్వమని లేకుంటే ఉరి వేసుకుంటానని తరచూ కొడుకుతో గొడవ పడేవాడు. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన తండ్రి కొడుకులకు మధ్య గొడవ జరిగింది. శేఖర్ తన తండ్రి మైసయ్యను గొంతు నులిమి చంపి లుంగీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించాడు. వనస్థలిపురం పోలీసుకులు తన తండ్రి ఉరి వేసుకుని చనిపోయినట్లు ఫిర్యాదు చేసాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న తరుణంలో పోస్టుమార్టం నివేదిక వచ్చింది. పోస్ట్‌మార్టం నివేదికలో మైసయ్యను గొంతు నులిమి హత్య చేసినట్లు రావడంతో పోలీసులు శేఖర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా శేఖర్ తన తండ్రిని హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు శేఖర్‌ను అతనికి సహకరించిన మరో వ్యక్తి అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

# అభివృద్ధే లక్ష్యంగా అడుగులు

## హుజూర్‌నగర్‌లో రహదారులకు రూ.5.30 కోట్లు విడుదల

## కోదాడలో షాదీఖానాకు రూ.3 కోట్లు విడుదల

## నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## హుజూర్‌నగర్, సూర్యాపేటల్లో మంత్రి ఉత్తమ్ పర్యటన

**ప్రభాతవార్త, సూర్యాపేట :** అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాం ... పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం. అధికారులపై ఇక రాజకీయ పరమైన ఒత్తిడిలు ఉండవు. ప్రజలకు ప్రజాపాలన అందించండి. అధికారులు చిత్తశుద్ధితో నిజాయతీగా పనిచేయండి. అభివృద్ధి పనులను సమర్ధవంతంగా అమలు చేయండి. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు, గ్యారెంటీలు అందేలా చూడండి. అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ రాజీ పడదు. తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పును శాసనసభ ఎన్నికల్లో ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారులు తమ పనితీరులో ఎక్కడ కూడా నిజాయతీ తగ్గకుండా చిత్తశుద్ధితో పనిచేయాలి. ముందుకు సాగాలి. అందరి ప్రశంసలను పొందాలి. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్ళు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హుజూర్‌నగర్, సూర్యాపేట నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా, సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. పలు సూచనలు ఇచ్చారు. రెండు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.2.25 కోట్లతో సిటిస్కాన్ మిషన్‌ను మంజూరు చేయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా మీ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. మేళ్ళచెరువు మహాశివరాత్రి జాతరకు రూ.1కోటి మంజూరు చేయించామన్నారు. ముస్లీం బజార్‌లో షాధిఖానా మంజూరు చేయించారు. కోదాడలోని ఈద్గాలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రూ.2కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కోదాడలో షాదీఖానాకు రూ.3కోట్లు మంజూరు చేయించినట్లు మంత్రి స్పష్టం చేశారు. క్రిష్టియన్ స్మశాన వాటికకు రూ.50లక్షలు మంజూరు చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కృష్ణానదిలో పులిచెంతల బ్యాక్ వాటర్ నందు గతంలో పైప్‌ల ద్వారా త్రాగునీరు



శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు

సరఫరా చేసినందున తిరిగి అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కోదాడలో రూ.5కోట్లతో నూతనంగా నిర్మాణం చేసిన కోదండ రామచంద్రస్వామి వారి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. కోదాడ ఈద్గాను పరిశీలించారు. మత పెద్దలతో ప్రజాప్రతినిధులతో చర్చించారు. సూర్యాపేటలో భరోసా షీటింగ్ కార్యాలయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. సూర్యాపేట జీజీహెచ్ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణ పనులు చేపట్టనున్న సూపర్ స్పెషాలిటీ టీచింగ్ ఆసుపత్రి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్, కలెక్టర్ ఎస్.వెంకటరావు, ఎస్పీ రాహూల హెగ్డే, జీజీహెచ్ పర్యవేక్షకులు మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మిత్రధర్మం పాటించి ఒక లోక్‌సభ స్థానం కేటాయించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మిత్రధర్మం పాటించి తమకు ఒక లోక్‌సభ నస్థానం కేటాయించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ పార్టీని కోరారు. రాష్ట్రంలో బీజేపీని నిలువరించాలని తమకు సీటు కేటాయించాలన్నారు. తాము పోటీ చేసేందుకు వీలున్న 5 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్లామని.. వాటిలో ఒకటి కేటాయించాలని కూనంనేని కోరారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, ఎన్ బాలమల్లేష్‌తో కలిసి కూనంనేని సాంబశివరావు శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించిన 4 ఎంపీ స్థానాల్లో ఒకటి తాము కోరిన సీటు ఉందని కూనంనేని గుర్తు చేశారు. బీజేపీ మరింత దూకుడుగా సాగుతోందని, ఇండియా కూటమిలో పార్టీలను చీల్చడమో లేదా బెదిరించి లొంగదీసుకోవడమో చేస్తుందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా ఆచరయోగ్యంగా ఆలోచించాలని సూచించారు. అన్నీ పార్టీలను కలుపుకున్నచోట కాంగ్రెస్ విజయం సాధించిందని.. కలుపుకోనిచోట దెబ్బతిన్నదని కూనంనేని గుర్తు చేశారు. ఇదే విషయం ఇటీవల జరిగిన ఎన్నికల్లో నిరూపితం అయిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో బీఎస్పీ కలవడం దురదృష్టకరమన్నారు. నిన్న, మొన్నటి వరకు బీఆర్ఎస్‌కి వ్యతిరేకించిన బీఎస్పీ వైఖరిలో ఇంతలోనే ఎందుకు అంత మార్పు వచ్చిందని విస్మయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముద్దాయిని చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రజల్లో అనుమానాలు సృష్టించే రీతిలో బీఆర్ఎస్ నేతలు ప్రకటనలు చేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. రాష్ట్రంలో నీటిఎద్దడి సమస్యలను పరిష్కరించడం కోసం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికలకు ముందు మాత్రమే ప్రధాని రాష్ట్రానికి వచ్చిపోతున్నారు తప్ప.. తెలంగాణకు అవసరమైన పనులు, హామీలను అమలు చేయడం లేదని కూనంనేని సాంబశివరావు విమర్శించారు.




# పన్ను ఎగవేతదారులపై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా పన్ను ఎగవేతలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టిసారించింది. దీనికిగాను పన్ను ఎగవేతదారులపై దాడులు చేసేందుకు మొబైల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్లను పెంచాలని నిర్ణయించింది. జీఎస్టీ, ఇతర పన్నుల ఎగవేతలను అరికట్టేందుకు నిఘా నెట్‌వర్క్‌ను మెరుగుపరచాలని, అలాగే వారిపై నిఘా పెంచాలని అధికారులను ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు దాడులు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇసుక తవ్వకాలు, విక్రయాల ద్వారా రోజుకు కోటి రూపాయల మేర ఆదాయం రాగా, ప్రస్తుతం రోజుకు 3 కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే పన్ను ఎగవేతదారులపై దాడులు చేస్తున్న పరిస్థితుల్లో జీఎస్టీ వసూళ్లు నెలకు దాదాపు 350 కోట్ల రూపాయల మేర పెరిగాయి.

# గొర్రెల స్కామ్‌లో మరో పశుసంవర్ధక అధికారి

## కొనుగోలుదారులకు సొమ్ములిచ్చేందుకు లంచం

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త :** గొర్రెల కుంభకోణంలో లోతుగా విచారణ చేసేకొద్దీ మరికొందరు పశు సంవర్ధక శాఖలోని అధికారుల అవినీతి పాత్ర ఒక్కొక్కటిగా వెలుగు చేస్తున్నాయి. తాజాగా మరో అసిస్టెంట్ డైరక్టర్ పాత్ర ఈ కుంభకోణంలో ఉన్నటున విచారణ అధికారులు గుర్తించారు. తెలంగాణలో సంచలనంగా తయారైన బిఆర్ఎస్ ప్రభుత్వ గొర్రెల పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తును అవినీతి నిరోధక శాఖ వేగవంతం చేసింది. ఈ కేసులో ఒక్కొక్కటిగా అవినీతి చిట్టా బయటకొస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో పశు సంవర్ధక శాఖ అధికారి అవినీతికి పాల్పడినట్లు బయట పడింది. ఇందులో పశు సంవర్ధక శాఖలో అసిస్టెంట్ డైరక్టర్ (ఎడి)గా పనిచేస్తున్న అధికారి పాత్ర ఉన్నట్లు వెలుగులోకి తీసుకొచ్చిరు. ప్రధానంగా గొర్రెలను లబ్దిదా రులకు పంపిణీ చేసిన తదుపరి వాటికి నిధులు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# అప్పుల ఊబిలో కూరుకుపోయిన దేశం, ఎపి

## తెలుగు రాష్ట్రాల్లో ప్రజాశాంతి పార్టీ పోటీ

## విశాఖ ఎంపిగా కె.ఎ.పాల్, వరంగల్ ఎంపిగా బాబుమోహన్ ఎన్నికల బరిలోకి



సమావేశంలో మాట్లాడుతున్న డా.కె.ఎ.పాల్. చిత్రంలో బాబుమోహన్

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తమ పార్టీ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేస్తుందని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కె.ఎ.పాల్ చెప్పారు. తమ పార్టీ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉందని, ఈ మేరకు తమ పార్టీ కోర్ కమిటీ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌తో చర్చలు జరుపుతున్నదని ఆయన తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీమ ంత్రి, సినీనటుడు బాబుమోహన్‌తో కలిసి కె.ఎ.పాల్ మాట్లాడారు. తాను విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గం నుంచి, బాబు మోహన్ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటి చేస్తారని, ఎపిలో ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగానే 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు పోటి చేస్తామని తెలిపారు.

దేశం, ఉభయ తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని, గతంలో కాంగ్రెస్ పార్టీ సంవత్స రానికి ఒక లక్ష కోట్లు అప్పు చేస్తే, బిజెపి, వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాలునెలకు లక్ష రూపాయల చొప్పున అప్పులు చేశాయని, దేశంలో, రాష్ట్రాలలో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజల సంక్షేమానికి, అప్పుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి తమ పార్టీ ఎన్నికల బరిలోకి దిగిందని పాల్ వివరించారు. 7 దశాబ్ధాలుగా కుటుంబ పాలనలకు ప్రజలు ఓట్టు వేసి అధికారం కట్టబెట్టారని, ఇకనైనా ఒక్కసారి తమ పార్టీకి అధికారం అందించాలని కోరారు. బాబుమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని, వరంగల్‌లో పుట్టి పెరిగిన తాను ఆ ప్రాంత ప్రజలకు సేవలు చేయడానికి ప్రజా శాంతి పార్టీలో చేరి వరంగల్ నుంచి పోటి చేస్తున్నానని చెప్పారు. దేశంలో అవినీతి, అప్పులు లేని పాలన రావాలంటే కె.ఎ.పాల్ అధికారంలోకి రావాలని సూచించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రోశయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి మమతా వెంకట్‌రెడ్డి, కోశాధికారి జ్యోతి బెగల్, రాష్ట్ర కో-ఆర్డినేటర్లు పి.వి.రావు, ధన్‌రాజ్, సుబ్బారావు పాల్గొన్నారు.

# ఈ వ్యర్థాలతో చర్మ సౌందర్యం ..



వ్యర్థాలు అంటూ వంటింట్లో చాలా పదార్థాల్ని పడేస్తుంటాం. కానీ వాటితోనూ బోలెడన్ని ఉపయోగాలున్నాయని తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాం. గుడ్డు పెంకులు కూడా అలాంటివే! ఇంటి మొక్కలకు ఎరువుగా, చీడపీడల్ని నివారించడానికి.. ఇలా పలు రకాలుగా ఉపయోగపడే ఇవి చర్మ సౌందర్యాన్ని పెంపొందించ డంలోనూ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు అదెలాగో తెలుసుకుందాం..

**ముఖానికి మెరుపు ....**

చర్మంపై ఏర్పడే మృతకణాల వల్ల ముఖం అంద విహీనంగా కనిపిస్తుంది. అయితే వాటిని తొలగించి.. వాటి స్థానంలో కొత్త కణాల్ని ఉత్పత్తి చేసే గుణాలు గుడ్డు పెంకుల్లో ఉన్నాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులోని క్యాల్షియం కొత్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందుకోసం మన చేయాల్సిందల్లా. కొన్ని గుడ్డు పెంకుల్ని తీసుకొని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత వాటిని మెత్తటి పొడిలా చేసుకొని.. ఒక గుడ్డ తెల్లసొలో వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంటయ్యాక కడిగేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ వల్ల ముఖానికి తేమ అందుతుంది. ఇది చార్మనికి ఎక్స్ ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. తద్వారా మృతకణాలు తొలగిపోయి ముఖం మెరుపును సంతరించుకుంటుంది. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే సత్వర ఫలితం ఉంటుంది.

సున్నితమైన చర్మమా? ...

సున్నితమైన చర్మం ఉన్న వారు ఏ వాతావరణాన్నీ తట్టుకోలేదు. ఎండ వేడికి త్వరగా కందిపోవడం, చల్లటి వాతావరణంలో చర్మం పొడిబారిపోవడం, ఎర్రటి దద్దుర్లు.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఇలాంటి వారు గుడ్డు పెంకుల్ని ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు. ఇలాంటి వారు గుడ్డ, పెంకుల్ని ఉపయోఇస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం గుడ్డు పెంకుల్ని బాగా కడిగి పొడి చేసుకోవాలి. ఒక బౌల్ యాపిల్ సిడార్ వెనిగర్ తీసుకొని.. ఈ పొడిని అందులో వేసి బాగా కలుపుకొని ఐదు రోజుల పాటు నాననివ్వాలి.ఆ తర్వాత ఒక కాటన్‌ని ఈ మిశ్రమంలో ముంచి, పిండి ముఖానికి అప్లై చేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుముఖం పట్టడం గమనించచ్చు.

.. మచి ఫలితాన్నిస్తుంది కదా అని ఏదైనా అతిగా వాడితే అనర్థమే.. అలాగే గుడ్డు పెంకుల్లోని క్యాల్షియం కూడా మోతాదుకు మించితే మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ ప్యాక్‌లో ఎంత వాడాలన్న విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల్ని సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది.



# జీవిత పోరాటాన్నే పాఠంగా బోధిస్తూ..



**గృహహింసను భరించలేక భర్త నుంచి విడిపోయి, ఆర్థిక భారాన్ని, కన్నీటి సాగరానికి ఎదురీది సక్సెస్‌ను అందుకోవడం మహిళలకు తెలిసినంతగా బహుశా మరెవ్వరికీ తెలియదేమో. అన్ని ప్రతికూలతలను అధిగమించి అచెంచల సంకల్పంతో జీవితాలను మార్చుకోవడంలో వారి పట్టుదల, శ్రమ అసాధారణం. అలాంటి స్ఫూర్తి దాయకమైన మహిళా ఐఎఎస్ అధికారి సక్సెస్ స్టోరీ గుర్తించి తెలుసుకుందాం..**

మధ్యప్రదేశ్‌లోని మండై గ్రామంలోని గిరిజన కుటుంబంలో పుట్టింది సవిత ప్రధాన్. ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతున్న ఆ కుటుంబంలో సవితకు లభించిన స్కాలర్‌షిప్ ఆమె చదువుకు ఆధారం. అలా కష్టపడి 10తరగతి పూర్తి చేసి తన గ్రామంలో టెన్త్ చదివిన తొలి అమ్మాయిగా నిలిచింది. ఆ తర్వాత ఆమెకు 7 కి.మీ దూరంలో కాలేజీలో చేరింది. ఆమె ఫీజు కట్టేందుకు తల్లి పార్ట్ టైం ఉద్యోగం చేసేది. డాక్టర్ కావాలన్న ఆశయంతో సైన్స్‌ని ఎంచుకుంది. కానీ 16 ఏళ్ల వచ్చాయో లేదో పెళ్లి చేశారు తల్లిదండ్రులు. బాగా డబ్బున్న కుటుంబం అన్న ఒకే ఒక్క కారణంతో సవితకు ఇష్టం లేకుండానే ఆమె పెళ్లి జరిగిపోయింది. ఇక్కడే సవిత జీవితంలో మరో మలుపు తిరిగింది. పెళ్లి తరువాత జీవితం దుర్భరంగా మారిపోయింది. అటు అత్తమామ వేధింపులు ఇటు, భర్త హింస మొదలైంది.కొటిన చంపేస్తానని బెదిరించేవారు భర్త. గర్భవతిగా ఉన్నప్పుడు కూడా తిండి సరిగా పెట్టేవారుకాదు. దొట్టెల్ని దాచుకుని దొంగచాటుగా తినేది. ఇదనదరు పిల్లలు పుట్టిన తరువాత కూడా ఇది ఆగలేదు. నరకం చూసింది. ఈ బాధలు తట్టుకోలేక ఇక జీవితాన్ని ముగించుకవోఆలని నిర్ణయించుకుంది. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకోబోతుండగా కిటికీలోంచి అత్తగారు చూసింది. అయినా ఏమాత్రం జాలి చూపలేదు సరిగదా. మరింత వేధించసాగింది. దీనికి తోడు రాక్షసుడివలె మారిన భర్త చివరికి తన కుఆరుడిని కూడా కొట్టడం మొదలు పెట్టాడు. దీంతో ధైర్యానినన కూడగట్టుకున్న సవిత తన పిల్లల కోసం బ్రతకాలని గట్టిగా భావించింది. కేవలం 2700 రూపాయలతో పిల్లలిద్దరితో ఇంటినుంచి బైటపడింది. తన జీవితాన్ని నిలబెట్టుకోవడానికి బ్యూటీ సెలూన్‌ను మొదలుపెట్టింది. ఇది చాలక పిల్లలకు ట్యూషన్లు చెప్పేది. ఇళ్లలో పనిచేసేది. దొరికిన పని అల్లా చేసేది. ఇది ఇలా సాగుతూండగానే



తల్లిదండ్రులు తోబుట్టువుల సాయంతో భోపాల్‌లోని బర్కతుల్లా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో బిఎ డిగ్రీ చేసింది. డిగ్రీ చదువుతుండగానే సివిల్ సర్వీసెస్ గుఇరంచి తెలిసి వచ్చింది. మంచి జీతం, జీవితం రెండూ ఉంటాయని గ్రహించింది. ఇక అంతే కృషి, సంకల్పంతో తొలి ప్రయత్నంలోనే విజయం సాధిచింది. 24 ఏళ్ల వయసులో ఐఎఎస్ సాధించింది. తొలుత చీఫ్ మున్సిపల్ ఆఫీసర్‌గా ఆ తర్వాత వరుస ప్రమోషన్లను సాధించింది. ప్రస్తుతం, ఆమె గాయలియర్ అండ్ చంబల్ ప్రాంతాలకు తొలి అర్బన్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకున్న తర్వాత ఆమె మరో పెళ్లి కూడా చేసుకుంది. అంతేకాదు తనలాంటి మహిళలకు, అమ్మాయిలకు ధైర్యాన్నిచ్చేలా హిమ్మత్ వాలీ లడ్కియాన్ అనే యూట్యూబ్ ఛానెల్ కూడా స్టార్ట్ చేసింది. ఏ మీ అమ్మాయి మౌనంగా బాధపడకూడదనేదే ఆమె ఉద్దేశం. తన జీవిత పోరాటాన్నే పాఠంగా బోధిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది సవిత. □

# దువ్వెన శుభ్రతకు వెనిగర్ !



దువ్వెనలో మురికి పేరుకుని నల్లగా కనిపిస్తే తప్ప దాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాసే ఉండదు కొందరికి. కానీ ఆ నిర్లక్ష్యం మనకి ఎంత చేటు చేస్తుందో తెలుసా? తల్లో చుండ్రు, ఇన్‌ఫెక్షన్లు రావడానికి ఈ మురికే కారణం. అందుకే ఎప్పటికప్పుడు దువ్వెనలని ఇలా శుభ్రం చేసేకుందాం...

❋. బేకింగ్ సోడాలో కాసిని నీళ్ల కలిపి ఈ మిశ్రమంలో దువ్వెనను కనీసం అరగంట నాననివ్వాలి. ఆపై టూత్ బ్రష్‌తో తెల్గిగ్గా శుభ్రం చేసేయొచ్చు.

❋. వెడల్పాటి గిన్నెలో కొద్దిగా షాంపూ వేసి, తగినన్ని నీళ్ల కూడా వేసి ఆ నీటిలో హెయిర్ బ్రష్‌ను ఓ ఐదు నిమిషాలు ఉంచాలి. మురికంతా పోయి దువ్వెన శుభ్రపడుతుంది.

❋. వెనగర్ సహజ క్రిమిసంహారకం. ఒక బౌల్‌లో కొద్దిగా వెనిగర్ వేసి తగినన్ని నీళ్ల కలిపి దువ్వెనలని ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడగాలి. వెనిగర్‌కి బదులుగా నిమ్మరసాన్నీ ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. ఇవి మురికిని తొలగించడంతోపాటు చక్కని పరిమళాన్ని కూడా ఇస్తాయి. □

# పనిని నాణ్యతగా చేద్దాం !

**ఎంత పనిచేశాం అన్నది ముఖ్యం కాదు.. ఎంత బాగా చేశాం అన్నది ముఖ్యం. మరి ఆఫీసులో, ఇంట్లో గుట్టలుగా పేరుకున్న పనిని పద్ధతిగా, నాణ్యంగా చేయడం ఎలా అని ఎప్పుడైనా**



**ఆలోచించారా? ఆలోచించండి. లేదంటే పనిని ఆస్వాదించడం మానేసి, ఒత్తిడిగా భావిస్తారు.**

★. ఒకదాని తర్వాత మరొకటి చేసుకుంటూ వెళ్లిపోవడం కాకుండా మీపనిని విభజించుకోండి. అరగంటలోపు పూర్తయ్యేవి చిన్నవి. అంతకన్నా ఎక్కువ సమయం పట్టేవి పెద్దవి. ముందు పెద్దవి చేసేస్తే చిన్నవేముంది. చకచకా చేసుకుంటూ వెళ్లొచ్చు అనిపిస్తుంది కదా! కానీ చిన్నవే తొలుత పూర్తిచేయండి. ఏముందిలే అనుకుంటాం కానీ వీటినే త్వరగా మర్చిపోతాం.

★ మన ఆడవాళ్ల పరిస్థితే విచిత్రం. ఆఫీసులో పని చేయాలి. ఇంటి బాధ్యతలనూ ఓ కంట కనిపెట్టుకోవాలి.

ఆ రోజు భర్త, పిల్లలకు గుర్తు చేయాల్సినవి ఏమైనా ఉన్నాయా? ఇంట్లో గమనించుకోవల్సిన విషయాలు, పిల్లలు పూర్తిచేయాల్సిన హోంవర్క్‌లు వంటివి ఏమైనా ఉంటే ముందుగానే వాళ్లకో మెసేజ్ పెట్టేయండి. పని మీద నుంచి దృష్టి పక్కకు మళ్లదు.

★ ఆఫీసులో కొన్ని మీరే పూర్తి చేయాలి. వాటితో సమస్య ఉండదు. మరికొన్ని ఇతర విభాగాలతో కలిసి చేసేవి ఉంటాయి. ఇలాంటి వాటి విషయంలో వాళ్లతో ఎలా చేయాలన్నది ముందుగానే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో హడావుడి, పొరపాట్లకు తావుండదు. మర్చిపోతామని జాబితాగా రాసుకుని పెట్టుకోవడం చాలామందికి అలవాటే! మంచిదే కానీ అది కళ్ల ముందు కనిపిస్తోంటే తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుందట. కాబట్టి, పక్కన పెట్టేయండి. □


# శనగలతో సూపర్ రుచులు

**తెల్లటి కాబూలీ శనగలు. గోధుమ రంగు దేశీ శనగలు వేటికవే మహా రుచి. నానబెట్టి మొలకలొచ్చాక తిన్నా, ఉడికించి గుగ్గిల్లు తిన్నా మంచి పోషకాహారం. ఇక శనగలతో చేసే వంటలైతే చేసే వంటలైతే వహ్వా అనిపిస్తాయి. వాటిల్లో మీ కోసం కొన్ని..**

## కొబ్బరితో కూర...

**కావలసినవి :** శనగలు- 2 కప్పులు, ఉల్లి తరుగు- అర కప్పు, టొమాటో గుజ్జు, బచ్చలికూర తరుగు, కొబ్బరి కోరు- కప్పు చొప్పున, కొబ్బరి పాలు- అర కప్పు, ఆలివ్ నూనె-1 టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు-1, జీలకర్ర-చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, ధనియాల పొడి, కారం, గరం మసాలా-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా,ఉప్పు-తగినంత, నిమ్మరసం-ఒకటిన్నర చెంచా, కొత్తిమీర తరుగు- అర కప్పు.

**తయారీ :**. ముందు రాత్రి నానబెట్టిన శనగలను నీళ్ల తీసేసి, కడిగి ఉడికించాలి. అడుగు భాగం మందంగా ఉన్నా పాత్రలో నూనె కాగాక.. బిర్యానీ ఆకు, జఅలకర్ర అల్లం వెల్లుల్లి ముద్ద, ఉల్లి తరుగులను లేత గోధుమ రగు వచ్చేవరకూ వేయించాలి. అందులో టొమాటో గుజ్జు, ధనియాల పొడి, కారం, గరం మసాలా, పసుపు, ఉప్పు వేయాలి. రెండు నిమిషాలు వేయించి, ఉడికిన శనగలు, కొబ్బరి పాలు, బచ్చలికూర తరుగు, అర కప్పు నీళ్ల జతచేసి ఉడికించాలి. ఆరేడు నిమిషాల తర్వాత కొబ్బరి , నిమ్మరసం, కొత్తమీర తరుగు వేసి.. ఒక నిమిషం ఉంచి దించేయాలి. అన్నం, రొట్టెలు, క్వినోవా.. ఎందులోకైనా సూపర్‌గా ఉంటుందీ కూర.



## ఫలాఫెల్...



**కావలసినవి :** శనగలు-2 కప్పులు, శనగపిండి లేదా మైదా-2 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు-అర కప్పు, వెల్లుల్లి తరుగు-చెంచా, ధనియాల పొడి-2 చెంచాలు, జీలకర్ర చెంచా, మిరియాల పొడి-చెంచా, కారం-అర చెంచా, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి ముద్ద - అర చెంచా, కొత్తిమీర తరుగు - అర కప్పు, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** శనగలు కడిగి 12 గంటలు నానబెట్టాలి. వీటికి కాసనత గాల తగలాలి కనుక మూత పెట్టకుండా శుభ్రమైన వస్త్రాన్ని కప్పాలి. ఆ నీళ్ల తీసేసి కడిగి మిక్సీ జార్‌లోకి తీయాలి. అందులో శనగ లేదా మైదాపిండి, ఉల్లి, వెల్లుల్లి తరుగు, ధనియాల పొడి, జీలకర్ర, మిరియాల పొడి, కారం, ఉప్పు, పచ్చిమిర్చి ముద్ద, కొత్తిమీర తరుగు వేసికాస్త బరకగా ఉండేలా గ్రేండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని నిమ్మకాయంత ఉండలు చేసి కాగుతున్న నూనెతో వేయించుకుంటే సరిపోతుంది. ఇవి కొబ్బరి పచ్చడితో మరింత కమ్మగా ఉంటాయి.

## పంజాబీ ఛోలే...

**కావలసినవి :** శనగలు-2 కప్పులు, టొమాటో గుజ్జు-రెండున్నర కప్పు, ఉల్లి తరుగు కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద- ఒకటిన్నర చెంచా, యాలకులు -5, బిర్యానీ ఆకులు-2. దాల్చినచెక్క-అంగుళం ముక్క మిరియాలు పావు చెంచా , లవంగాలు -4, ఉప్పు-తగినంత, ఛోలే మసాలా-3 చెంచాలు, గరం మసాలా - పావు చెంచా, కారం-అర చెంచా, కొత్తమీర, తరుగు-అర కప్పు, జీలకర్ర పొడి-ఒకటిన్నర చెంచా, సన్నగా తరిగిన అల్లం పాదుచెంచా,మెంతి ఆకుల పొడి-అర చెంచా, నూనె-2 చెంచాలు, నెయ్యి-ఒక టేబుల్ స్పూన్.



**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి నానబెట్టి, ఆ నీళ్ల తీసేయాలి. వాటికి ఐదు కప్పుల నీళ్లు, ఉప్పు జతచేసి కుక్కర్‌లో ఐదు విజిల్స్ వచ్చేవరకూ ఉడికించాలి. కడాయిలో నూనె వేడయ్యాక బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క మిరియాలు, యాలకులు, లవంగాలు వేయాలి. మంచి వాసన వస్తుండగా అల్లం వెల్లుల్లి ముద్ద , ఉల్లి తరుగు వేసి బంగారు రంగు వచ్చేవరకూ వేగనివ్వాలి. అందులో టొమాటో గుజ్జు వేసి ఉడికించాలి. మధ్యలో అడుగంటకుండా కలియబెడుతుండాలి. పావు గంట తర్వాత ఛోలే మసాలా, కారం ఉప్పు, జీలకర్ర పొడి, ఉడికించిన శనగల, కప్పు నీళ్ల ఇంకో ఆరేడు నిమిషాలు ఉడికించాలి. నీళ్ల ఇగిరి, చక్కగా ఉడికిందనుకున్నాక.. నెయ్యి, అల్లం తరుగు, గరం మసాలా, మెంతి ఆకులు పొడి, కొత్తిమీర తరుగు వేసి కలియబెట్ట దించేయాలి. అంతే ఘుమఘుమలాడే పంజాబీ ఛోలే తిని ఆనందించడమే తరువాయి.

## హమ్మస్ తాహినీ..

**కావలసినవి :** ఉడికించిన శనగలు-కప్పున్నర, నువ్వులు-ముప్పావు కప్పు, ఆలివ్ నూనె-4 టేబుల్ స్పూన్లు నిమ్మరసం-2 టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు-2, ఉప్పు-తగినంత, రెడ్ పెప్పర్ ఫ్లేక్స్-అర చెంచా. కొత్తమీర తరుగు-చారెడు, సన్నగా తరిగిన ఉల్లి, టొమాటో, కీరదోస ముక్కలు-అన్నీ కలిపి అర కప్పు, పిటా బ్రెడ్-150 గ్రాములు.

**తయారీ :** ముందుగా నువ్వులను వేయించాలి. వాటికి రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె జతచేసి రుబ్బి, తాహినీ తయారుచేసుకోవాలి. పిటా బ్రెడ్‌ను కాస్త వేడి చేయాలి. మిక్సీ జార్‌లో ఉడికించిన శనగలు, కొన్ని నీళ్ల, మిగిలిన ఆలివ్ నూనె, నిమ్మరసం, వెల్లుల్లి రెబ్బలు ఉప్పు, తాహినీ వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ఒక ప్లేటులోకి తీసి రెడ్ పెప్పర్ ఫ్లేక్స్ కొత్తిమీర తరుగు ఉల్లి టొమాటో, కీరదోస ముక్కలతో గార్నిష్ చేసి. పిటా బ్రెడ్‌తో సర్వ్ చేయాలి.



## చనా పులావ్ ...



**కావలసినవి :** శనగలు-2 కప్పులు, బాస్మతి బియ్యం-కప్పున్నర, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ-1, పచ్చిమిర్చి-4, వెల్లుల్లి రెబ్బలు-4, అల్లం ముద్ద-చెంచా, దాల్చినచెక్క-అంగుళం ముక్క, బిర్యానీ ఆకులు-2, మిరియాలు-అర చెంచా, బ్లాక్ కార్డమం-1, లవంగాలు-5, జీలకర్ర-టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-చారెడు.

**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి కడిగి నానబెట్టాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో నూనె కాగాక.. ఉల్లితరుగును వేయించాలి. అది కాస్త వేగాక, దాల్చినచెక్క బిర్యానీ ఆకులు, మిరియాలు, బ్లాక్ కార్డమం, లవంగాలు జీలకర్ర, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముద్ద వేసి రెండు నిమిషాలు వేగనివ్వాలి. అందులో 8 కప్పుల నీళ్ల శనగలు వేసి కలియతిప్పి.. సెగ పెంచాలి. నీళ్ల మరుగుతున్నప్పుడు కడిగిన బియ్యం, ఉప్పు వేసి మీడియం సెగ మీద ఉడికించాలి. దించే ముందు నెయ్యి కొత్తిమీర వేయాలి. అంతే ఆహా అనిపించే రుచీ, పరిమళాలతో చనా పులావ్ తయారైపోతందుఇ. కీర దోస రైతాతో తింటే అదుర్స్ అనాల్సిందే ! □

# ప్రభువు త్యాగం గొప్పది..



'ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము' (రోమా 6:23).'మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త, దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును' (1 యోహాను 1:9). మనమంతా పాపం చేశాం. ఇందులో ఏ అనుమానం లేదు. చేసిన పాపానికి ధర్మశాస్త్రం ప్రకారం శిక్షను అనుభవించాలి. ఆ శిక్ష 'నిత్యనరకం'. అయితే మన దేవుడైన యేసుక్రీస్తు మనందరి దోషాలను, పాపాలను తనపై వేసుకుని, మనకు బదులుగా ఆయన శిక్షను అనుభవించాడు. 'కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు' (రోమా 8:1). ఇప్పటివరకూ పాపపు అంధకారంలో జీవిస్తున్న వారు ఎవరైనా సరే, క్రీస్తుయేసు నామంలో క్షమాపణలు వేడుకుంటే చాలు, ఉచితంగా రక్షణ భాగ్యం లభిస్తుంది. త్వరలో 'గుడ్‌ఫ్రైడే' రానున్నది. ప్రపంచమంతా ప్రభువు మరణాన్ని గుర్తుచేసుకుని, ఆయనను ఆరాధించేందుకు సిద్ధపడుతున్నది. యేసుక్రీస్తు నామంలో తప్ప మరే నామంలో రక్షణ లేదని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. చాలామంది ఆచారాలు, సంప్రదాయాలు, క్రమశిక్షణతో కూడిన దైనందిన జీవితం, కులం, మతం, జాతిని బట్టి గర్విస్తుంటారు. ఇవన్నీ స్వనీతి. వీటినిబట్టి ఎవరూ తమకుతాముగా నీతిమంతులుగా తీర్చబడలేరు. నీతిమంతుడైన యేసుప్రభువు అనుగ్రహించే కృపను బట్టి, ఆయన ఇచ్చే ఉచిత రక్షణను బట్టి తప్ప ఏవిషయంలోనూ మనం గర్వించలేం. కాబట్టి దేవుడు అనుగ్రహించే రక్షణను నిర్లక్ష్యం చేయకుండా, ఆయన చెంతకు వచ్చి, పశ్చాత్తాపంతో ప్రార్థన చేసుకుంటే అదే గొప్ప భాగ్యం. లేకపోతే మన పాపంలోనే మనం మరణిస్తే, నిత్యనరకానికి చేరుకుంటాం. అప్పుడు ఎంత ఏడ్చినా, క్షమాపణలు వేడుకున్నా ప్రయోజనం ఉండదు. కృపామయుడు మనం ఆ బాధకు గురికాకూడదని, సమయం ఉండగానే తన సత్యసువార్త ద్వారా మనల్ని పిలుస్తున్నాడు. ఆయన చెంతకు చేరి, ఆయనను సేవిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## చెలి చిట్కా

♦ ఖాళీ అయిన నెయ్యి లేదా నూనె ప్యాకెట్‌లో పప్పులు నిలువ చేసిన ఎంతో కాలం నిలువవుంటాయి.

♦ వాష్‌బేసిన్ రంధ్రాల్లో వాసనరాకుండా ఉండటానికి బేకింగ్ సోడావేసి వేడి నీరు పోయండి.

♦ అన్నం మెత్తబడినప్పుడు కొద్దిగా క్యారెట్ కోరు వేయండి. పొడిపొడిగా ఉంటుంది.

♦ చక్కెరపోసిపాత్ర అడుగుభాగమున లవంగములు వేసి చీమలు రావు. □

# బజ్‌బాల్ టీమ్‌ను చిత్తుగా ఓడించిన భారత్

## 4-1 తేడాతో ఐదుటెస్టుల సిరీస్ టీమిండియా కైవసం




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తోజరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ ఇంగ్లీషు జట్టును చిత్తుగా ఓడించింది. ఐదో టెస్టులో బజ్‌బాల్‌టీమ్‌ను ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓడించింది. రెండున్నరరోజుల్లోనే మ్యాచ్‌ను ముగించింది. ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ను ఆతిథ్య టీమిండియా 4-1తో సొంతంచేసుకుంది. ధర్మశాల వేదికగా జరిగిన రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 195 పరుగులకే కుప్పకూలింది. దీనితోభారత్ ఇన్నింగ్స్ 64 పరుగులతేడాతో గెలిచింది. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలవగా యువ బ్యాటర్ యశస్విజైస్వాల్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచాడు. ఈసిరీస్‌లో హైదరాబాద్ వేదికగాజరిగిన తొలిటెస్టులో ఓడి సిరీస్‌ను 0-1తో ప్రారంభించింది. అయితే కోహ్లీ, మహ్మద్‌షమీ, కెఎల్‌రాహుల్ వంటి స్టార్ ప్లేయర్లు లేకున్నా వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో జయకేతనం ఎగురవేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 2018 పరుగులకు ఆలౌట్ అయింది.

ఆ తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్ భారీ స్కోరుచేసింది. రోహిత్‌శర్మ శుభ్‌మన్‌గిల్‌లు సెంచరీలు యశస్విజైస్వాల్, సర్ఫరాజ్‌ఖాన్, దేవ్‌దత్‌పడిక్కల్‌లు అర్ధసెంచరీలతో రాణించడంతో 477 పరుగులుచేసింది. అనంతరం 259 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఏదశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. బజ్‌బాల్ ఆటతో రెండేళ్లుగాప్రపంచ టెస్టుక్రికెట్‌లో అద్భుత ఫలితాలు సాధించిన ఇంగ్లీష్ టీమ్ ఈ సిరీస్‌లో మాత్రం తేలిపోయింది. ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కొనసాగింది.. సీనియర్ బ్యాటర్ జోరూట్ 84 పరుగులచేసాడు. మరే ఇతర బ్యాటర్ కనీసం అర్ధశతకం నమోదుచేయలేదు. దీనితో ఇంగ్లండ్ జట్టు 195 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. భారత బౌలర్లలో వందో టెస్టు ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్ ఐదు వికెట్లు తీస్తే కుల్దీప్‌యాదవ్ రెండు, బుమ్రా రెండు, సిరాజ్ ఒక వికెట్ తీసాడు. 4-1 తేడాతో సిరీస్ గెలుపొందిప్రపంచటెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలోభారత్ 68.5 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది.



## కుర్రాళ్లే కదా అన్నారు.. చెలరేగి గెలిపించారు!

### సిరీస్ గెలిచిన తర్వాత కెప్టెన్ రోహిత్‌శర్మ

**ధర్మశాల:** ఐదు టెస్టుల సిరీస్‌ను యువభారత్ సాధించిందని, 112 ఏళ్ల తర్వాత ఐదు టెస్టుల సిరీస్‌లో 0-1 వెనుకబడి, 4-1తో సిరీస్‌ను గెలిచిన జట్టుగా భారత్ నిలిచింది. ఎక్కువగా కుర్రాళ్లే ఉన్న ఈజట్టు బలమైనపర్యాటక టీమ్‌పై పట్టుసాధించింది బ్యాటింగ్‌లో యశస్విజైస్వాల్, సర్ఫరాజ్, ధ్రువ్, గిల్‌లు అదరగొట్టారు. ధర్మశాల మ్యాచ్‌లో కూడా ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడినవేళ టీమిండియా ఆటగాళ్లు మాత్రం భారీగాపరుగులు రాబట్టారు. సిరీస్‌ను ఇంతటిస్థాయిలో సాధించడం సాధారణం కాదని, కొంతమంది జట్టుపై చేసిన వ్యాఖ్యలుమాలో పట్టుదల పెంచాయన్నాడు. అనుభవం పెద్దగాలేని కుర్రాళ్లతో బరిలోకి దిగామని వారు చూపించిన తెగువ అద్భుతమని ఒత్తిడిలోనూ కీలక ఇన్నింగ్స్ ఆడారన్నాడు. జట్టుమొత్తం కలిసికట్టుగా ఇంగ్లండ్‌ను ఓడించిందని, అందరూ సెంచరీలపై మాట్లాడతారని, కానీ ప్రనత్యర్థికి చెందిన 20 వికెట్లు తీయడం కూడా కీలకమేనన్నాడు. మా బౌలర్లు తమ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని అన్నాడు. యువ బ్యాటర్ జైస్వాల్ సత్తా అందరికీ తెలిసిందన్నాడు. ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడికి గురిచేసే ట్యాలెంట్ ఆతడి సొంతం అని సవాళ్లు ఎదుర్కొంటాడని అన్నాడు. తప్పకుండా ఈ టెస్టు సిరీస్ జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోయే సిరీస్ అవుతుందన్నాడు.



## 700 వికెట్ల క్లబ్‌లో చేరిన జేమ్స్ ఆండర్సన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ ఆండర్సన్ 700 క్లబ్‌లో చేరాడు. ధర్మశాల టెస్టులో కుల్దీప్‌యాదవ్‌ను 30 పరుగులవద్ద ఔట్‌చేసిన జిమ్మీ ఈ మైలురాయికి చేరుకున్నాడు. తద్వారా 147 ఏళ్ల టెస్టుక్రికెట్ చరిత్రలో 700 వికెట్లు తీసిన తొలిపేసర్‌గా అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. అంతేకాకుండా ఈఫార్మాట్‌మొత్తంలో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా కూడా రికార్డుసాధించాడు. టెస్టుల్లో ఎక్కువ వికెట్ల వీరుల జాబితాలోముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో టాప్‌లో ఉండగా ఆస్ట్రేలియా దివంగత స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో రెండోస్థానంలో నిలిచాడు. భారత పర్యటనకు ఎంపికయిన అండర్సన్ వైజాగ్ టెస్టులో బరిలోకి దిగాడు. ఈ లెజెండరీ పేసర్ భారత గడ్డపై అరుదైన ఫీట్‌ను సాధించాడు. ఇండియాలో టెస్టు మ్యాచ్ ఆడిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. టీమిండియా క్రికెటర్ లాల్ అమర్‌నాథ్‌పేరిట ఉన్న 72 ఏళ్ల రికార్డునుబ్రేక్‌చేసాడు. ఆండర్సన్ టెస్టుకెరీర్ 2003లోప్రారంభం అయింది. అప్పటినుంచి ఆతడు ప్రతి ఏడాది వికెట్లు తీస్తూనే ఉన్నాడు. ప్రధాన బౌలర్‌గా ఎదిగిన ఆండర్సన్ యాషెస్ సిరీస్‌లో చెలరేగి రాణించాడు. ఐదు దశాబ్దాలకుపైగా ఇంగ్లండ్ పేస్‌దళానికి నాయకత్వం వహిస్తున్నాడు. 32 సార్లు ఐదు వికెట్లు తీసిన రికార్డు ఉంది. ఆతనిఖాతాలో 682 టెస్టు వికెట్లు ఉన్నాయి. శ్రీలంక మాజీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లు, ఆస్ట్రేలియా దివంగత లెగ్‌స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో వరుసగా ఒకటి రెండుస్థానాల్లో ఉన్నారు. ఈ లెజెండరీ బౌలర్ టెస్టుల్లో ఒకేసారి ఐదేసి వికెట్లు తీసిన రికార్డు ఉంది.

## బలమైన ప్రత్యర్థితోనే పోటీపడ్డాం: బెన్‌స్టోక్స్



**ధర్మశాల:** నాణ్యమైన ప్రత్యర్థితోనే మేం పోటీపడ్డామని, ఇంకా ఆడాల్సిన క్రికెట్ ఎంతో ఉందని ఈ సిరీస్ ఓటమిని వదిలిపెట్టిముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ అన్నాడు. ఇంతపెద్ద సిరీస్‌లో కొన్ని సంఘటనలు జరుగుతుంటాయని, వ్యక్తిగతంగా మా ఆటతీరు ఎలా ఉంటుందో తెలుసునని, అయితే తప్పు ఎక్కడ జరిగిందనేదానిపై విశ్లేషించుకుంటామని, బౌలింగ్‌పరంగా భారత్ ఆధిపత్యం ప్రదర్శించిందని, బ్యాటింగ్‌లోనూ కొత్తకుర్రాళ్లు చాలా బాగా ఆడారన్నాడు. రిస్క్ తీసుకున్నపుడు కొన్నిసార్లు వెనకడుగు వేయాల్సి ఉంటుందని, జాక్‌క్రాలే, బెన్‌డకెట్ మంచి భాగస్వామ్యాలను నిర్మించారని, యువ బౌలర్లు బషీర్, హార్ట్‌లీ ఉత్తమప్రదర్శనచేసారన్నాడు. మా స్టార్‌పేసర్ జేమ్స్ ఆండర్సన్ 700 వికెట్ల క్లబ్‌లోకి చేరాడన్నాడు. రూట్‌మళ్లీ ఫామ్‌లోకి రావడం ఆనందంగా ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ వ్యాఖ్యానించాడు.

## సింగిల్స్ క్వార్టర్స్‌లో సింధు ఓటమి!



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీసింధు కథ ముగిసింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో చైనాకు చెందిన చెన్‌యుఫీ చేతిలో ఓటమి చవిచూసింది. క్వార్టర్స్‌లో చెలరేగి ప్రతిభచూపించిన సింధు చివరకు 24-22, 17-21, 18-21 తేడాతో వెనుదిరగాల్సి వచ్చింది. హోరాహోరీగా సాగిన తొలిసెట్‌లో 24-22 తేడాతో చెన్‌యుఫీని ఓడించిన సింధూ రెండుమూడు సెట్లు మాత్రం ప్రత్యర్థికి కోల్పోయింది. రెండు,మూడు సెట్లలోప్రత్యర్థి చెన్‌యుఫీ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఎలాంటి తప్పిదాలు చేయకుండా సెమీస్ బెర్త్ ఖరారుచేసుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్‌చిరాగ్‌శెట్టి జోడీ 21-19, 21-13తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపక్ జొకో, కెడ్రెన్‌లను ఓడించి సైమీస్‌కు చేరింది. తొలిగేమ్ కష్టంగా గెలిచిన సాత్విక్‌జంట రెండోగేమ్ సులువుగా సాధించారు. సెమీస్‌లో కొరియాకు చెందినమిన్ హ్యుక్‌కాంగ్, సెయింగ్ జెయే జోడీతో తలపడతారు.

## టెస్టుమ్యాచ్‌లు ఎక్కువ ఆడితే రూ.45 లక్షలు


### బిసిసిఐ కొత్తస్కీంనుప్రకటించిన కార్యదర్శి జైషా




**న్యూఢిల్లీ:** టెస్టుక్రికెట్‌ను మరింత ప్రోత్సహించేందుకు గాను భారత క్రికెట్ నియంత్రణ మండలి బిసిసిఐ కొత్తపథకంప్రవేశపెట్టింది. ఈమేరకు భారత టెస్టు క్రికెటర్లకు ఆర్థికప్రోత్సాహకాలను అందించేందుకు టెస్టుక్రికెట్‌ప్రోత్సాహక పథకం తెచ్చింది. పురుషుల సీనియర్‌జట్టులోని ఆటగాళ్లకు ఈపథకం వర్తిస్తుంది. భారత్‌ఇ ంగ్లండ్ జట్లమధ్య ఐదో టెస్టుముగిసిన తర్వాత ఈపథకానికి సంబంధించిన వివరాలు బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు. 2022-23నుంచి అమలులోకి వస్తుందని జైషా వివరించారు. టెస్ట్‌మ్యాచ్‌లకోసం ప్రస్తుతం ఉన్న మ్యాచ్‌ఫీజుపై రూ.15 లక్షలకుమించి అదనపు రివార్డులను అర్హులైన ఆటగాళ్లు అందుకుంటారు. మొత్తంగా ఒక సీజన్‌లో కనీసం తొమ్మిది టెస్టు మ్యాచ్‌లు ఉంటాయనే అంచనాతో ఈ స్కీంను రూపొందించారు. ఒక ప్లేయర్ కనీసం నాలుగు లేదా అంతకంటే తక్కువ మ్యాచ్‌లు ఆడితే ఆతడికిప్రోత్సాహక పథకం వర్తించదు. 50శాతం కంటే తక్కువ ఆడిన క్రికెటర్‌కు ఈ స్కీంను అమలుచేయరు. ఐదారు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్ ఈపథకానికి అర్హుడవుతాడు. ఆతడు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఉన్నట్లయితే ఒక మ్యాచ్‌కు రూ.30 లక్షలచొప్పున ప్రోతానసహకం అందుకుంటాడు. అదే తుదిజట్టులో లేకపోతే మాత్రం ఒక్కోమ్యాచ్‌కు రూ.15 లక్షలుచొప్పున తీసుకుంటాడు. అంతేకాకుండా ఏడు లేదా అంతకంటే ఎక్కువ టెస్టుమ్యాచ్‌లు ఆడే ఆటగాడికి ఈపథకంలో గరిష్టమొత్తం అందుకుంటాడు. తుదిజట్టులో ఉండే ఆటగాడు ఒక్కో మ్యాచ్‌కు రూ.45 లక్షలు తీసుకుంటాడు. అదే ప్లేయింగ్ ఎలెవెన్‌కు ఎంపికకాని ఆటగాడు 22.5 లక్షలు తీసుకుంటాడని బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు.

## సెమీకండక్టర్ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 9:** భారత్‌లో సెమీకండక్టర్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చిప్‌ల తయారీకి అవసరమైన నిపుణులకు భారీ డిమాండ్ నెలకొంది. 2024లో మొత్తం ఉద్యోగాల్లో 40వేల నుంచి 50వేల మంది నిపుణులు ఈ రంగానికి కావాలని, ఇది గత యేడాదితో పోలిస్తే 25-30శాతం పెరుగుదల అని స్టాఫింగ్ కంపెనీ రాండ్‌స్టాడ్ తెలిపింది. అలాగే ఈ రంగం రాబోయే ఐదేళ్లలో 8లక్షల నుంచి 10 లక్షల ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని పేర్కొంది. టాటా గ్రూపుతో సహా ఈ రంగంలోకి 15 బిలియన్ల విలువైన పెట్టుబడులను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. అంతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీలు దేశంలోని పలు ప్రాంతాల్లో కొత్తగా చిప్‌ల తయారీ ప్లాంట్‌లను ఏర్పాటుచేయడానికి ముందుకు వస్తున్నాయి. దీంతో ఫీల్డ్ అప్లికేషన్ ఇంజినీర్, ఎక్విప్‌మెంట్ సర్వీస్ ఇంజినీర్, పర్చేజ్ మేనేజర్‌లు, సెమీకండక్టర్ చిప్ డిజైన్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ వంటి విభాగాల్లో నియామకాలు ఊపందుకుంటున్నాయి. ఎంట్రీ, మిడిల్-లెవల్ ఉద్యోగుల నియామకం పెరిగింది. సెమీకండక్టర్ తయారీ రంగంలో ఎంట్రీ లెవల్ డిజైన్ ఇంజినీర్‌లకు రూ.15-20 లక్షల వరకు, సీనియర్లకు రూ.2.5కోట్ల వరకు వార్షిక జీతాలు లభిస్తాయని టాలెంట్ అడ్వైజరీ సంస్థ ఎబిసి మురళీమోహన్ అన్నారు. గుజరాత్, బెంగళూరు, తెలంగాణ, తమిళనాడు, అస్సోంలలో ఇప్పటికే పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. చిప్ డిజైన్‌లో నిపుణుల కోసం కంపెనీలు కొత్తగా నియామకాలను చేపడుతున్నాయి. రానున్న రోజుల్లో నిపుణుల అవసరం మరింత పెరుగుతుందని రాండ్‌స్టాడ్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ యెషాబ్ గిరి అన్నారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్‌లోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, గ్లోబల్‌గా ఇతర దేశాలతో పోలిస్తే వేగంగా ఈ రంగంలో ప్రధాన సెమీ కండక్టర్ ఉత్పత్తిదారుగా ఉండడానికి తీవ్రంగా కృషి చేస్తుంది.



## 30 బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్

**ముంబై, మార్చి 9:** బ్యాంకులో పడి ఉన్న 'క్లెయిమ్ చేయని మొత్తాన్ని' వాపసు చేసేందుకు ఆర్‌బిఐ 'ఉద్గం పోర్టల్'ను ప్రారంభించింది. దీనికి 'అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ గేట్‌వే టు యాక్సెస్ ఇన్ఫర్మేషన్' అని పేరు పెట్టారు. ఈ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా పాత డబ్బును తిరిగి పొందవచ్చు. ఈ పోర్టల్‌తో ఇప్పటి వరకు 30 బ్యాంకులను అనుసంధానం చేసినట్లు ఆర్‌బిఐ తెలిపింది. వీటిలో ఎస్‌బిఐ, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు వంటి ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే కాకుండా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌ఎస్‌బిసి బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ వంటి ప్రైవేట్ బ్యాంకులు కూడా ఉన్నాయి. ఆన్‌లైన్ పోర్టల్ ఉద్గం సహాయంతో నమోదిత వ్యక్తులు ఒకే చోట వివిధ బ్యాంకు ఖాతాలలో వారి లేదా వారి కుటుంబం యొక్క క్లెయిమ్ చేయని మొత్తం గురించి సమాచారాన్ని పొందుతారు. ఇది క్లెయిమ్ చేయని ఈ డబ్బును ఒకే స్థలం నుంచి క్లెయిమ్ చేయడం వారికి సులభతరం చేస్తుంది. ప్రస్తుతం బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లను ఆర్‌బిఐ డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ కోసం రూపొందించిన ఫండ్‌లో జమ చేస్తుంది. ఈ సమాచారం ఉద్గం పోర్టల్‌లో ఒకే చోట అందుబాటులో ఉంటుంది. ఇప్పటివరకు 30 బ్యాంకులు ఉద్గం పోర్టల్‌లో చేరాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. మిగిలిన బ్యాంకులు కూడా త్వరలో ఈ పోర్టల్‌కి అనుసంధానించబడతాయి. క్లెయిమ్ చేయని మొత్తం డిపాజిట్లలో 90 శాతం ఈ 30 బ్యాంకుల్లో జమ అయ్యాయి. ఉద్గామ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి, విని యోగదారులు తమ పేరు, మొబైల్ నంబర్ మొదలైన వాటిని నమోదు చేయడం ద్వారానమోదు చేసుకోవడం తప్పనిసరి. మార్చి 2023 వరకు దేశంలోని వివిధ బ్యాంకుల్లో మొత్తం 42,270 కోట్ల రూపాయలు క్లెయిమ్ కాలేదు.




## ఐటి రంగంలో 70% ఉద్యోగులకు షాక్

**ముంబై, మార్చి 9:** కృత్రిమ మేధ (ఏఐ) మనిషి జీవితంలో ఎన్నో మార్పులు, సౌకర్యాలు తీసుకొస్తోంది. ఆన్‌లైన్‌లో వస్తుసేవల క్రయవిక్రయాలకు తోడ్పడుతోంది. ఒటిటిలో ఏయే సినిమాలు, సిరీస్ చూడవచ్చో సలహాలిస్తోంది. సిరి, అలెక్సాలద్వారా మాట్లాడుతోంది. వ్యాపారాలు సులభంగా వేగంగా సాగేందుకు ఉపకరిస్తోంది. అదే సమయంలో ఉద్యోగాలకు ఏఐ ఎసరుపెడుతుందని, మనిషి అవసరాన్ని తగ్గించేస్తుందన్న బెరుకు వ్యక్తమవుతోంది. ఏఐ ప్రపంచంలో గొప్ప అవకాశాలతో పాటు అనిశ్చితులూ మన కోసం ఎదురుచూస్తున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ముఖ్యంగా ఐటి పరిశ్రమలో కొలువుల కోతపై ఆందోళన నెలకొంది. మనుషులు చేసే ఉద్యోగాలను ఏఐ రీప్లేస్ చేస్తుందనే భయాలు టెక్కీల్లో గుబులు రేపుతున్నాయి. ఏఐ టూల్స్‌తో ఐటి పరిశ్రమలో సిబ్బంది అవసరాలను 70 శాతం తగ్గించవచ్చని హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ, ఏఐ ప్రభావం ఎలా ఉండబోతుందో చర్చించారు. ఈ సందర్భంగా ఆటోమేషన్‌తో మాస్ లేఆఫ్స్ తప్పదని ఆయన హెచ్చరించారు. ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్‌ను నియమించుకునే బదులు ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచాలని సూచించారు. చాట్‌జిపిటి, జెమిని కోపైలట్ వంటి ఏఐ టూల్స్ రాకతో లేటెస్ట్ టెక్నాలజీ టూల్స్‌తో సంప్రదాయ ఉద్యోగాలు కనుమరుగవుతాయనే ఆందోళనల మధ్య హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఏఐ టూల్స్ కారణంగా కంపెనీల హైరింగ్ అవసరాలు 70శాతం తగ్గుతాయని ఆయన స్పష్టం చేశారు. ఐటి ఉద్యోగులు చేపట్టే కోడింగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్, ట్రబుల్ టిక్కెట్స్ రెస్పాండింగ్ స్కిల్స్‌ను ఏఐ చేపడుతుందని చెప్పారు. ఆపై ఈ నైపుణ్యాలన్నీ వాడుకలో లేనివిగా మారతాయని, ఫలితంగా పెద్దసంఖ్యలో లేఆఫ్స్ చూస్తామని నాయర్ హెచ్చరించారు.



## స్టాక్ మార్కెట్లకు ఎగబడుతున్న సినీ, క్రీడాకారులు

**ముంబై, మార్చి 9:** ఈ మధ్య సినీ ప్రముఖులు, క్రీడాకారులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం పెరుగుతోంది. చాలా మంది పబ్లిక్ ఇష్యూల కంటే ముందుగానే ఇటువంటి కంపెనీలలో పెట్టుబడి పెడుతున్నారు. గత 3సంవత్సరాలలో ప్రముఖులు పెట్టుబడి పెట్టిన కంపెనీలు ఏమిటో చూద్దాం. డ్రోన్‌ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్‌లో అమీర్‌ఖాన్, రణబీర్‌కపూర్‌పెట్టుబడులు పెట్టారు. ఎస్ఎంఇ లిస్టింగ్‌లో బాలీవుడ్ తారలకు గొప్ప డివిడెండ్‌లను అందించాయి. ప్రీ-ఐపిఒ రౌండ్‌లో అమీర్ ఖాన్ 46,600 షేర్లు, 0.26శాతం వాటాను రూ.25 లక్షలకు కొనుగోలు చేశారు. రణబీర్‌కపూర్ 37,200షేర్లు 0.21 శాతం వాటాను రూ.20 లక్షలకు తీసుకున్నారు. కొనుగోలు దారులకు ప్రీ-ఐపిఒ ధర ఒక్క షేరుకు దాదాపు రూ.53.59 వద్ద కొనుగోలు చేశారు. డ్రోన్ ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ డిసెంబర్ 23, 2022న మార్కెట్లోకి ప్రవేశించింది. బిఎస్‌ఇ ఎస్ఎంఇ ఎక్స్ఛేంజ్‌లో రూ.102కి లిస్ట్ అయింది. లిస్టింగ్ అయినప్పటి నుంచి 45.52 శాతం రాబడిని ఇచ్చి మార్చి 7న స్టాక్ రూ.155.85 వద్ద ముగిసింది. అమీర్ ఖాన్ పెట్టుబడి ప్రస్తుత స్థాయిలో రూ.72.62 లక్షలు కాగా, రణబీర్ కపూర్ షేర్లు రూ.57.97 లక్షలకు పెరిగింది. దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఆజాద్ ఇంజినీరింగ్‌లో సచిన్ టెండూల్కర్ పెట్టుబడి పెట్టారు. ఆజాద్ ఇంజినీరింగ్‌లో 4,38,120 షేర్లను మార్చి 2023లో దాని ప్రీ-ఐపిఒ రౌండ్‌లో రూ.114.10 సగటు ధరతో కొనుగోలు చేశారు. రూ.4.99కోట్ల విలువైన వాటాను కొనుగోలుచేశారు. ఆజాద్ ఇంజినీరింగ్ డిసెంబర్ 28, 2023న రూ.720కి లిస్ట్‌అయింది. మార్చి 7న రూ.1,355.3 వద్ద ముగిసింది. ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా, సచిన్ టెండూల్కర్ పెట్టుబడి విలువ రూ.59.39 కోట్లకు పెరిగింది. దాదాపు 12 రెట్లు వృద్ధి చెందుతుంది. జులై 2020లో ఫల్గుణి నాయర్ నైకాలో అలియా భట్ రూ.4.95 కోట్లు పెట్టుబడి పెట్టారు. కంపెనీ నవంబర్ 10, 2021న లిస్ట్ అయినప్పుడు, భట్ పెట్టుబడి దాదాపు 11 రెట్లు వృద్ధితో రూ.54 కోట్లకు పెరిగింది. కత్రినా కైఫ్ 2018లో 2.04కోట్ల రూపాయల పెట్టుబడితో నైకా-కెకె బ్యూటీ అనే కంపెనీతో జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేసింది. కత్రినా కైఫ్ పెట్టుబడి 22 కోట్ల రూపాయలకు పెరిగింది. లిస్టింగ్ సమయంలో దాదాపు 11 రెట్లు పెరిగింది.



## వాణిజ్యం

## బిట్‌కాయిన్ ప్రపంచ రికార్డు

**ముంబై, మార్చి 9:** భారత ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టోలపై సరైన నియంత్రణ లేకపోవడం పై చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో రిటైల్ చిన్న ఇన్వెస్టర్లను వీటికి దూరంగా ఉంచేందుకు కఠిన ఆంక్షలు పెట్టింది. అయితే క్రిప్టో కరెన్సీల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందిన బిట్‌కాయిన్ సంచలనంగా మారింది. బిట్‌కాయిన్ రేటు తొలిసారిగా ఒక్కొక్కటి 70వేలడాలర్ల రికార్డుస్థాయికి చేరుకుంది. ఇది కరెన్సీ జీవితకాల సరికొత్త రికార్డు ధర కావడం విశేషం. దీంతో భారీ ర్యాలీ దిశగా బిట్‌కాయిన్ పయనించింది. ప్రముఖ క్రిప్టోకరెన్సీ మొదటిసారిగా 70వేల డాలర్ల మార్క్‌ను అధిగమించింది. అమెరికాలో కొత్త స్పాట్ ఎక్స్ఛేంజ్- ట్రెడెడ్ క్రిప్టో ఉత్పత్తుల కోసం పెట్టుబడిదారుల డిమాండ్, గ్లోబల్ వడ్డీరేట్లు తగ్గుతాయనే వార్తల నేపథ్యంలో క్రిప్టో కరెన్సీల్లో కొత్త ర్యాలీ నమోదైంది. గత కొన్ని వారాల్లో బిలియన్ల డాలర్లు ఇటిఎఫ్‌లలోకి ప్రవహించాయి. మార్కెట్‌కు ఎథెరియం బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫారమ్‌కు అప్‌గ్రేడ్ చేయబడిన విషయం విదితమే. ప్రస్తుతం సెంటిమెంట్లు సానుకూలంగా ఉండడంతో రిటైల్, బిగ్ షార్క్ ఇన్వెస్టర్ల చూపు ప్రస్తుతం క్రిప్టోలపై అధికంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. జనవరి చివరిలో యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్ ద్వారా 11 స్పాట్ బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌ల ఆమోదం పరిశ్రమకు కీలకమైన క్షణంగా గుర్తించబడింది. 18 నెలల సుదీర్ఘ క్రిప్టో వింటర్‌తర్వాత, అధిక-ప్రొఫైల్ కార్పొరేట్ దివాలా, కుంభకోణాల స్టింగ్‌తో బాధపడుతోంది. క్రిప్టోల్లో ఒకప్పుడు భారీ ఒడుదుడుకుల కారణంగా ఇన్వెస్టర్లు దీర్ఘకాలం పాటు తమ డబ్బును వీటికి దూరంగా ఉంచారు. అయితే తాజాగా ర్యాలీ దశను క్రిప్టోలు కొనసాగించడంతో వారు తిరిగి వస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.



## నేపాల్‌లోనూ యుపిఐ సేవలు

**ఖాట్మండూ, మార్చి 9:** నేపాల్‌లో భారత్‌కు చెందిన యుపిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) తాజాగా ప్రకటించింది. నేపాల్ వ్యాపారుల వద్ద ఇకపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి యుపిఐ వినియోగదారులు చెల్లింపులు చేయొచ్చని తెలిపింది. గతేడాది సెప్టెంబరులో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్ఐపిఎల్), నేపాల్ అతిపెద్ద చెల్లింపు నెట్‌వర్క్ ఫోన్‌పే పేమెంట్ సర్వీస్‌ల మధ్య భాగస్వామ్యం కుదరగా, తాజాగా ఈ సేవలు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో యుపిఐ ఆధారిత యాప్‌ల ద్వారా భారత వినియోగదారులు నేపాల్‌లోని వ్యాపార కేంద్రాల వద్ద యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఫోన్‌పే నెట్‌వర్క్‌పైన ఉన్న వ్యాపారులకు భారత వినియోగదారులు యుపిఐ ద్వారా చెల్లించొచ్చు. ఇరు దేశాల పౌరుల మధ్య లావాదేవీల్లో ఈ సేవలు విప్లవాత్మక మార్పులు తెస్తాయని ఎన్ఐపిఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రితేశ్ శుక్లా పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో రెండు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని, డిజిటల్ చెల్లింపుల్లో మార్పునకు కట్టుబడి ఉన్నామని అన్నారు. భారత్, నేపాల్ మధ్య ఆర్థికసంబంధాలు, వాణిజ్య, పర్యాటకం గణనీయంగా మెరుగుపడడానికి యుపిఐ సేవలు ఉపకరిస్తాయని ఫోన్ పే చీఫ్ ఎగ్జిక్యూటివ్ దివాస్ కుమార్ వెల్లడించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.